ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

18-7-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 167 పేజీలు: 10+4 వెల: 6.50

ఆర్సీబీ అతివల్లే 'చిన్నస్వామి' తొక్కిసలాట

5లో

125 యూనిట్ల దాకా ఉచిత విద్యుత్: బీహార్ సిఎం

# సీమకు ఇదే జలహారతి

## నేను చేస్తున్న యజ్ఞాన్ని రాక్షసులు ఆపలేరు..

సీమలో పుట్టాను, ఇక్కడి కరవు నాకు తెలుసు

ఎత్తిపోతల ద్వారా హంద్రీ నీవా జలాలు విడుదల చేసిన సిఎం చంద్రబాబు

100 రోజుల్లో విస్తరణ పూర్తిచేసి ఫేజ్-1కు నీళ్లిచ్చాం

జలహారతి ఇచ్చి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం



గురువారం మల్యాల హెచ్ఎన్ఎస్ఎస్ పంపింగ్ కేంద్రంవద్ద నీరు విడుదలచేసి హారతులిస్తున్న సిఎం చంద్రబాబు

**నందికొట్కూరు,జూలై 17,ప్రభాతవార్త:** నేను కూడా రాయలసీమలో పుట్టాను, సీమ రైతుల కష్టాలు, ఇక్కడి కరువు పరిస్థితులు నాకు తెలుసునని నేను రాష్ట్రం కోసం యజ్ఞం చేస్తున్నాని అయితే కొందరు రాక్షసులు అడ్డుపడుతున్నారని అయినా నేను అనుకున్నది సాధించేంత వరకు నిద్రపోనని సిఎం నారా చంద్రబాబూయుడు అన్నారు. గురువారం హంద్రీ నీవా సుజల స్రవంతికి నీటిని వదిలేందుకు ఆయన హాజరయ్యారు. అనంతరం జరిగిన ప్రజా వేదికలో ఆయన మాట్లాడుతు రాయలసీమకు నీళ్లిచ్చిన తరువాతనే చెన్నైకు నీరు ఇస్తామని కేంద్రానికి స్పష్టంగా చెప్పిన నేత ఎన్‌టిఆర్ 554 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాల్వలను విస్తరించడం అసాధ్యమన్నారని, రూ.3890 కోట్లు కేటాయించి కేవలం వంద రోజులలోనే విస్తరణ పనులు పూర్తి చేసి ఫేజ్-1కు నీరు ఇచ్చామని, త్వరలో ఫేజ్-2 పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. పరిశ్రమలు స్థాపించాలంటే నీటి సౌకర్యం ఉండాలని కియా వాళ్లు అడిగిన వెంటనే గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటుచేసి పరిశ్రమ వచ్చేలా చేశామని, దాదాపు ఆరు లక్షల ఎరాలకు పైగా నాగునీరు, 33లక్షల మందికి తాగు నీటి సౌకర్యం కల్పించామన్నారు. ఒక్క చాన్స్ ఇవ్వండి అంటే ప్రజలు(మీరు) ఏమార్చారు. అవకాశం ఇచ్చారు అయిదేళ్ల అరాచకాలు, దోపిడీలు, కేసులు పెట్టి వేధించడమే తప్ప ఎక్కడ కూడా అభివృద్ధి చెందలేదని, ప్రాజెక్టులకు ఒక పైసాకూడ పెట్టలేదన్నారు. కుప్పంలో హైడ్రామా చేశారని కాల్వలో నీళ్లలేవు >>2



గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము చేతులమీదుగా 'స్వచ్ఛ సర్వేక్షణ్ 2024' పురస్కారం అందుకుంటున్న మంత్రి నారాయణ

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 5 ఎపి నగరాలు

'గార్బేజ్ ఫ్రీ సిటీ'లో విజయవాడకు సెవెన్‌స్టార్ రేటింగ్

విశాఖ, గుంటూరు, రాజమండ్రి, తిరుపతికి అవార్డులు

రాష్ట్రపతి ముర్ము నుంచి అవార్డు అందుకున్న మంత్రి నారాయణ

**విజయవాడ కార్పొరేషన్,జులై 17,ప్రభాతవార్త:** న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో గురువారం ఉదయం స్వచ్ఛ సర్వేక్షన్ 2024 పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్టర్ పొంగూరు నారాయణ, విజయవాడ >>2

# గ్రామీణ పరిశ్రమలకు కేంద్రం చేయూత

తిరుపతి ఐఐటి ఆవరణలో ఆహార ప్రాసెసింగ్ యూనిట్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్

90 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ప్రాజెక్టు

రైతులకు ఎంతో ప్రయోజనం: డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ



గురువారం తిరుపతి ఐఐటి ఆవరణలో ఆహార ప్రాసెసింగ్‌యూనిట్‌ను ప్రారంభించిన కేంద్ర అధికారులు

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తికి సమీపంలోని ఏర్పేడు మండల కేంద్రంలోని తిరుపతి ఐఐటి ఆవరణలో గురువారం ఆహార ప్రాసెసింగ్ యూనిట్‌ను కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగాహాజరై జ్యోతి ప్రజ్వలన చేసారు. ఆయనకు ఐఐటి డైరెక్టర్ ప్రో.కె.సత్యనారాయణ వారి సిబ్బంది ఘనస్వాగతం పలికారు.

ఈ ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ వర్చువల్ విధానంలో విద్యార్థులు, పారిశ్రామిక వెత్తల నుద్దేశించి మాట్లాడుతూ కేంద్రం చిన్న పరిశ్రమలను పారిశ్రామిక వెత్తలను ప్రోత్సహించుటకు ఎన్నో పథకాలు రూపొందించి సబ్సిడీలతో అందిస్తుందన్నారు. ఈ నేప >>2



గురువారం హ్యూస్టన్ క్వారంటైన్ వద్ద శుభాంశు శుక్లాను కలుసుకున్న భార్య కామ్నా

# ఆనందం.. ఉద్విగ్నం.. అద్భుతం!

హ్యూస్టన్ క్వారన్‌టైన్ వద్ద శుభాంశును కలిసిన భార్య, కుమారుడు

ఆయన ఇంటికి రాగానే ఇష్టమైన వంటలు చేస్తా: కామ్నా

**హూస్టన్,జూలై 17:** 18 రోజుల పాటు అంతరిక్ష యాత్రను చేసిన వ్యోమగామి శుభాంశు శుక్లా ఎట్టకేలకు తన కుటుంబాన్ని కలుసుకున్నారు. హూస్టన్‌లోని పునరావాస కేంద్రంలో భార్య కామ్నా, కుమారుడు కైశ్‌ను కలిసి ఆనందంతో వారిని హత్తుకున్నారు. అక్కడే జులై 23 వరకు క్వారంటైన్‌లో ఉండే >>2

# పెట్టుబడులకు పూర్తి సహకారం

సిఎం చంద్రబాబు అధ్యక్షతన 8వ ఎస్ఐపిబి సమావేశం

రూ. 39,473 కోట్ల పెట్టుబడులకు ఆమోదం

22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగ కల్పన



గురువారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం దృశ్యం

**విజయవాడ,జూలై 17.ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి అవసరమైన భూసేకరణ,ఇతర అనుమతులకు కచ్చితంగా సహకారం అందిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.పరిశ్రమల అంశాల్లో పెట్టుబడులకు ముందుకు వచ్చే వారికి అందించే మౌలిక సదుపాయాలు, రవాణా వ్యవస్థ ఇతరంశాలపై వారికి తెలిపారు.రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు మనం రాష్ట్రంలో పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వచ్చాయి.ఆయన సంస్థలకు క్షేత్ర స్థాయిలో గ్రౌండింగ్ అనుకూలరీతిలో మద్దతుగా నిలవాలన్నారు.మనం ఒప్పందాలు చేసుకున్న సంస్థలు వాటిని పారంభించడానికి కృషి జరగాలన్నారు, గురువారం సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ , ఇంధన, పర్యాటక రంగాల్లోని వివిధ పరిశ్రమలకు భూకేటాయింపులు, అనుమతులపై ఎస్ ఐపిబి సమావేశంలో చర్చ జరిగింది.టీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన, పర్యాటక రంగాలకు సంబంధించిన రూ.39,473 కోట్ల విలువైన పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది.

పరిశ్రమలు వాణిజ్య రంగానికి చెందిన 11 ప్రాజెక్టులు, ఇంధన రంగంలో 7, పర్యాటక రంగంలో 3,ఐటీ, ఫుడ్‌ప్రాసెసింగ్ రంగాల్లో ఒక్కోటి చొప్పున ప్రాజెక్టులు ఎస్ఐపిబి ఆమోదం పొందాయి. మొత్తం 22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఇప్పటి వరకూ జరిగిన ఎస్ఐపిబి సమావేశాల్లో 109 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగంలో 11, ఐటీ లో 7, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టుబడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,74,238 కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయి. అలాగే 5,05, 968 మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. పారిశ్రామిక ప్రాజెక్టులకు సమీపంలో రహదారులు, పోర్టులు, ఎయిర్ పోర్టులు లాంటి మౌలిక సదుపాయాలతో పాటు ఆ ప్రాంతంలో ఎకనామిక్ యాక్టివిటీ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాజెక్టుల విషయంలోనూ సమీకృత ప్రణాళికల్ని అమలు చేయాల్సిందిగా సిఎం ఆదేశాలు జారీచేశారు. శ్రీశైలంలో దేవాలయంతో పాటు భారీ నీటి ప్రాజెక్టు కూడా ఉందని ఎక్కువమంది పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఆస్కారం ఉండేలా సమీకృత పర్యా >>2

# ట్రాన్స్‌పోర్టు వాహనాలపై గ్రీన్‌టాక్స్ తగ్గింపు

**విజయవాడ,జూలై 17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సరకు, ప్రజా రవాణా వాహనాలపై గీన్ ట్యాక్స్ రూపంలోఉన్న భారాన్నితగ్గిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. గత ప్రభుత్వంలో వివిధ వాహనాలకు ఏటా గరిష్ఠంగా రూ.20 వేల వరకు హరిత పన్ను విధించగా, కూటమి ప్రభుత్వం దీన్ని సవరించి ఏడాదికి రూ.1,500, రూ.3 వేలు చొప్పున 2 స్లాబ్‌ల్లో వసూలు చేసేలా కొత్త విధానం తీసుకొచ్చిందని అధికారులు తెలుపుతున్నారు. సరకు రవాణా (లారీలు, వ్యాన్‌లు), ప్రజా రవాణా (బస్సులు, మినీ బస్సులు) ఏడేళ్ల తర్వాత ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలంటే ఏటా హరిత పన్ను చెల్లించాలి. గతంలో ఈ పన్ను రూ.200 మాత్రమే ఉండేది. కాలం చెల్లిన వాహనాలను తగ్గించాలని దీన్ని పెంచుకునేలా కేంద్రం వెసులుబాటు ఇచ్చింది. దీన్ని ఆసరాగా తీసుకున్న జగన్ ప్రభుత్వం 2022 జనవరి నుంచి రాష్ట్రంలో హరిత పన్నును భారీగా పెంచింది. 7 నుంచి పదేళ్ల వాహనాలకు సగం త్రైమా >>2



# అది అవినీతి 'మేఘా'ల ప్రాజెక్టు
# మేఘా కృష్ణారెడ్డి జేబుకోసమే బనకచర్ల

- ఎపికి ఎలాంటి ప్రయోజనం లేదు
- ఢిల్లీ మీటింగ్‌లో మొదటి చర్చ దానిపైనే
- గోదావరి జలాలను రేవంత్ చంద్రబాబుకు గిఫ్ట్‌గా ఇచ్చిండు
- టెలిమెట్రీ స్టేషన్లు ఇదివరకే ఉన్నాయి
- అవసరమైతే ఢిల్లీలో పోరాటం: జాగృతి అధ్యక్షురాలు, తెలంగాణ ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై17:** రెండు తెలుగు రాష్ట్రాల్లో నీటి చుట్టూ రాజకీయ మంటలు రాజుకుంటున్నాయి. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏలాంటి ప్రయోజనం లేదని, కాంట్రాక్టర్ మేఘాకృష్ణారెడ్డి జేబులు నింపేందుకు గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును తెరమీదకు తీసుకొచ్చారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ మేఘాకృష్ణారెడ్డి కోసమే బనకచర్ల ప్రాజెక్టును ముందుకు తీసుకొచ్చారని, బనకచర్ల ప్రాజెక్టుతో ఎపి ప్రజలకు ఎలాంటి లాభం లేదని,మేఘాకృష్ణారెడ్డి చేతికి బనచర్ల ప్రాజెక్టు నిర్మాణ కాంట్రాక్టు అని వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల ప్రాజెక్టును తెర మీదకు తీసుకురావడం వెనుక మేఘాకృష్ణారెడ్డికి కాంట్రాక్టు ఇచ్చేందుకేనని, ఈ ప్రాజెక్టుతో ఎపి ప్రజలకు ప్రయోజనం లేకపోగా కేవలం మేఘా కృష్ణారెడ్డి ప్రయోజనం కలిగించే ప్రణాళిక ఉందన్నారు. ఆంధ్ర ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా...మీ సోదరిగా ఆంధ్రా పొలాలకు సాగునీరు అందాలని కోరిక నాకూ ఉంది, కానీ బనకచర్ల ప్రాజెక్టు ఇప్పటికే నీళ్ల వస్తున్న ఆయకట్టుకు మళ్లీ నీళ్ల ఇచ్చేటటువంటి ప్రాజెక్టును డిజైన్ చేశారు తప్ప ఇందులో కొత్తదనం లేదన్నారు. ఎపిలో ఇప్పటికీ కూడా నీళ్ల రానటువంటి ప్రాంతాలకు నీళ్లరావాలని సోదరిగా నేను కోరుకుంటున్నాని చెప్పారు. కానీ ఈ బనకర్ల ప్రాజెక్టు ఓ కుట్రపూరితమైన ప్రాజెక్ట్, కాంట్రాక్టర్ల కోసం కడుతున్న ప్రాజెక్ట్.దాంట్లో వచ్చేటటువంటి కమిషన్ల కోసం కడుతున్న ప్రాజెక్టు అని చెప్పారు. ఇవ్వాల నేను సవాల్ విసురుతున్నానని, కచ్చితంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణ కాంట్రాక్టు మేఘాకృష్ణారెడ్డికి ఇవ్వడం జరుగుతుందన్నారు. మేఘాకృష్ణారెడ్డి కంపెనీ నుంచి తనకు వచ్చేటటువంటి వాటా కోసం మన భవిష్యత్తును గోదావరి జలాల మొత్తాన్ని తాకట్టు పెట్టి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ వచ్చారని పేర్కొన్నారంటూ ఢిల్లీలో ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశంపై వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లింది మేఘా కంపెనీ >>2

# వల్లభనేనికి సుప్రీంలో చుక్కెదురు

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** అక్రమ మైనింగ్ కేసులో వైఎస్సార్సీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీం ధర్మాసనం పక్కన పెట్టేసింది. ఈ కేసులో వంశీకి ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ ఎపి ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం అనుమతించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినకుండా ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని సుప్రీం తప్పుబట్టింది. ఈ పిటిషన్‌పై తాజాగా విచారణ చేపట్టాలని ధర్మాసనం ఆదేశించింది. కేసు మెరిట్స్‌లోకి, పీటీ వారెంట్స్‌లోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది న్యాయస్థానం. ఇరువురు వాదనలు విని మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర హైకోర్టును ఆదేశించింది సుప్రీం. వారం రోజుల్లో కౌంటర్ >>2

# హైదరాబాద్-విజయవాడ రహదారి ఆరు లేన్లుగా విస్తరణ

కేంద్రం అధికారికంగా ప్రకటన



**విజయవాడ.జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి 65ని గొల్లపూడి వరకు విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా అంగీకరించింది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ అధికారికంగా ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్‌కు (చిన్ని) లేఖ రాశారు. ఈ రహదారిని గొల్లపూడి వరకు 6 వరసలుగా విస్తరించాలని పట్టుబడుతూ ఎంపీ శివనాథ్ సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు.. దీంతో జాతీయరహదారుల అధికృత సంస్థ అధికారులు దానికి ఆమోదించారు. ప్రస్తుతం పెరిగిన 28 కి.మీ.లతో కలిసి మొత్తం 226 కిలో మీటర్లకు డిపిఆర్ సిద్ధం చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. హైదరాబాద్‌విజయవాడ నేషనల్ హైవే65ను గొల్లపూడి వరకు విస్తరించాలంటూ సిఎం చంద్రబాబు నాయుడు గత నెలలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ లేఖ రాశారు. గతంలో ఉన్న ప్రతిపాదన ప్రకారం గొల్లపూడి వరకు ఈ రోడ్డుని 6 వరసలుగా విస్తరించాలని కోరుతూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సిఎం లేఖ రాశారు.ఈహైవేహైదరాబాద్-విజయవాడకనెక్టివిటీకి సంబంధించినదని, >>2

# సంక్షేమ హాస్టళ్లు ఇంత దుస్థితిలోనా?

- హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- నర్సీపట్నంలోని బాలికల హాస్టల్‌లో 228 మందికి ఒకటే మరుగుదొడ్డి

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ, బిసి, గురుకుల హాస్టళ్ల పరిస్థితి దయనీయంగా ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిల్లలు చదవుకునే హాస్టళ్ల దుస్థితిపై విస్మయం వ్యక్తం చేసింది. బెడ్లు, బెడ్ షీట్లు, దిండ్లు ఇవ్వడం లేదని, తాగునీరు, పౌష్టికాహారం కూడా సరిగ్గా లేదని ఆక్షేపించింది. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్లు మరుగుదొడ్లు, బాత్రూములు లేకపోతే ఎలాగని ప్రశ్నించింది. ఉన్నవి కూడా వాడుకునేలా లేవంది. హాస్టల్ బిల్డింగ్స్ కూలిపోయే




దశలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఏదైనా జరిగితే అందులోని విద్యార్థుల పరిస్థితి ఏం కావాలని అధికారులను నిలదీసింది. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ప్రభుత్వం నిర్వహించే 65 హాస్టళ్లను పరిశీలించిన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆఫీసర్ నివేదిక ప్రకారం.. నర్సీపట్నంలోని బాలిక హాస్టల్‌లో 228 మంది విద్యార్థినులుంటే ఒకే ఒక్క మరుగుదొడ్డి, ఒక్కటే బాత్రూమ్ ఉంది. విజయ నగరంలోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో 33 మంది విద్యార్థులుంటే అసిస్టెంట్ పోస్టులన్నీ ఖాళీగాఉన్నాయి. విజయనగరంలోని ఒక ప్రభుత్వ హాస్టల్లో ఇంటర్మీడియట్, డిగ్రీ చదివే విద్యార్థినులు 168మంది ఉంటే, 16 మంది ఒకే గదిలో నివాసంఉంటున్నారు. పదిగదులేఉన్నాయి >>2



గురువారం మల్యాలలో హెచ్ఎన్ఎస్ఎస్ పంపింగ్‌స్టేషన్‌వద్ద స్విచ్ఆన్ చేస్తున్న సిఎం చంద్రబాబు



ఎత్తిపోతలద్వారా నీరు విడుదలవుతున్న దృశ్యం

# సీమకు ఇదే జలహారతి

>> ట్యాంకర్లతో తెచ్చి దమ్మిగేట్లు ఏర్పాటు చేశారని సిఎం ఎద్దేవ చేశారు. శ్రీశైలం మల్లన్న దగ్గర ప్రారంభమయ్యే నీళ్లను తిరుమల వెంకన్న వరకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉందని దేవుళ్లను కూడా అనుసంధానం చేసి జలహారతి ఇద్దామని అదే ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. ఢిల్లీ రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యలపై చర్చజరిగిందని సిఎం తెలిపారు. ఎవరు ఏమన్నా రాష్ట్రాభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేమన్నారు.

**హంద్రీనీవా సుజల స్రవంతికి నీటిని వదిలిన సిఎం**

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని మల్యాల హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వద్దకు మధ్యాహ్నం 1.40 గంటలకు చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి రాష్ట్ర మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యే, అధికారులు ఘన స్వాగతం పలికారు. జలవనరులశాఖ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను, ప్రాజెక్టు యొక్క అలైన్మెంట్ ఆయకట్టు, కృష్ణా రివర్ బేసిన్ మ్యాపులను సిఎం తిలకించగా ప్రాజెక్టుకు సంభంధించిన పలు అంశాలు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తకంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి పంపింగ్ స్టేషన్‌లో స్విచ్ ఆన్ చేసి మూడు పంపుల ద్వారా శ్రీశైలం కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు నీటిని విడుదల చేశారు.

అనంతరం హంద్రీనీవా జలాలకు జలహారతులు ఇచ్చి హార్షధ్వనాల మధ్య పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూర్, ఎంపి బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, జలవనరుల శాఖ సిఇలు ఎస్.కబీర్‌బాష, నాగరాజు,టిజిపి ఎస్ఇ ప్రతాప్, ఇరిగేషన్ ఎస్ఇ పాండురంగయ్య, ఆర్డీవో విశ్వనాథ్, ఇఇలు, డిఇలు తదితరులు పాల్గొన్నారు.

# మేఘా కృష్ణారెడ్డి జేబుకోసమే బనకచర్ల

>> కోసం మేఘా కంపెనీ రూ.85వేల కోట్ల ప్రాజెక్టులో తనకు వచ్చే వాట కోసమేనని పేర్కొన్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు,పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఇవన్నీ కూడా బనకచర్ల ప్రాజెక్టు ప్రీఫీజుబులిటీ రిపోర్ట్‌ను రిజెక్ట్ చేశాయని, అయినా సిఎంల సమావేశానికి రేవంత్‌రెడ్డి వెళ్లి, తర్వాత బయటకు వచ్చి ఇదంతా అనధికార సమావేశం, ఇదంతా వట్టిదేనంటున్నారని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి తెలంగాణ హక్కులను కాలరాస్తున్నాడని, ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి గోదావరి నీళ్లను చంద్రబాబు గిఫ్ట్‌గా ఇచ్చారని కవిత మండిపడ్డారు. ఢిల్లీ మీటింగ్ లో బనకచర్లపై అసలు చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించారని అన్నారు. ఢిల్లీ మీటింగ్ లో మొదట చర్చ జరిగిందే బనకచర్ల మీద అని తనకు స్పష్టమైన సమాచారం ఉందన్నారు. రేవంత్ రెడ్డి నాన్ సీరియస్ ముఖ్యమంత్రి అని, తెలంగాణ హక్కులను కాలరాస్తోన్న ఆయనకు పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు. వెంటనే రేవంత్ సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తన స్కూల్ బీజేపీ, కాలేజీ టీడీపీ, ఉద్యోగం కాంగ్రెస్ లో అని సీఎం చెప్తుంటారని, ఇంకా కాలేజీలోనే ఉన్నాననుకొని చంద్రబాబుకు గోదావరి నీళ్లను కట్టబెట్టారని అన్నారు. ఢిల్లీ మీటింగ్ లో శాలువాలు కప్పుకొని సన్మానం చేయించుకొని రేవంత్ రెడ్డి బలికా బక్రా అయ్యారని, ఆయన ఏం అయినా నష్టం లేదు కాని ఇక్కడ బలి అయ్యేది తెలంగాణ ప్రయోజనాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ మీటింగ్ లో నాలుగు విజయాలు సాధించానని రేవంత్ చెప్పుకుంటున్నారని.. అందులో ఏ ఒక్క అంశం కూడా కొత్తది కాదన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. టెలిమెట్రీ స్టేషన్లు ఇదివరకే ఉన్నాయని.. కేఆర్ఎంబీ ఏపీలో ఉండాలన్నది విభజన చట్టంలోనే ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల హక్కులను రేవంత్ రెడ్డి చంద్రబాబు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఏపీ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తెలంగాణలోని తుపాకులగూడెం నుంచి నదుల అనుసంధానం చేపడితే రెండు రాష్ట్రాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.చంద్రబాబుకు రేవంత్ సద్దిమోస్తున్నారని, తెలంగాణ జాగృతి పక్షాన న్యాయపోరాటం చేసి బనకచర్లను ఆపితీరుతామన్నారు.బనకచర్లపై చర్చించేందుకు ఢిల్లీకే వెళ్లనని చెప్పిన రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్ అఫీషియల్ మీటింగ్ కు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. చంద్రబాబు ఎజెండాలో భాగంగానే రేవంత్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం బనకచర్లపై సరైన రీతిలో చర్యలు తీసుకోకుంటే కలిసివచ్చే పక్షాలతో ఢిల్లీలో పోరాటం చేస్తామన్నారు. ఈనెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్నాయని.. బనకచర్లతో పాటు బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.కొప్పుల ఈశ్వర్ స్వయంగా బొగ్గుగని కార్మికుడని, ఆయనకు టీబీజీకేఎస్ బాధ్యతలు అప్పగించడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. ఒక ఎమ్మెల్సీని జనాభా లెక్కల నుంచి తీసేశానని.. ఆయన ఎవరో తనకు తెలియదన్నారు. ఆయన గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదని, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు తన దారికి రావాల్సిందేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది తానేనని కవిత చెప్పారు. న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ నిర్ణయాన్ని సమర్థించినట్టు చెప్పారు.

## పూర్తి సహకారం

>> టక ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలన్నారు. ఆతిథ్య రంగంలో కేవలం హోటల్ గదులకు మాత్రమే పరిమితం కాకుండా అనుబంధ వినోద కార్యకలాపాలు, సేవల రంగానికి సంబంధించిన ప్రాజెక్టులు వచ్చేలా చూడాలన్నారు. ఎక్కడాకూడా మనం పెట్టుబడులకు ముందుకు వచ్చిన వారిని నిరుత్సాహపర్చకూడదన్నారు.ఇప్పటికి మనం సాధించిన పెట్టుబడులు అనితర సాధ్యమైన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీని మనం అనుకున్న సమయానికి పూర్తి చేయాలన్నారు.ఇంధనరంగంలో మనకు ఇంకా పెట్టుబడులు రావాలన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవాలనే ఉద్దేశంతో వ్యవహరించేవారికి రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. హాజరైన మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, టిజి భరత్, గొట్టిపాటి రవి కుమార్ , అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఇతర శాఖల ఉన్నతాధికారులు ఎస్ఐపీబీకి సమావేశానికి హాజరయ్యారు.

## దుస్థితిలోనా?

>> అని హైకోర్టు చెప్పింది. ఈ ఏడాది సాంఘిక సంక్షేమ, బిసి, గురుకుల హాస్టళ్లు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం రూ.633 కోట్లు కేటాయించిందని, అయినా పరిస్థితులు దయనీయంగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ గైడ్‌లైన్స్ ప్రకారం ఎంత మేరకు నిధులు అవసరమో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

## వారం - వర్జ్యం

18-07-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
అష్టమి సా.5.00
అశ్వని రా.2.13
వర్జ్యం : ఉ.11.10-12.40
దు.ఉ.8.20-9.12, 2) మ.12.40-1.32
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** పరిశోధనలు, సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు. కొత్త కార్యక్రమాలు అప్రయత్నంగా పూర్తికాగలవు.

**వృషభం :** పనులు సాఫీగా సాగుతాయి. ఇంటా బయటా అనుకూలంగా వుండును.

**మిథునం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువ పాటించండి. ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** భూముల విషయాలలో నెలకొన్న వివాదాలు కొంతవరకు పరిష్కరించుకొంటారు.

**సింహం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. శ్రమకు తగిన ఫలితం అందుతుంది.

**కన్య :** రాజకీయ, కళారంగాల వారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**తుల :** బంధువులతో అకారణంగా విరోధాల ఏర్పడవచ్చు. ఇంటా బయటా సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుతాయి. రాజకీయ, పారి శ్రామిక రంగాలలోని వారికి అన్ని విధాలా అనుకూలం.

**ధనుస్సు:** వివాదాలకు చాలా దూరంగా వుండటం అన్నివిధాలా మంచిది. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**మకరం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో నిదానం అవసరం. ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉంటుంది.

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు. నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు పక్కగా హైటెక్‌సిటీ ఏర్పాటు

## విశాఖ, అనంతపురంలో మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు!

## అమరావతిలో అడుగుపెట్టనున్న మైక్రోసాఫ్ట్: త్వరలో ఒప్పందం

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు పక్కగా హైటెక్ సిటీని ఏర్పాటుచేయాలని టాస్క్‌పోర్సు కమిటీ నిర్దేశించింది. హైటెక్ ఇండస్ట్రియల్ హబ్‌లు అభివృద్ధి చేయాలని టాస్క్ ఫోర్స్ కమిటీ సూచించింది.టాస్క్‌పోర్సు నివేదికను సీఎంవో ప్రజల అవగాహనకు అందుబాటులోకి తీసుకుని వచ్చింది.ఢిల్లీ బుధవారం జరిగిన సమావేశంలో టాస్క్‌పోర్సు నివేదికను సీఎం చంద్రబాబు అందజేసింది. దానిలో ఏఐ, సెమీ కండక్టర్లతో పాటు ఇతర స్వర్ణాంధ్ర ప్రదేశ్2047 లక్ష్య సాధన దిశగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధి అన్న అంశంపై దేశంలోని అగ్రశ్రేణి పారిశ్రామిక దిగ్గజాలతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటైంది.ఎట్రానిక్స్, సెమీకండక్టర్స్, డ్రోన్స్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకదృష్టి పెట్టాలని, దాని కోసం తిరుపతి జిల్లాలోని శ్రీ సిటీ తరహాలో రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విశాఖపట్నం, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో సమీకృత ఐటీ పార్కులు, ఇంక్యుబేషన్ సెంటర్లు ఏర్పాటుచేయాలని, అభివృద్ధి, పరిశోధన వంటి నిర్దిష్టమైన విభాగాల్లో పనిచేసే సంస్థలకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని టాస్క్ ఫోర్స్ సూచించింది. రాజధాని అమరావతి చుట్టుపక్కల మెడిసిటీని అభివృద్ధి చేయాలని పేర్కొంది. టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ కోఛైర్మన్‌గా ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ రూపొందించిన 360 పేజీల రిపోర్టును సీఎం చంద్రబాబు దిల్లీలో విడుదల చేశారు. ఆ రిపోర్టులోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్ర స్థూల ఉత్పత్తి లో 72 శాతం విశాఖపట్నం, ఏలూరు, ఎన్టీఆర్,కృష్ణా, తిరుపతి వంటి 15 జిల్లాల నుంచే వస్తోంది. ఆయా జిల్లాల్లో ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, రోబోటిక్స్, డేటా సెంటర్లు, ఏఐ, లాజిస్టిక్స్, లైఫ్‌సైన్సెస్, ఫుడ్ ప్రాసెసింగ్, మెరైన్, ఆక్వాకల్చర్, బ్లూ ఎకానమీ, థీమ్ ఆధారిత పర్యాటకం, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. పారిశ్రామిక రంగానికి ప్రభుత్వ విధానాలన్నీ సరిగ్గా అమలయ్యేలా చూసేందుకు, ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని తొలగించేందుకు, అవసరమైతే మార్పులు చేసేందుకు ప్రభుత్వ, పారిశ్రామికరంగ ప్రతినిధులతో పర్యవేక్షణ విభాగాన్ని ఏర్పాటుచేయాలి. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన పీ4 విధానం చాలా ఉపయోగపడుతుంది. ఇలాంటి విధానాల్ని అందిపుచ్చుకోవాలి. రాష్ట్రాభివృద్ధి లక్ష్యానికి రుణాలు అడ్డంకిగా మారకుండా చూసుకోవాలి. ద్రవ్యనియంత్రణ చట్ట నిబంధనల అమలు చేసేందుకు స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలి. నీతి ఆయోగ్‌తో కలసి స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ నెలకొల్పాలి. రెవెన్యూ వ్యయాలకు రెవెన్యూ రాబడిని మాత్రమే ఖర్చుచేయాలి. అప్పుల ద్వారా తెచ్చిన నిధుల్ని మూలధన వ్యయంపై వెచ్చించాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ టెక్నాలజీ జోన్ కాన్సెప్ట్‌ను ప్రమోట్ చేయాలి. టెక్నాలజీ, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో అవకాశాల్ని అందిపుచ్చుకునేందుకు వరల్డ్ క్లాస్ సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటుచేయాలి. సెమీకండక్టర్లు, ఎనర్జీ స్టోరేజ్, సోలార్ సెల్స్, ఫ్యాబ్స్, డిస్‌ప్లే యూనిట్‌లు వంటి హై ఎండ్ ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తి పరిశ్రమల్ని నెలకొల్పడంపై దృష్టిపెట్టాలి.

రైతు ఉత్పాదక సంస్థల బలోపేతం చేయడం, ఎగుమతులకు అనుగుణంగా అధిక విలువ కలిగిన ఉత్పత్తుల తయారీ, సీఫుడ్ పార్కులు, ప్యాకేజింగ్ టెక్నాలజీ, కోల్డ్‌చైన్, ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్, వ్యవసాయ పరికరాల తయారీ పీసీబీలు, విడిభాగాలు తయారీ, ఐటీ, హార్డ్‌వేర్ డిజైన్, మొబైల్ కాంపొనెంట్స్, బ్యాటరీలు, సోలార్‌సెల్స్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, మాడ్యూల్స్, టెలికం పరికరాలు తయారీ మౌలిక వసతులు,విశాఖపట్నం, అనంతపురంలలో మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, రాష్ట్రంలోని పోర్టుల అనుసంధానంతో పాటు ఆధునికీకరణ, పోర్టు ఆధారిత పరిశ్రమలు, తీరప్రాంతాల అభివృద్ధి, నౌకారవాణా, ఉపరితల జలరవాణా నీలి ఆర్థిక వ్యవస్థ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో విస్తృత అవకాశాలు కల్పించాలి.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 5 ఎపి నగరాలు

>> నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్రలు అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల జనాభా కన్నా ఎక్కువగా ఉన్న జాబితాలో విజయవాడ నగరపాలక సంస్థ, ఇండోర్, సూరత్, నవీ ముంబై తర్వాత చేరుకోవడం ఇదే మొదటిసారని, విజయవాడకు మరో పురస్కారం గార్బేజ్ ఫ్రీ సిటీ కేటగిరిలో సెవన్‌స్టార్ రేటింగ్ వచ్చిందని, 3 లక్షల నుండి 10 లక్షల జనాభాలో గుంటూరు,50 వేల నుండి మూడు లక్షల జనాభా కేటగిరిలో తిరుపతి ఈ పురస్కారాలను అందుకున్నాయన్నారు. స్పెషల్ కేటగిరిలో జివిఎంసీ, మినిస్టీరియల్ అవార్డు కేటగిరిలో రాజమండ్రి అవార్డును అందుకుందన్నారు. రాష్ట్రంలో ఐదు నగరాలకు అత్యుత్తమ పురస్కారమైన స్వచ్ఛ సర్వేక్షన్ పురస్కారం రావడం ఎంతో గర్వకారణమన్నారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 2021 తర్వాత మళ్లీ 2024లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకోవడం ఇది రెండోసారన్నారు. ఇప్పటి వరకు విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షన్ ఉత్తమ స్థానాల్లోనే నిలుస్తున్నందున సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారం దక్కిందని, దీనికి ముఖ్య కారణమైన ప్రజలు,పారిశుద్ధ్య కార్మికులు,సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలిపారు.కమీషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ సూపర్ స్వచ్ఛత లీగ్‌లో స్థానం దక్కించుకోవాలంటే గత మూడు సంవత్సరాల్లో కనీసం ఒక్క సారైనా ప్రథమ మూడు స్థానాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును గెలిచి ఉండాలని, 2024 సంవత్సరం వరకు మొదటివ 20 స్థానాల్లో నగరముండాలని, ఈ నిబంధనల కనుగుణంగా విజయవాడ నగరపాలక సంస్థకు అర్హతలు ఉన్నందున సూపర్ స్వచ్ఛత లీగ్‌లో అత్యుత్తమ స్థానాల్లో ఉన్న ఇండోర్, సూరత్, నవీ ముంబైతో పాటు విజయవాడ నగరపాలక సంస్థ కూడ స్థానం దక్కించుకుందన్నారు. ఈ పురస్కారం తనకు దక్కినప్పటికీ గత మూడు సంవత్సరాలుగా విజయవాడ నగరపాలక సంస్థను ఉత్తమస్థానాల్లో నిలిపిన కమిషనర్లు ప్రసన్న వెంకటేష్, స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ల పాత్రకూడ ఎంతో ఉందన్నారు. ఇప్పటికీ విజయవాడ నగరానికి వాటర్ ప్లస్ సర్టిఫికేషన్ ఉందని,స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో భాగంగా గార్బేజ్ ఫ్రీ సిటీలో సెవన్‌స్టార్ వచ్చిందన్నారు. 2024 బుడమేరు వరదల్లో తీవ్ర విపత్తు సందర్భాన్ని ఎదుర్కొన్న విజయవాడ నగరపాలక సంస్థ ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా త్వరగా కోలుకుందని, ముఖ్యమంత్రి కలెక్టరేట్‌లోనే 15 రోజుల ఉంటూ విజయవాడ నగరం కోసం తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ దీనికి నిదర్శనమన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి పొంగూరు నారాయణ విపత్తు సమయంలో రాష్ట్రంలో ఉన్న పలు ప్రాంతాల నుండి 32 సీనియర్ మోస్ట్ ఐఎఎస్ ఆఫీసర్లు,200 మంది అధికారులను,10 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో విజయవాడ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణకై ప్రత్యేక శ్రద్ధ వహించడం,సూపర్ స్వచ్ఛత లీగ్‌లో పురస్కారం అందుకోవడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ముఖ్యంగా ఎంఎ యుడి ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్, డాక్టర్ పి.సంపత్‌కుమార్, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఎండి వి.అనీల్‌కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాక 2024లో స్వచ్ఛసర్వేక్షన్‌లో సహకరించిన ప్రజలు, ఎన్జీఓలు, రెసిడెన్స్ వెల్ఫేర్‌సొసైటీలు,సిబ్బంది, అధికారులు, మీడియా మిత్రులు,విజయవాడ నగరంలో ఉంటున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ డెలిగేషన్‌లో భాగంగా అడిషనల్ కమీషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి.చంద్రశేఖర్,ఎస్ఈ ప్రాజెక్ట్స్ పి.సత్య కుమారి,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబూ శ్రీనివాస ,పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ రజియాసబీనా, శానిటరీ సూపర్‌వైజర్ శివరాంప్రసాద్, శానిటరీ ఇనస్పెక్టర్ బిఏ ప్రసాద్,శానిటరీ వర్కర్స్ శ్యామ్యూల్,ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్ రామారావులు పాల్గొన్నారు.

# జగన్.. పోలీసుల్ని బెదరించడం సరికాదు

## పోలీసు అధికారుల సంఘం

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సిఎం జగన్.. డిఐజి స్థాయి అధికారులను మాఫియా డాన్‌లతో పోల్చడం అత్యంత దారుణమని రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఇలాంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటివని అన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలోనూ ఇదే పోలీసులు పనిచేసిన విషయం జగన్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. చట్టబద్ధంగా, న్యాయ బద్ధంగా విధులు నిర్వహిస్తామన్న శ్రీనివాసరావు..అభ్యంతరాలుంటే న్యాయస్థానాలను ఆశ్రయించాలి కాని, ఇష్టారీతిన ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ఐపిఎస్ సిద్ధార్థ్ కౌశల్ వీఆర్ఎస్‌పైన జగన్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని స్పష్టం చేశారు. పోలీసుల్ని బెదిరించడం సరికాదన్నారు.

# ఆనందం.. ఉద్విగ్నం.. అద్భుతం!

>> శుభాంశు శుక్లా ఇంటికి వచ్చాక తనకు ఇష్టమైన ఆహారాన్ని వండేందుకు ఇప్పటికే ప్లాన్ చేసుకున్నట్లు ఆయన భార్య కమ్నా తెలిపారు. ఇప్పుడు శుభాంశు సురక్షితంగా భూమిపైకి తిరిగి వచ్చినందుకు సంతోషంగా ఉంది. ఇప్పుడు మేం భూమిపై మునుపటి జీవితాన్ని కొనసాగించడంపైనే దృష్టి పెడతాం. ఈ అద్భుత ప్రయాణం తర్వాత మేం మళ్లీ కలుసుకోవడమే మాకు పెద్ద పండుగ లాంటిది. అంతరిక్షంలో ఉన్నప్పుడు శుక్లా ఇంటి ఆహారాన్ని ఎంతగా మిస్‌అయ్యాడో నాకు తెలుసు. ఇంటికి వచ్చాక తనకు ఇష్టమైన వంటకాలను చేసేందుకు నేను ఇప్పటికే సిద్ధం ప్లాన్ చేసుకున్నా అని కమ్నా తెలిపారు. శుభాంశు 18 రోజుల అంతరిక్షయాత్రలో తనతో మాట్లాడిన ఫోన్‌కాలే అత్యంత ఆనందగా అనిపించిందని కమ్నా తెలిపారు. స్పేస్ స్టేషన్‌కు చేరిన వెంటనే వచ్చిన శుభాంశు కాల్ అద్భుతంగా అనిపించింది. ఆయన స్వరం వినడం, సురక్షితంగా ఉన్నాడని తెలుసుకోవడం నాకు అన్నింటికంటే గొప్ప విషయం. లక్నోలోని త్రివేణి నగరంలో ఉన్న శుభాంశు ఇంటి చుట్టూ ఆయన ఫొటోలతో అభినందన సందేశాలతో పోస్టర్లు నిండి ఉన్నాయి. ఆయన కుటుంబ సభ్యులు ఆనందంతోఉన్నారు. ఇదే మాసెలబ్రేషన్స్. దేశం నలుమూలల నుంచి వచ్చిన ఆదరణకు, ప్రేమకు మేం ఎంతో కృతజ్ఞతగా ఉన్నామని కామ్నా చెప్పారు. హూస్టన్‌లోని పునరావాస కేంద్రంలో ఉన్న శుభాంశు శుక్లా, బుధవారం సాయంత్రం తనకుటుంబాన్ని కలుసుకున్నారు. తన కుటుంబాన్ని కలుసుకోవడం ఇంటికి తిరిగి వచ్చిన అనుభూతి వచ్చిందని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. తన భార్యను, కుమారుడి హత్తుకున్న ఫొటోలను షేర్ చేశారు. ఇది సవాలుతో కూడిన ప్రయాణం. అందుకోసం నేను రెండు నెలలు క్వారంటైన్‌లో గడిపాను. క్వారంటైన్‌లో ఉన్న సమయంలో నా కొడుకు 8 మీటర్ల దూరంలో ఉండాల్సి వచ్చింది. నీ చేతులపై క్రిములు ఉంటాయని తన తండ్రిని తాకకూడదని నా కుమారుడికి చెప్పేవారు. నా దగ్గరకు వచ్చిన ప్రతిసారి నాన్నను తాకడానికి నేను చేతులు కడుక్కోవచ్చా అని అడిగేవాడు. అది చాలా కష్టంగా అనిపించేది. కొన్నిసార్లు మనం బిజీగాఉంటాం. మన జీవితాల్లోని వ్యక్తులు ఎంత ముఖ్యమైన వారో మర్చిపోతుంటాము. ఈరోజు నాకు ఎంతో ఇష్టమైన వారినికలిశాను. అంతరిక్ష ప్రయాణాలు మాయాజాలంగా అనిపిస్తాయి. అయితే మనుషుల వల్లే అవి అలా మారాయని శుభాంశు రాసుకొచ్చారు.

# ఆరు లేన్లుగా విస్తరణ

>> గొల్లపూడి వరకు విస్తరిస్తేనే ప్రయోజనం ఉంటుందని లేఖలో సిఎం చంద్రబాబు వివరించారు. హైదరాబాద్ నుంచి మల్కాపూర్ వరకు 40 కిలోమీటర్లు 6 లైన్లుగా ఉంది. మల్కాపూర్ నుంచి విజయవాడ శివారు గొల్లపూడి వద్ద పశ్చిమ బైపాస్ వరకు 226 కిలోమీటర్లు ఇప్పుడున్న 4 వరుసల స్థానంలో 6 లైన్లుగా విస్తరించేలా గతంలోనే ప్రతిపాదన ఉంది. తాజాగా ఈ రహదారికి మార్గం సుగమం అయింది. 65 విస్తరణ మొదట ప్రతిపాదనల ప్రకారం మల్కాపురం నుంచి విజయవాడ శివారులోని గొల్లపూడి దగ్గర పశ్చిమ బైపాస్ వరకు ఇప్పుడున్న 226 కిలోమీటర్లు నాలుగు నుంచి ఆరు వరుసలుగా విస్తరించాలి. దీనికి 8,000 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేసి డిపిఆర్ సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గొల్లపూడి వరకు కాకుండా అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు క్రాస్ అయ్యే కంచికచర్ల వరకే విస్తరించే ప్రతిపాదనను హైవే అథారిటీ అధికారులు లేవనెత్తారు. దీంతో విస్తరణ 226 కిలో మీటర్ల నుంచి 198 కి.మీ. తగ్గిపోయింది. ఈ ఆలోచనను ఎంపి శివనాథ్ తీవ్రంగా వ్యతిరేకించి, సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. సిఎం సైతం గొల్లపూడి వరకు ఆరు వరుసలు చేయాలని కేంద్రమంత్రికి లేఖ రాశారు. ఫలితంగా ప్రస్తుతం ఈ రహదారి విస్తరణకు సాకారమైంది.ఈ రహదారి విస్తరణతో పాటు పాత డిపిఆర్‌లో ఉన్న అంశాలు కూడా సాకారం కానున్నాయి. గొల్లపూడి మీదుగా వెళుతున్న విజయవాడ పశ్చిమ బైపాస్‌ను ఈ జాతీయ రహదారికి అనుసంధానం చేస్తారు. దీని వల్ల హైదరాబాద్-విజయవాడతో పాటు, హైదరాబాద్ -చెన్నై మార్గాన్ని కూడా అనుసంధానం చేసినట్లు అవుతుంది. ఇబ్రహీంపట్నం దిగువ వరకు పశ్చిమ బైపాస్ వస్తోంది. దీంతో పాటు పరిటాల, ఐతవరం తదితర ప్రాంతాల్లోనూ బైపాస్‌లు రానున్నాయి. ఇబ్రహీంపట్నం రింగ్ దగ్గర నిర్మాణానికి సమస్య ఉన్నందున విటిపిఎస్ కాలువ వరకు ఫ్లైఓవర్ నిర్మించనున్నారు. ఇబ్రహీంపట్నం నుంచి ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లే విబి30 కూడా అనుసంధానం అవుతుంది. ఇలా గొల్లపూడి వరకు రోడ్డు విస్తరించడం వల్ల ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు జరుగుతాయి.

# గ్రామీణ పరిశ్రమలకు కేంద్రం చేయూత

>> ధ్యంలో ఆహార ప్రాసెసింగ్ రంగంలో విలువ వృద్ధి, పారిశ్రామిక వెత్తలను ప్రోత్సహించుటానికి కేంద్రం ద్వారా ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ప్రాజెక్టులను రూపొందించి అమలుచేస్తుందన్నారు. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తికి సమీపంలోని ఐఐటిలో ఓ యూనిట్‌ను మంజూరు చేసామన్నారు.ఇక్కడ 90 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన యూనిట్‌ను ప్రారంభించటం తన అదృష్టంగా భావిస్తున్నానని కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన పాసెసింగ్ యూనిట్‌కు మెప్సి సహకారంతో ఏర్పాటు చేసామన్నారు.ఇదొక ఆదర్శ ప్రాజెక్టుగా నిలుస్తుందన్నారు. రెండు పుణ్యక్షేత్రాల మధ్య ఓ ఆశ్రమం వద్ద ఏర్పాటు చేసిన పరిశ్రమ దేశంలోని ఇతర పరిశ్రమలకు ఆదర్శంగా నిలుస్తుందని కేంద్ర మంత్రి పాశ్వాన్ అభిప్రాయం వ్యక్తం చేసారు. ఇది 'ఆత్మనిర్భర్ భారత్' మరియు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయటం అనే లక్ష్యాలకు అనుగుణంగా ఏర్పాటు చేసామన్నారు. తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ,రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శి అందించిన ప్రతిపాదనపై సానుకూలంగా స్పందిస్తూ పూర్తి మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.

**గ్రామీణ పరిశ్రమలకు ప్రోత్సాహం: డైరెక్టర్**

ఐఐటిలో కామన్ ఇంక్యూటేషన్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా డైరెక్టర్ కెయన్ సత్యనారాయణ మాట్లాడుతూ 90 ఎకరాల విస్తీర్ణంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.3.5కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.ఈ నిధులను మెప్సి ద్వారా రూ.2.75కోట్లు, తిరుపతి ఐఐటి ద్వారా రూ.1.20కోట్లు ఖర్చుచేసినట్లు వివరించారు. పంటలకు నిలయమైన ఈ ప్రాంతంలో ఈ ఏర్పాటుతో గ్రామీణ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఇక్కడ, టమోటా, మామిడి, జామ వంటి పంటలను ప్రాసెసింగ్ వ్యాల్యూయాడిషన్ చేయబడుతుందన్నారు.గ్రామీణ పంటలకు ఎంతో గుర్తింపు వస్తుందన్నారు. ఇందుకు మార్కెటింగ్ సదుపాయాలను కూడా కేంద్ర ప్రభుత్వం ఓ సంస్థను సూచించినట్లు వివరించారు.ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర,కేంద్ర ఆహార ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శి చిరంజీవి చౌదరి, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

# ట్రాన్స్‌పోర్టు వాహనాలపై గ్రీన్‌టాక్స్ తగ్గింపు

>>సిక పన్ను విలువ, 10 నుంచి 12 ఏళ్ల వాటికి ఒక త్రైమాసిక పన్ను విలువ, 12 ఏళ్లు దాటితే రెండు త్రైమాసిక పన్నుల విలువ మేర చెల్లించేలా ఆదేశాలు జారీ చేసింది.

దీంతో ఆయా వాహనాల కేటగిరీ, వాటి వయసు బట్టి కనిష్ఠంగా రూ.800 మొదలుకొని గరిష్ఠంగా రూ.20 వేల వరకు ఏటా చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. గతంలో 2018- 19, 2019- 20లలో హరిత పన్ను కింద ఏడాదికి రూ.5 కోట్ల వరకు రవాణాశాఖ రాబడి ఉంటే, జగన్ ప్రభుత్వంలో 2022-23లో రూ.89.96 కోట్లు, 2023-24లో రూ.102.94 కోట్లకు రాబడి వృద్ధి అయింది.పెంచిన హరిత పన్ను తలకుమించిన భారమైందని దీనిని తగ్గించాలంటూ ఏపీ లారీ యజమానుల సంఘం పాదయాత్రలో లోకేశ్‌కు విజ్ఞప్తి చేసింది. అధికారంలోకి వచ్చాక పన్ను తగ్గిస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు ప్రస్తుత విధానం తీసుకొచ్చారు. హరిత పన్ను తగ్గించడం వల్ల ప్రభుత్వానికి ఈ ట్యాక్స్ ద్వారా వచ్చే రాబడిలో ఏటా రూ.50.53 కోట్ల తగ్గనుంది. హామీ ఇచ్చినట్లుగా హరిత పన్ను తగ్గించడంతో ఎంతో ఊరట కలిగిందని ఏపీ లారీ యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు తెలిపారు.

# వల్లభనేనికి సుప్రీంలో చుక్కెదురు

>> దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వతరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ.. కోర్టుకు చెప్పారు. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని ఏపీ హైకోర్టును సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో గన్నవరం నియోజకవర్గం పరిధిలోని బాపులపాడు, గన్నవరం, విజయవాడ గ్రామీణ మండలాల పరిధిలో వల్లభనేని వంశీ, ఆయన అనుచరులు గనులను కొల్లగొట్టి ప్రభుత్వ ఖజానాకు రూ.195 కోట్లకు పైగా నష్టం కలిగించారంటూ కృష్ణా జిల్లా గనులశాఖ అధికారి (ఎఫ్ఏసీ) పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయా వ్యక్తులకు తెలియకుండా వారి పేర్లపై ఫోర్జరీ పత్రాలు సృష్టించి సహజ వనరులను దోచుకున్నారని పేర్కొన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం చేపట్టిన విచారణలో వంశీ పాత్ర ఉన్నట్లు తేలిందన్నారు.గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, భూ కబ్జా, నకిలీ ఇళ్ల పట్టాల కేసు ఇలా వివిధ కేసుల్లో దాదాపు 137 రోజుల పాటు జైలులోఉన్న వంశీ ఇటీవలేవిడుదలయ్యారు. ఆయనపైనమోదైన కేసుల్లో కొన్నింటికి ముందస్తు బెయిల్, మరికొన్నికేసుల్లో షరతులతోకూడిన బెయిల్‌లభించడంతో జైలునుంచి బయటకు వచ్చారు.

# ఆహార పదార్థాలు, మందుల నాణ్యతపై నిఘా పెంచాలి




- మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ.జూలై 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆహార పదార్థాలు, మందుల నాణ్యతపై నిఘా పెంచాలితక్షణమే .ఖాళీలగా ఉన్న ఖాళీగా భర్తీ చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.ఈ రెండు విభాగాలకు రెగ్యులర్ హెచ్వోడీలను నియమించాలికల్తీతో కూడిన ఆహార పదార్థాలు, నాణ్యత లోపించిన మందుల సరఫరా పరిణామాల దృష్ట్యా ఈ రెండు విషయాల్లో నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. ఆహార పదార్థాల్లో కల్తీని అరికట్టే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపిఎం) మరియు కల్తీ మందుల సరఫరాను నియంత్రించే డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్(డిసిఎ) విభాగాల్లో వివిధ శ్రేణుల్లో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని మంత్రి సూచించారు. మంత్రిత్వ శాఖలోని పలు విభాగాల పనితీరును ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబుతో రెండున్నర గంటలకు పైగా గురువారంనాడు వెలగపూడిలోని ఏపి సచివాలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్షించారు. కల్తీ ఆహార పదార్థాలు, మందుల సరఫరాకు పాల్పడే వారిలో భయాన్ని కలిగించేలా తరచూ తనిఖీలు చేపట్టడానికి నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని, ఈ దిశగా కార్యాచరణ ప్రణాళికను చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఎన్ఫోర్స్మెంట్ విషయంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఐపిఎం, డిసిఎ విభాగాలకు దీర్ఘకాలంగా రెగ్యులర్ విభాగాధిపతులు లేకపోవడంతో ఈ శాఖల పనితీరు ఆశించిన స్థాయిలో లేదని మంత్రి అన్నారు. డిజిపి స్థాయి పోలీసు అధికారి ఆధ్వర్యంలో డిసిఎ పనిచేయాల్సి ఉన్నందున, ఉన్నతాధికారుల కొరత ఉన్న నేపథ్యంలో ఐజిపి స్థాయి అధికారిని డైరెక్టర్ జనరల్ డిసిఎగా నియమించేందుకు తగు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.

ఐపిఎంకు డైరెక్టర్ పోస్టు ఇప్పటివరకు మంజూరు కానందున, ఈ విభాగానికి మంజూరై ఖాళీగా ఉన్న కొన్ని స్థానాల్ని సరెండర్ చేసి డైరెక్టర్ పోస్టును సృష్టించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలను మరింత మెరుగుపరచడానికి వివిధ స్థాయిల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి సమగ్ర నియామక ప్రణాళికను రూపొందించి నియామకాలు చేపట్టాలని మంత్రి సూచించారు.

# ఎర్రచందనం స్మగ్లర్‌కు జామీను ఇచ్చిన వ్యక్తికి జైలు

**తిరుపతి,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి:** అసాంఘిక కార్యకలాపాల క్రింద జాతీయ అటవీ సంపదను కొల్లగొట్టి అక్రమరవాణా చేసిన ఎర్రచందనం స్మగ్లర్ ముద్దాయి కోర్టుకు హాజరుకాకపోవడంతో, ముద్దాయికి జామీను ఇచ్చిన వ్యక్తికి 6నెలలు జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అంతేగాక 25వేల రూపాయలు జరిమానా అయినా చెల్లించాలని ఆర్ఎస్ఎస్ అదనపు న్యాయస్థానం న్యాయ మూర్తి జస్టీస్ నరసింహామూర్తి తీర్పువెలువడించారు. ఎర్రచందన అక్రమరవాణా కేసు నంబర్ 08/2016లో కర్నాటకకు చెందిన ఆసిఫ్ఆలీషేక్(34) అరెస్టుకాబడ్డాడు. అతనికి రేణిగుంట మండలానికి చెందిన కె.వెంకటరమణ జామీను ఇచ్చాడు. ముద్దాయి కోర్టుకు వాయిదాలకు హాజరుకాకపోవడంతో జామీను ఇచ్చిన వెంకటరమణకు ఆరునెలలు జైలుశిక్ష,లేదా 25వేల రూపాయలు జరిమానా చెల్లించాలని వెల్లడించారని ఆర్ఎస్ఎస్ ఎస్పీ పి.శ్రీనివాస్ తెలిపారు. ఎర్రచందనం అక్రమరవాణా కేసుల్లో ముద్దాయిలకు జామీను ఇచ్చే ముందు అప్రమత్తంగా ఉండాలని, జామీను ఇచ్చి జైలుపాలు కావద్దని ఆయన హెచ్చరించారు.



# స్మార్ట్‌సిటీలో వ్యర్థరహిత రైల్వేస్టేషన్‌గా తిరుపతి

**తిరుపతి,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ రైల్వేస్టేషన్‌గా రూపుదిద్దు కుంటున్న తిరుపతి రైల్వేస్టేషన్‌ను వ్యర్థ రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందుకోసం స్టేషన్ కన్సల్టేషన్ కమిటీ ఏర్పాటై తగిన నిర్ణయాలు తీసుకుంటోంది. గురువారం ఉదయం తిరుపతి రైల్వేస్టేషన్ మేనేజర్ చిన్నప్పరెడ్డి అధ్యక్షతన రైల్వే చీఫ్ ఆరోగ్యఅధికారి డాక్టర్ మురళీకృష్ణ, డివిజనల్ రైల్వే కమిటీ సభ్యుడు సాకం కృష్ణమూర్తి, కమిటీ సభ్యులు డాక్టర్ ఎన్‌బి హార్షవర్ధన్‌రెడ్డి, వైఎస్ బాబు, ఎన్.యువ రాజులూనాయుడు, సాకం జయప్రసాద్, కె.గిరిజ ,ఎస్.నోముశంకర్, ఎస్.ముబారక్ బాషా ,బి.సప్తగిరిరాజు సమావేశమయ్యారు. తిరుపతికి దేశం నలుమూలల నుండి నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు వస్తున్నారని, దీంతో తిరుపతి రైల్వేస్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. రైల్వేస్టేషన్ నుండి ప్రధాన ప్రాంతాలకు చేరుకునేందుకు స్పష్టమైన దిశా సూచికబోర్డులు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ప్రైవేట్ ట్రావెల్స్ ఏజెంట్ల నియంత్రించి, యాత్రికులకుసేవలందించేంలా చూడాలన్నారు. తిరుపతి నుండి మరిన్ని స్టేషన్‌లకు రైలు మార్గాలను విస్తరించాలని, మెరుగైన సేవలందించేలా ప్రణాళికలు రూపొందించి అమలుచేయాలని సమావేశంలో సభ్యులు నిర్ణయించి తీర్మానించారు.

# సేంద్రియ విధానాల ద్వారా పంటల సాగుకు కార్యాచరణ ప్రణాళిక

## వ్యవసాయ శాఖ సంచాలకుడు ఢిల్లీ రావు

**విజయవాడ, జూలై17,ప్రభాత వార్తప్రతినిధి:** సేంద్రియ విధానాల ద్వారా పంటల సాగుకు తిరిగి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా లక్ష్యసాధనకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వ్యవసాయ శాఖ సంచాల కుడు ఢిల్లీ రావు తెలిపారు. పొలంపిలుస్తోంది కార్యక్రమము ద్వారా ముమ్మర ప్రచార కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. గురువారం నాడు రాష్ట్ర వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో రసాయనిక ఎరువుల వినియోగంను తగ్గించే ప్రత్యామ్నాయ పద్ధతులను,వాటి ప్రయోజనాలను తెలిపే గోడ పత్రికను ఢిల్లీ రావు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఢిల్లీ రావు మాట్లాడుతూ రాష్ట్రములో సాలీనా 36.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను వినియోగిస్తున్నారని వాటి వినియోగంలో 4 లక్షల మెట్రిక్ టన్నులను అనగా 11 శాతం మేర తగ్గించేలా తీవ్ర కృషి చెయ్యాలని తద్వారా వినియోగాన్ని 32.50 లక్షల మెట్రిక్ టన్నులు ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ ను ఆదేశించారని తెలిపారు ఆ లక్ష్యాన్ని సాధించేదిశగా కార్యాచరణను తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా ఒకలక్ష మెట్రిక్ టన్నులను ,వివిధ రకాల సేంద్రీయ ఎరువులైన వర్మికంపోస్ట్,పశువుల ఎరువు , పచ్చి రొట్ట ఎరువులు తదితర వాటిని నేలకు అందించడం ద్వారా మరొక లక్షన్నర టన్నులను తగ్గించే ప్రత్యామ్నాయ అంశమని మరియు జీవన ఎరువులైన నైట్రోబాక్టీరియా ,ఫాస్ఫో బాక్టీరియా ,వేప పిండి ,నూతనముగా ప్రవేశపెట్టిన నానో ఎరువులైన నానో యూరియా, నానో డిఏపి తదితరములను వాడి ,రసాయనిక ఎరువుల వినియోగం లో చాలా సులభముగా 11 శాతం మేర తగ్గించవచ్చని ,తద్వారా లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు .రైతులు ఎరువుల వాడకంలో సమతుల్యత పాటించకుండా విచక్షణ రహితముగా ముఖ్యముగా నత్రజని సంబంధిత ఎరువు అయిన యూరియాను వరి ,మొక్కజొన్న పంటలలో ఎక్కువగా వాడకం వల్ల పైర్లలో మెత్త దనం, సున్నితత్వం పెరిగి తెగుళ్ళు,పురుగులు ఎక్కువగా ఆశించి పంటలను దెబ్బతీస్తున్నాయని తెలిపారు.



సేంద్రీయ విధానాల ద్వారా పంటలకు సాగు ప్రాధాన్యత వివరించే గోడపత్రికను ఆవిష్కరిస్తున్న వ్యవసాయశాఖ సంచాలకులు ఢిల్లీరావు

# అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

## - విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌శాఖ

**విజయవాడ,జూలై 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎరువులు అక్రమంగా నిల్వ చేసినా, అధిక ధరలకు విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎపి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌శాఖ హెచ్చరించింది. విత్తనాలు, ఎరువుల వ్యాపారులు నిబంధనలకు లోబడి వ్యాపారం నిర్వహించుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో వివిధ షాపులపై వ్యవసాయశాఖతో కలిసి నిర్వహించిన ఉమ్మడి తనిఖీల్లో భాగంగా రెండవ రోజు నిర్వహించిన తనిఖీల్లో రూ.30 కోట్ల విలువైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలు నిలిపివేసినట్లు, 27.78 లక్షల విలువైన ఎరువులు సీజ్ చేసినట్లు తెలిపింది. మొత్తం 450 షాపుల్లో తనిఖీలు చేసినట్లు పేర్కొంది. 93 విత్తనాల దుకాణాల్లో 86.16 క్వింటాళ్ల విత్తనాల అమ్మకాలు నిలివేసినట్లు, 208 పురుగు మందుల దుకాణాల్లో 1.54 లక్షల లీటర్ల పురుగు మందుల విక్రయాలు నిలిపివేసినట్లు తెలిపింది.

# ట్రేడింగ్ పేరుతో రూ.6లక్షలు స్వాహా

**తిరుపతి,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి:** అధిక ఆదాయం లభిస్తుందనేనెపంతో సైబర్‌నేరస్తులు తిరుపతి కెనడీనగర్‌కు చెందిన రూప్‌కమార్‌ను మాయమాటలతో నమ్మించి మోసం చేశారు. కలర్స్ ట్రేడింగ్ యాప్‌లో పెట్టుబడిపెడితే లాభం వస్తుందంటూ వాట్సాప్‌ద్వారా ఓ సైబర్ నేరగాడు అతనిని నమ్మించాడు. నిజమేనని నమ్మిన రూప్‌కుమార్ నుండి సైబర్‌నేరస్థుడు తొలుత 10వేల రూపాయలనుండి చివరకు 6లక్షల రూపాయల వరకు పెట్టించాడు. చివరికి పెట్టుబడిగా పెట్టిన నగదు డ్రాచేసుకోలేక మోసపోయినట్లు గ్రహించాడు.

# అగ్ని ప్రమాదాన్ని నివారించిన రైల్వే కార్మికుడికి సత్కారం

**గుంతకల్లు రైల్వే, జూలై 17,ప్రభాతవార్త** యాంత్రిక లోపం కారణంగా తిరుపతిలో రైలుబోగీలో ఆకస్మికంగా సంభవించిన అగ్ని ప్రమాదాన్ని సకాలంలో స్పందించి ఘోర అగ్ని ప్రమాదాన్ని నివారించిన పాయింట్స్ మెన్ బి హరీష్‌ను డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, సీనియర్ డిఓఎం శ్రావణ్ కుమార్‌లు ఘనంగా సత్కరించి ప్రశంసించారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని తిరుపతి రైల్వే స్టేషన్‌లో ఈ నెల 14న సోమవారం హిస్సార్ నుంచి తిరుపతికి వచ్చిన నెంబర్ 04714ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలుకు చెందిన జనరల్ బోగీ నెంబర్ జి.ఎస్.094432 ఖాళీ బోగీలో యాంత్రిక లోపంతో మధ్యాహ్నం 2.08గంటల ప్రాంతంలో మంటలు చెలరేగి అగ్నిప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఈ సమయంలో విధి నిర్వహణలో ఉన్న పాయింట్స్ మెన్ హారీష్ సకాలంలో స్పందించి సమయస్ఫూర్తితో వ్యవహరించి మంటలు వ్యాపించిన రైలు బోగీని రైలు నుంచి ఇరువైపులా వేరు చేసి ఘోర అగ్నిప్రమాదాన్ని నివారించాడు. ఈ విషయాన్ని తిరుపతికి చెందిన సంబంధిత అధికారులు సత్యనారాయణ, చినరెడ్డప్పలు గుంతకల్లు డివిజనల్ రైల్వే అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న సీనియర్ డిఓఎం శ్రావణ్‌కుమార్ ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు గురువారం స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేకంగా తయారు చేసిన మెడల్, మెమొంటో, ప్రశంసాపత్రం,శాలువా కప్పి డిఆర్ఎం గుప్తా, సీనియర్ డిఓఎం శ్రావణ్ కుమార్‌లుసత్కరించారు.



అగ్నిప్రమాదాన్ని నివారించిన రైల్వే కార్మికుడు హరీష్‌ను సత్కరిస్తున్న డిఆర్ఎం గుప్తా

# పోక్సో కోర్టు పిపిగా న్యాయవాది 'గడ్డం రాజేశ్వరరావు'

## గతంలో ఉత్తమ ఎపిపిగా అవార్డు



**విజయవాడ,జులై 17,ప్రభాతవార్త** విజయవాడ ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గడ్డం రాజేశ్వరరావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఈయన 1989లో న్యాయవాద శాస్త్రంలో విద్యనభ్యసించి అనంతరం బేతనభట్ల సదాశివశాస్త్రి వద్ద జూనియర్ న్యాయవాదిగా పనిచేసి ఆద్యంతం మెళుకువలను ఆకళింపుచేసుకున్నారు. అనంతరం మూడు సంవత్సరాల పాటు 12వ అదనపు జిల్లా కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలందించారు. మరో మూడు సంవత్సరాల పాటు 8వ అదనపు జిల్లా కోర్టులో డిపాజిట్ దారులకు సంబంధించిన కేసులకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలందించారు. ఈ ఆరు సంవత్సరాల కాలంలో ఆయన ఎన్నో కేసుల్లో నేరం చేసిన వారికి శిక్షలు వేయించడంలో తన వాదనాపటిమతో ప్రధాన పాత్ర పోషించారు. 2017లో రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ ఎపిపిగా అవార్డును అందుకున్నారు. వీటిని పరిశీలన లోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం ఫోక్సో కోర్ట్‌కి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నూతనంగా పిపిగా నియామకమైన స్పెషల్ పిపి గడ్డం రాజేశ్వరరావుకు టిడిపి లీగల్‌సెల్ సీనియర్ నాయకులు చేకూరి శ్రీపతిరావు,బార్ మాజీ అధ్యక్షులు మట్టా జయకర్,కొండపల్లి సత్యన్నారాయణ, వి. గురు నాథం,గోగుశెట్టి వెంకటేశ్వరరావు,టిడిపి పార్టీ ఎన్టీర్ జిల్లా న్యాయ విభాగ సభ్యులు, విజయవాడ సెంట్రల్ న్యాయ విభాగ సభ్యులు, బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఫోక్సో కోర్టుకు నియామకమైన గడ్డం రాజేశ్వరరావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కూటమి ప్రభుత్వానికి, విజయవాడ సెంట్రల్ శాసన సభ్యులు బోండా ఉమామహేశ్వరరావుకు, పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని, మంత్రి సత్యకుమార్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

# ముందస్తు గుర్తింపుతోనే టిబి నిర్మూలన సాధ్యం

## - గవర్నర్ జస్టిస్‌అబ్దుల్ నజీర్



**విజయ వాడ, జూలై17, ప్రభాతవార్తప్రతి నిధి:** టీబీని ముందుస్థగా గుర్తించి, చికిత్స చేస్తే నే, 2025 నాటికి ఆ వ్యాధిని నిర్మూలించాలనే లక్ష్యాన్ని చేరు కోగలం అని గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ తెలిపారు. రాష్ట్రంలో 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' అమలు తీరుపై రాజ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడంతో పాటు 'టీబీ నిర్మూలనకు అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరం అని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ని-క్షయ్ పోర్టల్‌లో గవర్నర్ తన పేరును నమోదు చేయించుకొని గుర్తింపు పత్రాన్ని తీసుకున్నారు. సీడీడీ టీబీ అధికారి డాక్టర్ భవానీసింగ్ కుష్వాహ్,

జాతీయ కన్సల్టెంట్(ని- క్షయ్ మిత్ర ఇనిషియేటివ్) డాక్టర్ డి.ధర్మారావు,టీబీ సంయుక్త సంచాలకుడు డాక్టర్ టి.రమేష్ రాష్ట్రంలో టిబీనీ నిర్మూలించడానికి తీసుకుంటున్న చర్యలను గవర్నర్‌కు వివరించారు. 20 మంది టీబీ రోగులకు గవర్నర్ తరపున పోషకాహార బుట్టలను పంపిణీ చేయడానికి ఆయన ఎక్స్ అఫీషియో కార్యదర్శి డాక్టర్ హరిజవహర్‌లాల్ రూ.84 వేల చెక్కును అధికారులకు అందచేశారు.

# క్వాంటమ్ వ్యాలీకి కంపెనీలు క్యూ కడుతున్నాయి

## - బయోడైవర్సిటీ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్

**విజయవాడ,జూలై 17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అతి పెద్ద కంపెనీలు అమరావతి క్వాంటమ్ వ్యాలీకి క్యూ కడుతున్నాయని ఏపీ బయోడైవర్సిటీ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ అన్నారు.

అమరావతి క్వాంటం వ్యాలీ చరిత్ర సృష్టించడం ప్రారంభిం చిందన్నారు. ఐబీఎం,టీసీఎస్‌ల భాగస్వామ్యం తో ప్రారంభమైన క్వాంటమ్ వ్యాలీ ప్రస్థానం... మైక్రోసాఫ్ట్ రాకతో వంద రెట్టు పెరిగిందని పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ లాంటి కంపెనీ పెట్టుబడి పెడతామని చెప్పడం హర్షణీయమన్నారు.

# ఆటోలో తరలిస్తున్న గంజాయి స్వాధీనం

## ఏడుగురు నిందితులు అరెస్టు : ఎస్పీ వకుల్ జిందాల్



**విజయనగరం, జూలై 17 (ప్రభాతవార్త ప్రతినిధి)** విజయనగరంలోని ట్యాంకు బండ్ రోడ్డు ఎల్ ఐ సి భవనం సమీపంలో 1వ పట్టణ పోలీసులు 46 కిలోల గంజాయిని రవాణా చేస్తున్న వ్యక్తులను పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. తమ సిబ్బందికి వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో ఎపి 39 ఎంయు 6259 నెంబరు గల ఆటోలో ఒడిస్సా రాష్ట్రం నుండి హైదరాబాద్ మీదుగా ఢిల్లీకి తరలించేదుకు తీసుకువస్తున్న 46కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఏడుగురు నిందితులను అరెస్టు చేసినట్లు, పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందుతుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లుగా ఆయన చెప్పారు. గంజాయి అక్రమ రవాణను తీవ్రంగా పరిగణిస్తున్నామని, కారకులైన వారిని కేసుల్లో నిందితులుగా చేర్చుతున్నామన్నారు.

# తిరుమల సమాచారం

# రూ.8.13కోట్లతో టిటిడికి ఐఒసి గ్యాస్‌ప్లాంట్


- లడ్డూప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీకి గ్యాస్ వినియోగం

## - భూమిపూజలో టిటిడి ఛైర్మన్ నాయుడు



**తిరుమల,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదాల తయారీతోబాటు అన్నప్రసాదాల తయారీకి అవసరమైన గ్యాస్‌ను నిరంత రాయంగా అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు 8.13కోట్ల రూపాయల వ్యయంతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ గ్యాస్‌ప్లాంట్ ఏర్పాటుచేయడం జరుగుతుందని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. తిరుమలలోని ఔటర్‌రింగురోడ్డులో బాటగంగమ్మ ఆలయా నికి సమీపంలో 1.86ఎకరాల విస్తీర్ణంలో ఈ గ్యాస్ ప్లాంట్‌ను టిటిడి-ఐఒసిఎల్ సంయుక్తంగా నెలకొల్పుతున్నట్లు చెప్పారు. రానున్న ఆరునెలల్లో ఈ పనులు పూర్తయి టిటిడికి లడ్డూప్రసాదాల తయారీ, ఆన్నప్రసాదాల తయారీకి గ్యాస్ వినియోగం అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ నూతన ప్రాజెక్ట్ ఏర్పాటుతో సంవత్సరానికి 1.5కోట్ల రూపాయలు టిటిడికి ఆదా అవుతుందని తెలిపారు. గురువారం ఉదయం ఔటర్‌రింగురోడ్డులో 45మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్యాస్‌స్టోరేజీ కేంద్ర నిర్మాణానికి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఐఒసిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ వి.సతీష్‌కుమార్ భూమిపూజ చేశారు. ప్రస్తుతం టిటిడికి గత రెండు దశాబ్ధాలుగా ఐఒసిఎల్ సంస్థ ఎల్పీజిని నిరంతరాయంగా సరఫరా చేస్తోందన్నారు. ఇకపై 30 సంవత్సరాలు ఎల్పీజి సరఫరాకు టిటిడి-ఐఒసిఎల్ మధ్య ఒప్పందం కుదిరిందని ఛైర్మన్ వెల్లడించారు. ఐఒసిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ వి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ తిరుమల డంపింగ్ యార్డుప్రాంతంలో 12.05కోట్ల రూపాయలతో బయోగ్యాస్‌ప్లాంట్ నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రతిరోజూ సేకరిస్తున్న 55టన్నుల తడి వ్యర్థాలలో 40 టన్నులు ఐఒసిఎల్ ప్లాంట్‌కు తరలించి రోజుకు వెయ్యికిలోల బయోగ్యాస్ ఉత్పత్తిచేయనున్నామని ఆయన తెలిపారు. ఈ ప్లాంట్‌లో 45మెట్రిక్‌టన్నుల మౌండెడ్ స్టోరేజ్ వెసల్స్, 1,500 కిలోల వేపరైజర్.అగ్నిమాపక యంత్రాంగం,స్ప్రింక్లర్ వ్యవస్థ, రెండు వాటర్ ట్యాంకులు, డీజిల్ జనరేటర్,రిమోట్ ఆపరేటింగ్ వాల్వ్‌లు, గ్యాస్‌లీకేజీ అలారం, ట్యాంక్ లారీ డికాంటేషన్ వ్యవస్థ, సిసిటివి, జిఎంఎస్, టిఎఫ్ఎంఎస్,ఐఎల్ఎస్‌డి వంటి అత్యాధునిక భద్రతా పరికరాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఇఇలు సుబ్రమణ్యం, సుధాకర్, డిఇ చంద్రశేఖర్, పిఆర్ఒ నీలిమ ,ఐఒసిఎల్ అధికారులు పాల్గోన్నారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో ఆండాళ్ తిరువడిపురం ఉత్సవం



**తిరుమల,జూలై 17ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో ఈనెల 19వతేదీ నుండి 28వతేదీ వరకు ఆండాళ్అమ్మవారి తిరువడి పురం ఉత్సవం ఘనంగా జరగనుంది. ఇందులో భాగంగా ఉత్సవ రోజుల్లో ఉదయం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ ఆండాళ్ అమ్మవారికి తిరుమంజనం, సాయంత్రం ఆస్థానం నిర్వహిస్తారు. ఈనెల 28వతేదీ సోమవారం ఆండాళ్అమ్మవారి శాత్తుమొర సందర్భంగా ఉదయం 9.30గంటల నుండి 10.30గంటల వరకు గోవిందరాజస్వామివారు, ఆండాళ్అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. ఆరోజు సాయంత్రం 4గంటల నుండి రాత్రి 8గంటల వరకు గోవిందరాజస్వామి, ఆండాళ్ అమ్మవారిని అలిపిరికి ఊరేగింపుగా తీసుకెళ్ళి అక్కడ ఆస్థానం నిర్వహిస్తారు. ప్రత్యేక పూజల అనంతరం అలిపిరి నుండి రామనగర్‌క్వార్టర్స్‌లోని గీతామందిరం, ఆర్ఎస్ మాఢవీధిలోని విఖనసాచార్యుల ఆలయం, చిన్నజీయర్ మఠం మీదుగా ఆలయానికి చేరుకుంటారు. రాత్రి 8గంటలకు ఆండాళ్అమ్మవారి సన్నిధిలో శాత్తుమొర నిర్వహిస్తారు.

## టిటిడిలో సేవలందించడం సంతోషం

### - ఐఒసిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ సతీష్



**తిరుమల,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి:** హిందూధార్మిక సంస్థ,తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చెంత తాము సేవలందించే బాగ్యం కలగడం నిజంగా ఆనందంగా ఉందని, టిటిడితో కలసి ఐఒసిఎల్ గ్యాస్‌ప్లాంట్ నిర్మాణం చేస్తున్నట్లు ఐఒసిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ సతీశ్‌కుమార్ తెలిపారు. తమ సంస్థ దేవునికి సేవలందిస్తుండటం, భక్తులసేవ పరమావధిగా భావించామన్నారు. ఆయన గురువారం ఉదయం తిరుమలలో జరిగే కార్యక్రమానికి ముందు సతీష్‌కుమార్ దంపతులు ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని ఆనందనిలయుడ్ని దర్శించుకున్నారు. ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## అలిపిరి వద్ద హడలెత్తించిన చిరుత

### - అరవింద్ కంటి ఆసుపత్రి పరిసరాల్లో సంచారం



**తిరుమల,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నడకదారులతోబాటు ఘాట్‌రోడ్డుమార్గాల్లో చిరుతపులులు భక్తులు హడలెత్తిస్తున్నాయి. చిరుతలను జనసంచారంలోకి రాకుండా దూరంగా తరిమేయడానికి స్మార్ట్‌సౌండ్‌స్టిక్స్ వినియోగిస్తున్నారు. దీనివల్ల సత్ఫలితాలు వున్నాయి. తాజాగా గురువారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో అలిపిరి నడకమార్గానికి సమీపంలోని అరవింద్‌కంటి ఆస్పత్రి ప్రాంతంలో చిరుత సంచరించింది. చిరుతలను కట్టడి చేసేందుకు అటవీశాఖ ఏర్పాటుచేసిన ఇనుపకంచెను దాటుకుని రోడ్డుపైకి వచ్చి అటూఇటూ సంచరించింది. ఓచోట కూర్చుని మాటువేసింది. అక్కడి నుండి కొంతదూరం వెళ్ళి సంచరించింది. ఆ మార్గంలో చిరుతను చూసిన వాహనదారులు, జనం భయంతో పరుగులు పెట్టారు .చిరుతపులి సంచారాన్ని అరవింద్ ఆస్పత్రి సిసికెమెరాల్లో రికార్డు అయ్యింది. అలిపిరి జూపార్కుమార్గంలో సైన్స్‌సెంటర్, అరవింద్ కంటి ఆస్పత్రి, జూపార్కు,చెర్లోపల్లికి వెళ్ళే ద్విచక్రవాహనదారులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి అటవీశాఖ సూచనలు చేసింది. రోడ్డుపక్కన చాలాజాగ్రత్తగా గమనిస్తూ ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు.అటవీశాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని చిరుత కోసం గాలిస్తున్నారు. చిరుతలు యధేచ్ఛగా సంచరిస్తుండటంతో భక్తులు, జనం ఆందోళన చెందుతున్నారు.

## దేవుడి సాక్షిగా రాయుడు హత్యతో ఎలాంటి సంబంధంలేదు : శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**తిరుమల,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తినియోజకవర్గంలో ఏడాదిలో అనేక అభివృద్ధి పనులు చేశానన్నీ, ప్రజాభిమానంతో తన పనితీరును చూసి వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జలసుధీర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ జనసేనపార్టీ బహిష్కృత నేత డ్రైవర్ హత్యకేసులో తనకెలాంటి సంబంధంలేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.45 టు 47/పిఐయు/2025-26 తేది: 15.07.2025
కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్, పి.ఐ.యు డివిజన్, ఏలూరు ఏలూరు జిల్లాలోని వివిధ గ్రాంట్‌లలో మంజూరైన 3 పనులకు అంచనా విలువ: రూ. 30.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్ల లభ్యత: 23.07.2025 నుండి. టెండర్లు స్వీకరణకు తేది: 23.07.2025 నుండి 06.08.2025 సా.4.00గం. వరకు. వివరాలను www.tender.apeprocurement.gov.inలో పొందవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్.పి.ఆర్., పి.ఐ.యు డివిజన్, ఏలూరు.
DIPR.NO. 17026/CL/ADVT/1/1/2022-23 తేది: 17.07.2025

వార్త

పొగడ్త స్నేహితులను తీసుకొస్తుంది,
నిజం చెప్పడం అంటే శత్రువులను తెచ్చుకున్నట్లే!

-జార్జి హెర్బర్ట్

# 'ధరల' పాపం తలా పిడికెడు!

సన్నాయి నొక్కులేకానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. అదుపు అజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదేపదే చెబుతున్నారు తప్ప ఆచరణలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదేపరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదేనన్నట్లుగా ఉంది. ముఖ్యంగా పండుగ సీజన్‌లలో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఈసారిపండుగలు ఆరంభంకాకముందే ధరలు పెరిగిపోతున్నాయి. మొన్న తొలిఏకాదశి పండుగకు ముందు నుండే ధరలు పెంచేశారు. ఒక్కరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడంలేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరో నగరంలో ఉండడం లేదు. ఇలా ధరలు కొండెక్కడానికి కారకులెవరు? కారణాలు ఏమిటి? ఎవరికి చెప్పుకోవాలి? చర్యలు ఎవరు తీసుకుంటారు? దిక్కుతోచక సన్నజనంతో పాటు మధ్యతరగతి కూడా కొట్టుమిట్లాడుతున్నారు. పోని ఉత్పత్తి చేస్తున్న అన్నదాతలకు ధరవస్తుందంటే అదీలేదు. అక్కడ పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు ఏమాత్రం గిట్టుబాటు ధర రావడం లేదు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు పాతాళ లోకానికి పడిపోతుంటే వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాములకు చేరుకోగానే అందుకోలేనంతగా ఆకాశానికి ఎక్కి కూర్చుంటున్నాయి. ఇందుకు ఉల్లిగడ్డ ధరలను ఉదహరించవచ్చు. రైతుల వద్ద ఉన్నప్పుడు పది, పదిహేను రూపాయలకు మించి అమ్ముడుపోకపోతే దళారుల వద్దకు చేరిన తర్వాత కిలో వంద రూపాయలకు చేరుకుంటుంది. రెండువందలకు అమ్మిన సందర్భాలు కూడా ఉన్నాయి. అన్ని సరుకుల ధరల పరిస్థితి అదే. ఇదేదో ఇప్పుడుకొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఈ విషయం పాలకులకు తెలియంది కాదు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. ఏ సరుకు ఎంత ధర అమ్మాలోవారే నిర్ణయిస్తున్నారు. చట్టంప్రకారం లైసెన్సులు పొందినా కొందరు నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి వినియోగదారులకు సరైన ధరలకు నిత్యవసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు రైతుల భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపుచేయలేకపోవడం కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. రైతుల సమస్య పరిష్కారంవైపు ప్రయత్నాలు చేయడం లేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి ఉపన్యాసాలు ఇచ్చే పెద్దలే మార్కెట్ కమిటీ విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ, రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలోఎన్నికకావాల్సిన రైతుల ప్రతినిధులకు బదులు నేతల అనుచరులను, సన్నిహితులను, కార్యకర్తలను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మొత్తం మీద మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాసాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజల చేత తిరస్కరించబడినవారు, ఎన్నికల్లో పోటీచేసే సత్తా లేని వారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దాయాదాక్షిణ్యాల మీద ఎంపికైన పాలక మండళ్ల ఉనికి నామమాత్రంగా మిగిలిపోతున్నది. దళారుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నాయి. దీంతో రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతరప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇంచుమించు ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశపెట్టిన రైతుబజార్లు సైతం దళారుల పాలైపోయాయనే చెప్పొచ్చు. ధరలు ఎప్పుడు పెరుగుతాయో, ఎప్పుడు తగ్గుతాయో, ఎందుకు అలా జరుగుతుందో చెప్పలేనిపరిస్థితి. వాస్తవంగా గత రెండు, మూడేళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో వరి ధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండుతున్నది. అంచనాలకు మించి దిగుబడులు వస్తున్నాయి. బియ్యం ధరలు తగ్గాలి. కానీ బియ్యం ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం కిలో అరవై రూపాయల వరకు దాటిపోయింది. వాస్తవంగా చూస్తే 2018-23 మధ్య ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఎగుమతిదారుగా భారత్ గుర్తింపు పొందింది. థాయిలాండ్, వియత్నాం, పొరుగునున్న పాకిస్థాన్ లాంటి తదితర దేశాల్లో బియ్యం ధరలు పెరిగాయంటే అర్థం చేసుకోవచ్చు. అందుకుఎన్నో కారణాలున్నాయి. కానీ సమృద్ధిగా పంటల దిగుబడి లభించినా భారతావనిలో ఇతర సరుకులతోసహా బియ్యం ధరలు కూడా ఆకాశాన్ని అంటడం సామాన్యులకు అంతు పట్టడం లేదు. ఉప్పు, పప్పు, బెల్లాలేకాదు సామాన్యులకు అవసరమైన అన్ని సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పండుగల సీజన్ ముమ్మరం అయితే పరిస్థితి ఎలా ఉంటుందోనని అన్ని వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. మొత్తం మీద పెరిగినా, పెరుగుతున్న ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలుకూడా అల్లాడిపోతున్నారు. సమస్యలను ఇలానే నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో పాలకులు భారీ మూల్యం చెల్లించక తప్పదు.

ఎవరిని ప్రశంసిస్తున్నాం అన్నది గొప్ప విషయం కాదు. ఎవర్ని నిందిస్తున్నాం అనేదే బాధాకరమైన విషయం.



విలియం ఆస్లర్

అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.



ఆడమ్ స్మిత్

## ప్రజావాక్కు



### ఒత్తిడి లేని శిక్షణా కార్యక్రమాలు జరగాలి

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానోపాధ్యాయులకు జరుగుతున్న స్కూల్ లీడర్‌షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ శిక్షణా కార్యక్రమాలలో రిసోర్స్‌పర్సన్ అయిన ఒక ప్రధానోపాధ్యాయులు ఒత్తిడికి లోనై గుండె పోటుతో మరణించారు. గతంలోకూడా ఉపాధ్యాయ శిక్షణాకేంద్రాలలో అనేకమంది ఉపాధ్యాయులు మరణించిన విషయం అందరికీ తెలిసిందే. శిక్షణా కార్యక్రమాలకు ఎవరికీ మినహాయింపు లేదు. అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని విద్యాశాఖ అధికారులు హెచ్చరికలు జారీచేయడంతో అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్యాయులు శిక్షణా కార్యక్రమాలకు హాజరై మృతి చెందుతున్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలు తప్పనిసరి చేయరాదు. తమకు ఇష్టమైతేనే ఉపాధ్యాయులు హాజరయ్యేందుకు వీలుగా మార్చాలి. ఉపాధ్యాయులకు ఒత్తిడి లేని శిక్షణా కార్యక్రమాలు జరపాలి. నిర్బంధ శిక్షణ కార్యక్రమాలు రద్దు చేయాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### నివేదికలలో నిజమెంత?

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన నివేదికలలో ఆదాయ అసమానతలు తగ్గాయి అని ఒక రిపోర్టు విడుదల చేసింది. మరి ఆ నివేదిక కరెక్ట్ అనుకుందాం. అట్లా అయితే మహారాష్ట్రలో గడిచిన సంవత్సర కాలంగా రైతు ఆత్మహత్యలు ఎందుకు పెరుగుతున్నాయి. ఇవ్వాళ దేశంలో ప్రతి రైతు అప్పుల ఊబిలో ఎందుకు కూరుకొనిపోతున్నారు? ఇవ్వాళ ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత దేశం రూపొందింది అని ప్రభుత్వాలు మీడియా సంస్థలు ఉదరకొడుతున్న నిజం ఆవ గింజ అంత మందం కూడా లేదు అనేది వాస్తవం.

- భారత అవినాష్, జనగామ

### ప్రతినిధులకు విద్యా అర్హతలు

ప్రజా ప్రతినిధులకు విద్యా అర్హతలు నిర్ణయించాలి. ప్రభుత్వ శాఖల పని తీరుపై పరిశీలించడానికి విద్య అవసరం. రాయడం, మాట్లాడడం కోసం విద్యా అవసరం. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యాఅవసరం ఉంది. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ చైర్మన్‌కు విద్యాఅర్హతలు నిర్ణయించాలి. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

### ఫారెక్స్ నిల్వలు ఆర్థిక స్థిరత్వానికి పునాది

భారతదేశం తన ఆర్థిక ప్రయాణంలో మరో కీలక ఘట్టాన్ని చేరుకుంది. ప్రపంచంలో అత్యధిక విదేశీమారక నిల్వలు కలిగిన నాలుగవ దేశంగా భారత్ అవతరించడం దేశ ఆర్థిక బలాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ఇటీవల ఆర్బీఐ ప్రకటించిన ప్రకారం, భారత ఫారెక్స్ నిల్వలు మళ్లీ 700 బిలియన్ డాలర్లకు చేరువయ్యాయి. ఇది జీవితకాల గరిష్టానికి మరింత దగ్గరగా ఉందని చెప్పవచ్చు. విదేశీ కరెన్సీ ఆస్తుల విలువ పెరగడం, బంగారం ధరల పెరుగుదల, ఎగుమతుల వృద్ధి, విదేశీ పెట్టుబడులు, అంతర్జాతీయ మార్కెట్లలో స్థిరతవంటి అంశాలు ఈ పురోగతికి ప్రధాన కారణాలు. రూపాయి విలువలో స్థిరత్వం, దేశీయ ఆర్థిక వ్యూహాల ప్రభావం కూడా దీనిని బలపరిచాయి. భారీ ఫారెక్స్ నిల్వలు దేశ ఆర్థిక స్థిరతకు పునాది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### తక్షణమే జనాభా పెంచవలసిన పని లేదు

అమెరికా, చైనా వంటి అభివృద్ధి చెందిన, పారిశ్రామిక దేశాల్లో జననాల రేటు, యువత సంఖ్యతగ్గిపోతుంది. గనుక ఆంధ్రప్రదేశ్‌కి ఆ పరిస్థితి రాకూడదనీ, ఎక్కువ మంది పిల్లల్ని కనాలని ముఖ్యమంత్రి చెబుతున్నారు గానీ భవిష్యత్తులో మనకు ఆ అవసరం ఏర్పడదు. అమెరికా దేశ జనాభా 34 కోట్లు యూపీ, బీహార్ రాష్ట్రాల అంత. అమెరికాలో కూడా నేడు నిరుద్యోగం పెరిగి పోతుందనేకదా, విదేశీయుల ప్రవేశంపై ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ ఎన్నో ఆంక్షలు విధిస్తున్నాడు. ఇక చైనా జనాభా 141 కోట్లు. విస్తీర్ణంలో మాత్రం మన దేశం ఆ దేశాలలో సగం కూడా లేదు. స్వాతంత్ర్యం పిమ్మట 40 కోట్ల లోపు వున్న మన దేశ జనాభా నేడు 143 కోట్లకు పెరిగింది.

-తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

### వింత ప్రయోగాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలో, ప్రభుత్వాలు మారిన ప్రతి సందర్భంలో వింత వింత ప్రయోగాలు చేస్తూనే ఉన్నారు. గత ప్రభుత్వం మూడు, నాలుగు, ఐదు తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేశారు. ఇప్పటి ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలలను ప్రవేశపెట్టారు. పదవ తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాలలోమార్పులు తీసుకురావాలనిభావించడం, అసలు పదవ తరగతికు ఏడు పేపర్లు, ఏడు సబ్జెక్టులకు ఎగ్జామినేషన్స్ ఎందుకు చేపడుతున్నారో అర్థం కావడం లేదు. దశాబ్దాలుగా ఆరు పేపర్లు ,ఆరు సబ్జెక్టుల విధానమే ఉన్నది.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# బాధ్యత ఎవరిది? వేలెత్తి చూపేదెవరిని?

**రైల్వే భద్రతకు సంబంధించిన చట్టాలు, నిబంధనలు ఎప్పటికప్పుడు సమీక్షించబడాలి. భద్రతా విషయంలో ఎవరు బాధ్యత వహించాలో స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మన భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. రైల్వే కార్యాచరణ విభాగం నుండి వేరుగా ఒక స్వతంత్ర భద్రతా నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయడం కూడా మంచి ఆలోచన. కొన్నిసార్లు ప్రజలు ప్రమాదకరమైన పనులను కూడా అలవాటుగా చేస్తారు. గేటు తెరిచి ఉన్నప్పుడు చాలా మంది డ్రైవర్లు దూసుకుపోతారు. దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రజల్లో మార్పు రావాలంటే వారికి సరైన అవగాహన కల్పించాలి. ప్రమాదాల వల్ల కలిగే నష్టాల గురించి తెలియజెప్పాలి. ఈ విధంగా సమగ్రమైన చర్యలు తీసుకుంటే, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలను నివారించవచ్చు. కడలూరులో ప్రాణాలు కోల్పోయిన వారిని మనం ఎప్పటికీ మర్చిపోకూడదు.**

డి జె మోహన రావు

తమిళనాడులోని కడలూరు జిల్లాలోని సెమ్మన్‌కుప్పంలో 8 జూలై 2025న రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద పాఠశాల వ్యాన్ ప్యాసింజర్ రైలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు విద్యార్థులు మరణించడం అత్యంత దురదృష్టకరం. ఇది భారతీయ రైల్వే వ్యవస్థలో భద్రతా లోపాలు ఎంత తీవ్రంగా ఉన్నాయో తెలియజేస్తుంది. ఇలాంటి ప్రమాదాలు మన దేశంలో కొత్తేమీ కాదు. గతంలో కూడా రైల్వే క్రాసింగ్‌ల వద్ద పాఠశాల బస్సులు, వ్యాన్‌లు ప్రమాదానికి గురైన ఘటనలు అనేకం ఉన్నాయి. 2014లో మెదక్ జిల్లాలోని మసైపేట్ ప్రమాదంలో పదహారు మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. కడలూరులో ఇది మానవ సహిత క్రాసింగ్ వద్ద జరిగినప్పటికీ ఇలాంటి ప్రమాదాలకు మానవ తప్పిదాలు, నిర్లక్ష్యం ప్రధాన కారణమని స్పష్టమవుతోంది. గణాంకాలు చూస్తే భారతదేశంలో ఎక్కువ రైల్వే ప్రమాదాలు లెవెల్ క్రాసింగ్‌ల వద్దనే జరిగాయని తెలుస్తుంది. ముఖ్యంగా గేట్‌ను పర్యవేక్షించే సిబ్బంది తమ బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించకపోతే ప్రమాదాలు జరుగుతాయి. గేటు వేయాల్సిన సమయంలో నిర్లక్ష్యంగా ఉండటం, నిద్రపోవడం వంటివి ప్రధాన కారణం. పై అధికారులు కూడా తమ సిబ్బంది పనితీరును క్రమం తప్పకుండా పరిశీలించాలి. కొన్నిసార్లు రైల్వే ట్రాక్‌ల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలైన అండర్‌పాస్‌లు లేదా ఓవర్‌బ్రిడ్జ్‌ల నిర్మాణం ఆలస్యం కావడం కూడా ప్రమాదాలకు దారితీస్తుంది. ఇక రోడ్డు వినియోగదారుల విషయానికి వస్తే వారు కూడా రైల్వే నిబంధనలను తప్పకుండా పాటించాలి. కడలూరు ఘటనలో వ్యాన్ డ్రైవర్ తొందరపాటు ప్రదర్శించాడని కొందరు చెబుతున్నారు. పాఠశాల యాజమాన్యాలు తమ విద్యార్థుల రవాణా కోసం ఉపయోగించే వాహనాలు మంచి స్థితిలో ఉన్నాయో లేదో, డ్రైవర్లకు తగిన శిక్షణ ఉందో లేదో నిర్ధారించుకోవాలి. స్థానిక ప్రభుత్వాలు కూడా రైల్వే భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి. భారతీయ రైల్వే తన భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ఇప్పటికీ కొన్ని కీలకమైన లోపాలు ఉన్నాయి. మానవ సహిత క్రాసింగ్‌లు ఎక్కువగా మానవ సిబ్బందిపై ఆధారపడటం వల్ల వారి అలసట, ఏమరుపాటు, శిక్షణ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. చాలా లెవెల్ క్రాసింగ్‌లలో ఇంకా చేతితో పనిచేసే గేట్లు ఉండటం మానవ తప్పిదాలకు ఆస్కారం ఎక్కువ. అన్ని మానవ సహిత గేట్లకు సిగ్నలింగ్ వ్యవస్థతో అనుసంధానం లేకపోవడం కూడా ఒక పెద్ద లోపం. కడలూరులో జరిగిన ప్రమాదంలో ఇదే జరిగింది. గేట్‌కీపర్ల పనితీరును సరిగ్గా పర్యవేక్షించే వ్యవస్థ లేకపోవడం, సరైన కమ్యూనికేషన్ లేకపోవడం (కొన్నిసార్లు భాషా సమస్యల వల్ల), ఆధునిక భద్రతా సాంకేతికతలను పూర్తిగా ఉపయోగించకపోవడం వంటి కారణాల వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి విషా



దాలు జరగకుండా ఉండాలంటే రైల్వే శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దేశవ్యాప్తంగా ఉన్న మానవ సహిత లెవెల్ క్రాసింగ్‌లన్నింటినీ తక్షణమే తనిఖీ చేయాలి. అక్కడ ఉన్న గేట్లు, సిగ్నలింగ్ వ్యవస్థలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చూడాలి. వీలైనంత త్వరగా అన్ని లెవెల్ క్రాసింగ్‌లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. గేట్ కీపర్లకు, ఇతర సిబ్బందికి భద్రతా నియమాలపై మళ్లీ శిక్షణ ఇవ్వాలి. స్థానిక ప్రభుత్వాలతో కలిసి పెండింగ్‌లో ఉన్న అండర్‌పాస్‌లు, ఓవర్‌బ్రిడ్జ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి. పాఠశాల వాహనాలను కూడా తప్పనిసరిగా తనిఖీ చేయాలి. మధ్యకాలికంగా అన్ని మానవ సహిత లెవెల్ క్రాసింగ్‌లను సిగ్నలింగ్ వ్యవస్థతో అనుసంధానం చేయాలి. ఎక్కువప్రమాదం ఉన్న చోట్ల ఓవర్‌బ్రిడ్జ్‌లు లేదా అండర్‌బ్రిడ్జ్‌లు నిర్మించాలి. ఆధునాతన హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. రిమోట్ మానిటరింగ్ ద్వారా లెవెల్ క్రాసింగ్‌లను పర్యవేక్షించాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలుతీసుకోవాలి. దీర్ఘకాలికంగా, ప్రధాన మార్గాల్లో అన్ని లెవెల్ క్రాసింగ్‌లను పూర్తిగా తొలగించాలి. భద్రతా సాంకేతికతను నిరంతరం అభివృద్ధి చేయాలి. రైల్వేలో భద్రతా సంస్కృతిని పెంపొందించాలి. ప్రజలకు కూడా రైల్వే భద్రతపై నిరంతరం అవగాహన కల్పిస్తూ ఉండాలి. లెవెల్ క్రాసింగ్ ప్రమాదాలను తగ్గించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలి. కవాచ్ వంటి స్వదేశీ సాంకేతికతను దేశవ్యాప్తంగా విస్తరించాలి. కృత్రిమ మేధస్సును ఉపయోగించి ప్రమాదాలను ముందుగానే గుర్తించాలి. డ్రోన్‌ల నిఘా ఏర్పాటు చేయాలి. అధునాతన సెన్సార్ల ద్వారా పట్టాలపై అడ్డంకులను గుర్తించాలి. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నిబంధనలు ఉల్లంఘించే వారిని గుర్తించవచ్చు. అయితే ఈ సాంకేతికతలను ఉపయోగించడానికి ఎక్కువ పెట్టుబడి పెట్టాలి. వాటిని నిర్వహించడానికి శిక్షణ పొందిన సిబ్బంది ఉండాలి. భద్రతా వ్యవస్థలు ఎంత బాగున్నా మానవ తప్పిదాలు జరిగే అవకాశం ఉంటుంది. డ్రైవర్లు గేట్లు ఎందుకు వేయరు? గేట్ కీపర్లు ఎందుకు నిద్రపోతారు? అనే విషయాలను అర్థం చేసుకోవాలి. ప్రజల్లో భద్రతా నియమాల పట్ల అవగాహన పెంచాలి. సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావచ్చు. రైల్వే భద్రతకు సంబంధించిన చట్టాలు, నిబంధనలు ఎప్పటికప్పుడు సమీక్షించబడాలి. భద్రతా విషయంలో ఎవరు బాధ్యత వహించాలో స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మన భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. రైల్వే కార్యాచరణ విభాగం నుండి వేరుగా ఒక స్వతంత్ర భద్రతా నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయడం కూడా మంచి ఆలోచన. కొన్నిసార్లు ప్రజలు ప్రమాదకరమైన పనులను కూడా అలవాటుగా చేస్తారు. గేటు తెరిచి ఉన్నప్పుడు చాలా మంది డ్రైవర్లు దూసుకుపోతారు. దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రజల్లో మార్పు రావాలంటే వారికి సరైన అవగాహన కల్పించాలి. ప్రమాదాల వల్ల కలిగే నష్టాల గురించి తెలియజెప్పాలి. ఈ విధంగా సమగ్రమైన చర్యలు తీసుకుంటే, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలను నివారించవచ్చు. కడలూరులో ప్రాణాలు కోల్పోయిన వారిని మనం ఎప్పటికీ మర్చిపోకూడదు. ●

# ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం..బాధ్యతతో మెలగుదాం!

డాక్టర్. వై. సంజీవ కుమార్

ప్రపంచంలోనే అత్యున్నతమైన నగరాలలో హైదరాబాద్ మహానగరం ఒకటి. కోటికిపైగా నివసిస్తున్న ప్రజలు, మరి అలాంటి మేటి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ముఖ్యంగా కూడళ్లలో ట్రాఫిక్ జామ్‌లు ఎక్కువగా ఉంటున్నాయి. రోడ్లు ఇరుకుగా ఉండటం, ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకోవడం, సిగ్నల్స్ సరిగ్గా పనిచేయకపోవడం వంటి కారణాలు అందులో వాహనదారులు నియమనిబంధనలు పాటించకపోవడం. చాలా ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి దుకాణాలు లేదా ఇతర నిర్మాణాలు చేపట్టడం, తోపుడుబండ్లు రోడ్లపైననే నిలపడం వల్ల పాదచారులు రోడ్లపై నడవాల్సివస్తుంది. వాహనాలు రోడ్ల మధ్యలో ఎదురెదురుగా నడిపిస్తున్నారు. విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. మరికొన్ని వాహనాలకు రద్దీగా ఉండే ప్రాంత్రాలలో రోడ్ల పక్కనే నిలిపివేస్తున్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకుంటున్నాము, కొత్త మార్గాలను అన్వేషిస్తున్నామని చెప్తూనే ఉన్నారు. అమలు ఎప్పుడు అనేది భేతాళుని ప్రశ్నల మిగిలిపోయింది. ట్రాఫిక్ అధికారులు ప్రజల ఆరోగ్యం మీద దృష్టి పెట్టి హెల్మెంట్ లేనివాళ్లకు చలాన్లు విధిస్తున్నారు. మరి ట్రాఫిక్ నియంత్రణకు ఎంత వరకు చర్యలు తీసుకుంటున్నారు అనేది ప్రత్యేక్షంగా చూస్తున్న వాళ్ళకే అర్థం అవుతుంది. ప్రజల నుంచి పన్నులు వసులు చేయడంఎంత ముఖ్యమో, ప్రజలకు అందించాల్సిన విధులు కూడా అంతే అవసరం. వాహనదారులు ఎవ్వరివాళ్ళే ఒకటే పెనాలిటీ కదా, ఎవ్వరు చూడడం లేదు కదా అనే నిర్లక్ష్య ధోరణి ఎన్నో అవాంతరాలకు దారి తీస్తుంది. పెనాలిటీ కట్టే వాళ్ళు ఎదో ఒక రూపంలో ఇతరుల నుంచే వసూలు చేస్తారు. అంటే వాళ్ళుచేసే తప్పులకు ఇతరులకు భారం అవుతుంది అనే ఆలోచన చేయకపోవడం శోచనీయం. అధికారులు ఫొటోస్ తీయడం జరిమానాలు విధించడం, వేసిన జరిమానాలు వసూలు చేయడమే కాకుండా, పది జరిమానాలు ఉన్న వాహనాలను సీజ్ చేయగలిగితే వాహనదారులలో మార్పు వస్తుంది. కేవలం డబ్బే ప్రదానం కాదు, ప్రాణమే ముఖ్యం అనేది ప్రతి ఒక్కరు గుర్తెరగాలి. చిన్నారులను



వాహనాలలో పాఠశాలలు తీసుకెళ్లే తల్లిదండ్రులు ట్రాఫిక్ నియామలకు తగ్గట్టు ప్రవర్తించకపోవడం ఆ చిన్నారులకు పెద్దవాళ్లు చేసే చర్యలు సరైనవే అనే ఆలోచనలతో పెరుగుతారు. వాళ్లు అలానే ట్రాఫిక్ నియమాలు పాటించకుండా ఉంటారు. ఈ చిన్న విషయాన్ని తల్లిదండ్రులు ఆలోచించకపోవడం పిల్లల్లకు పెనుశాపంగా మారుతుంది. వాళ్ల నియంత్రణ కోల్పోయి ప్రయాణం చేస్తారు. అనుకోని ప్రమాదాలు జరిగితే బాధపడటం తప్ప ఇంకా ఏమి మిగలదు. రోడ్లపైన ఉండే జీబ్రా లైన్స్ గురించి కూడా చాలా మందికి అవగాహన లేకపోవడం అనేది ఆశ్చర్యకరమైన విషయాలే. ఉన్నతమైన చదువులు చదివినవాళ్లు, ఉన్నతమైన ఉద్యోగాలుచేస్తున్న వాళ్లు సైతం జీబ్రా లైన్స్ మీద వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులు బస్సు స్టాండ్ వద్ద ఆగకుండా రోడ్ల మధ్యలో నిలిపివేయడం వెనక ఉండే వాహనాలకు ఎంత తీవ్రమైన ఇబ్బంది అనేది గ్రహించకపోవడం కూడా ఆశ్చర్యకరమే అవుతుంది. ప్రజలు బస్సుస్టాండ్‌లో నిలువకుండా రోడ్ల మధ్యలో వచ్చి నిలబడం ఏకాల్సిన బస్సులు రోడ్ల మధ్యలో నిలువడం ఎందరికో ఇబ్బంది అని తెలిసినా కూడా అలానే ప్రవర్తించడం, ఫ్రీ లెఫ్ట్ వద్ద వాహనదారులు నిబంధనలు పాటించకపోవడం, ఎవ్వరికి వాళ్లు విపరీత ధోరణిలో వెళ్లడం ఆందోళన కలిగించే విషయమే. ట్రాఫిక్ అవగాహనా లేకుండా వాహనాలు నడపడం వలన ఇతర దేశాలలో, ఇతర రాష్ట్రాలలో హైదరాబాద్ నగరం మీద దురభిప్రాయం ఏర్పడే అవకాశం ఉంటుంది. తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు పాటించకపోవడం అందరి నిర్లక్ష్య ధోరణికి అద్దంపడుతుంది. ప్రజలైనా, ప్రభుత్వమైనా వ్యాపార దృక్పథంతోకాకుండా సామజిక దృక్పథంతో ఆలోచిస్తే అనేక రకాల సమస్యలు రాకుండా నివారించే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ నగర రోడ్ల అన్నిటికి ఒకవైపు ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కలిపించి, మరోవైపు చిరువ్యాపారుల తోపుడుబండ్లకు అవకాశం ఇస్తే చాలావరకు ట్రాఫిక్ సమస్యలు నివారణ అవుతాయి. అన్ని ప్రధాన జంక్షన్లలో ట్రాఫిక్ సిబ్బందిని అధికంగా నియమించి నిరంతరం ట్రాఫిక్ పర్యవేక్షణ జరిపితే కొంత వరకు ప్రజలలో మార్పు తీసుకరావడానికి అవకాశం ఉంటుంది. ట్రాఫిక్ నియమాల గురించి చిన్నతరగతి నుంచి కాలేజీ చదువుతున్న వారి అందరికి నిరంతరం ట్రాఫిక్ సమస్యలపట్ల అవగాహనాకలిపిస్తే వాళ్లలో బాధ్యతను పెంపొందించే అవకా శం ఉంటుంది. చిన్న ఆలోచన పెను మార్పులకు దారితీ స్తుంది. ట్రాఫిక్ నియంత్రణ ఎవ్వరికి వాళ్ల తీసుకునే చిన్న మార్పు. ●

# ఎరువుల కొరతకు కారకులెవరు?

డాక్టర్ మోటె చిరంజీవి

రాష్ట్రంలో ఎరువుల కష్టాలు మళ్లీ మొదలయ్యా యి. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించినటువంటి రైతుల కష్టాలు స్వరాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ మొదలయ్యాయని చెప్పకనే చెప్పవచ్చు. యూరియా కోసం రైతులు బారులు తీరుతున్న పరిస్థితి రాష్ట్రంలో రానే వచ్చింది. సరిపడినంత యూరియా లేదని ఒక్కొక్కరికి కేవలం రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు అధికారులు. రైతులు చేసేది ఏమీ లేక ప్రైవేటు డీలర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపరించింది. రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న ఎరువుల్లో కేంద్రం భారీగా కోత పెట్టింది. కాంగ్రెస్ సర్కారు ఏడాదిలోనే రైతులకు మళ్లీ ఎరువుల కరువు తెచ్చింది. సరఫరాపై చేతులెత్తేయడంతో యూరియా కోసం క్యూలో చెప్పులు, కుస్తీలు మొదటికొచ్చాయి. ఎంత తక్కువ ఎరువులు వాడితే అంత ప్రోత్సాహకాలు ఇస్తామంటూ స్పష్టం చేసింది. ఉమ్మడి పాలనలో ఎరువుల కోసం రైతులు పడ్డ గోసకు గత ప్రభుత్వం చరమగీతం పాడింది. సాగు రెట్టింపైనా, ఎరువుల వినియోగం రెండింతలైనా ఎక్కడా కొరత లేకుండా చూసుకున్నది. సీజన్‌కు ముందే ఎరువులు తెప్పించి జిల్లా కేంద్రాల్లో నిల్వ చేయించి వానలు కురియగానే రైతులకు అందించింది. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని భారీగా తగ్గించింది. నత్రజని, భాస్వరం, పొటాషియం, సల్ఫర్‌లకు ఇప్పుడు ఇస్తున్న సబ్సిడీకి భారీగా కోతలు పెట్టింది. 2023-2024 లో సబ్సిడీని తగ్గించడంతో పాటు 2023 జనవరి నుంచి ఏప్రిల్ కాలానికి సబ్సిడీని సైతం సవరించింది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా ఎరువుల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు, ఇంధన ధరలు గణనీయంగా తగ్గడమే సబ్సిడీ కోతకు కారణమని పేర్కొంది. గత ఏడాది యూరియా ధర టన్నుకు 627 డాలర్లు ఉంటే ప్రస్తుతం 330 డాలర్లుగా ఉంది. అదే విధంగా డిఏపి గత ఏడాది 925 డాలర్లు కాగా, ఈ సంవత్సరం 540 డాలర్లకు తగ్గింది. నిరుడు కంటే ఈ ఏడు 42శాతం మేరా తగ్గిందని చెప్పవచ్చు. డీఏపీ ధర నిరుడు టన్నుకు 1030 డాలర్లకు పెరిగింది. పాస్ఫరిక్ యాసిడ్, అమోనియా ధరలు ఏడాది వ్యవధిలో 35 శాతం తగ్గాయి. గత ఆర్థిక సంవత్స రంతో పోలిస్తే ఈ ఏడాది ఎరువులపై ఇచ్చే సబ్సిడీ నిధుల్లో కేంద్రం 22.25శాతం కోత విధించింది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రాలకు ఎరువుల కోటాను కుదించిన కేంద్రం రసాయనాల వాడకం తగ్గించాలంటూ ఆదేశాలు ఇచ్చింది. అందుకే అటు కేంద్రం, ఇటు రాష్ట్రం రైతులను మోసం చేస్తుందని చెప్పొచ్చు. గత యాసంగి పంట సీజన్‌కు నత్రజని, భాస్వరం, పొటాష్, సల్ఫర్ వంటి ఎరువులకు అక్టోబర్ 1, 2022 నుండి మార్చి 31, 2023 వరకు సబ్సిడీ కింద రూ. 51,875 కోట్లను కేటాయిస్తే, ఈసారి రూ. 22,303 కోట్లు కేటాయించింది. అనగా 57 కోత విధించింది. ఒకవైపు అంతర్జాతీయంగా ఎరువుల ధరలు



తగ్గుతున్నప్పటికీ ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దాచిపెడుతున్నది. రైతుల్లో 95శాతం చిన్న, సన్నకారు రైతులే ఉంటారు. వీరిపై ఎరువుల భారం పడకుండా చూసేందుకు ప్రభుత్వాలు ఎరువులను సబ్సిడీపై అందించాలి. కొన్ని ఏళ్లుగా దేశంలో సాగుభూమి విస్తీర్ణం పెరగడంతో వాణిజ్య పంటల సాగు కూడా పెరిగింది. తద్వారా రసాయన ఎరువుల వాడుకం కూడా పెరిగింది. సేంద్రీయ సాగును ప్రోత్సహించే పీఎం ప్రణామ్ పథకాన్ని తీసుకువచ్చి ఇందులో యాసంగి సీజన్‌కు 57శాతం కోత విధించడం మూలాన రైతులు ఇబ్బంది పడుతున్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఎరువులపై మొత్తంగా సబ్సిడీ రూ. 2.54 లక్షల కోట్లు ఉండగా, ఆర్థిక సంవత్సరం రూ. 1.75 లక్షల కోట్లకు తగ్గించినట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో తెలిపారు. కేంద్రప్రభుత్వం ఇప్పుడు కూడా సబ్సిడీని భారీగా తగ్గించింది. ఈ పథకం అమలు ద్వారాక్రమంగా ఎరువుల పంపిణీకి కోత పెట్టేందుకు ప్రోత్సాహిస్తుందనే ఆరోపణలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పరోక్షంగా సంకేతాలు ఇచ్చి ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సబ్సిడీ మొత్తాన్ని ఇతర అవసరాల కోసం కేటాయిస్తామని ఆశ చూపింది. ఎక్కువ రాష్ట్రాలతో పోల్చినప్పుడు తెలంగాణలో భూగర్భ జలాలు పెరగడంతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు కెసిఆర్ ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ చర్యలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం, పంటల ఉత్పత్తి బాగా పెరిగింది. గ్రామాల్లో ఎక్కడ చూసినా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ముందు, ఎరువుల షాపుల ముందు క్యూలైన్లు దర్శనమిస్తున్నాయి. ఎరువుల అవసరాలకు సంబంధించిన అంచనాలకు, వాస్తవ పంపిణీకి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తున్నది. ఈ సీజన్‌లో అన్ని ఎరువులు కలిపి సుమారు 23లక్షల టన్నులు అవసరమని ప్రభుత్వం అంచనా వేసింది. 2025 ఏప్రిల్‌నుంచి జూలై వరకు అన్ని ఎరువులు కలిపి 16.52 లక్షల టన్నుల మేర కంపెనీలు సరఫరా చేయాలి. ప్రస్తుతానికి 7.8లక్షల టన్నుల ఎరువులను మాత్రమే సరఫరా చేసిన కంపెనీలు 8.72 లక్షల టన్నులకు కోతపెట్టాయి. యూరియా కొరత రాకుండా గత ప్రభుత్వం రాష్ట్రంలో బఫర్‌స్టాక్‌ను 2 లక్షల టన్నుల నుంచి 5 లక్షల టన్నులకు పెంచి, ఆ మేరకు నిల్వ ఉండేలాచర్యలు తీసుకున్నది. అయితే, ప్రస్తుత ప్రభుత్వం బఫర్‌స్టాక్‌ను మూడు లక్షల టన్నులకు తగ్గించినట్టు సమాచారం. అందుకే గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుతో పంట విస్తీర్ణం ఎప్పుడూ లేని విధంగా గణనీయంగా పెరిగింది. అలాగే రాష్ట్రములో ఇప్పుడున్న ప్రభుత్వం వ్యవసాయ విస్తీర్ణం పెరిగింది అని చెప్పుతున్నప్పటికీ అందులో వాస్తవం లేదు. ప్రస్తుత ప్రభుత్వం ముందస్తుగా మేలుకోలేదు. ముందుగానే ఎరువుల గురించి ఆలోచిస్తే రైతులకు ఈ ఇబ్బంది వచ్చేది కాదు. ఏది ఏమైనాప్పటికీ కూడా లైన్లో నిలబడటం గాని, చెప్పులుపెట్టి ఎరువుల కోసం ఎదురు చూడటం గత ప్రభుత్వ హాయంలో చూడలేదు. కానీ ఇప్పుడు రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడున్న ప్రభుత్వ హాయంలో బారులు తీరడం జరుగుతుంది. అందుకు అనుకూలంగా ఎరువుల వినియోగం కూడా పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉండదు. అంతర్జాతీయ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో ఎరువుల ధరలు పెరుగుతున్నప్పటికీ ఆ భారాన్ని రైతులపై మోపట్లేదని, ఎరువుల ధరలు ఎంత మాత్రం పెంచట్లేదని మొసలి కన్నీరు కారుస్తుంది కేంద్రప్రభుత్వం. ఈఫలితంగా ఎరువుల ధరలు తగ్గడంతో రైతులకు చేరాల్సిన ఆర్థిక ప్రయోజనం కేంద్ర ఖజానాకు మళ్లుతున్నట్టువిశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ●

# ఆర్సీబీ అతివల్లే 'చిన్నస్వామి' తొక్కిసలాట



## కర్ణాటక హైకోర్టుకు సర్కారు నివేదిక

**బెంగళూరు, జూలై 17:** బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన విజయోత్సవ సభకు పోలీసుల అనుమతి తీసుకోకుండానే ప్రజలను ఆర్సీబీ ఆహ్వానించినట్లు కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనపై హైకోర్టుకు కర్ణాటక ప్రభుత్వం నివేదిక సమర్పించింది. 2009 నాటి నగర ఉత్తర్వుల ప్రకారం, పబ్లిక్ ఈవెంట్స్‌కు ముందుగా పోలీసుల నుంచి అధికారిక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఆర్సీబీ కేవలం పోలీసులకు సమాచారం మాత్రమే ఇచ్చింది. అనుమతి కోరలేదు. అందుకే పోలీసులు అనుమతి నిరాకరించారు. అయితే పోలీసులను సంప్రదించకుండానే ఆర్సీబీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో విక్టరీ పరేడ్ గురించి పలుమార్లు పోస్టు పెట్టింది. జూన్ 4న ఉదయం 7:01 గంటలకు తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఆ తర్వాత ఉదయం 8 గంటలకు మళ్లీ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. అదేరోజు 8:55 గంటలకు, విరాట్ కోహ్లీ వీడియో సందేశం ద్వారా బెంగళూరు వాసులను వేడుకలకు ఆహ్వానించారు. 3:14 గంటలకు చివరి పోస్టులో విజయోత్సవ ర్యాలీ విధానసౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం దాకా సాగుతుందని పేర్కొన్నారు. ఇందులోనే ఆర్సీబీలో ఉచిత పాస్‌లు లిమిటెడ్ ఎంట్రీలో అందుబాటులో ఉంటాయని పేర్కొంది.

అంతకు ముందు పోస్టులు ఆధారంగా చూస్తే ఈవెంట్‌కు అందరికీ ఉచితం విషయం అర్థమవుతోందని హైకోర్టుకు సమర్పించిన నివేదికలో కర్ణాటక సర్కార్ వెల్లడించింది. ఆర్సీబీ చేసిన ఆ పోస్ట్‌లకు విపతరీతమైన స్పందన లభించిందని నివేదికలో పేర్కొంది. మొదటి పోస్టుకు 16 లక్షలు, రెండవ పోస్టుకు 4.26లక్షలు, మూడవ పోస్టుకు 7.6 లక్షలు, నాలుగోవ పోస్ట్‌కు 17 లక్షల వ్యూస్ వచ్చాయి. అంచనాలకు మించి భారీ సంఖ్యలో ప్రజలు వచ్చారు. జూన్ 4న మధ్యాహ్నం 3:14 గంటలకు రద్దీ ఎక్కువగా ఉంది. అదే సమయంలో నిర్వాహకులు అకస్మాత్తుగా పాసులు అవసరమని ప్రకటించారు. దీంతో అప్పటికే అక్కడికి చేరుకున్నవారు గందరగోళానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో వేడుక నిర్వాహకులు గేట్లుతెరిచే క్రమంలో తొక్కిసలాట జరిగింది. ఆర్సీబీ, ఈవెంట్ నిర్వహణ సంస్థ డీఎన్ఏ, కర్ణాటక క్రికెట్ ఆసోషియేషన్ మధ్య సరైన సమన్వయం లేకపోవడమే ప్రధాన కారణం అని నివేదికలో పేర్కొంది. ఈ ఘటన తర్వాత కర్ణాటక ప్రభుత్వం జూన్ 5న ఉన్నతాధికారులను సస్పెండ్ చేసింది. దీనిపై దర్యాప్తు చేసేందుకు రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. తొక్కిసలాటలో 11 మంది మృతి చెందారు.



# బిజెపి పక్షపాతి ఎన్నికల సంఘం: -రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,జూలై 17:** కేంద్ర ఎన్నికల సంఘంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఎన్నికల సంఘం బిజెపికి పక్షపాతంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. బీహార్‌లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరిట ఓట్లను తొలగిస్తున్నట్లు ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం స్వతంత్రతపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇసి ఎలక్షన్ కమిషన్‌లా కాకుండా పూర్తిగా బిజెపి ఎలక్షన్ చోరీబ్రాంచ్‌గా మారిపోయిందని విమర్శించారు. అజిత్ అంజుమ్ అనే యూట్యూబర్ బీహార్ ఓటర్ జాబితాపై నిర్వహిస్తున్న సిరీస్‌ను పోస్ట్‌చేశారు. ఓటర్లకు సంబంధించిన వివరాలు తెలుసుకోకుండానే సంతకం చేసి జాబితా నుంచి తొలగిస్తున్న అధికారుల దృశ్యాలను అందులో షేర్ చేశారు. కాగా కేవలం 6.85శాతం ఓటర్లు మాత్రమే ఎన్యూమరేషన్ పత్రాలను నింపేవారు మిగిలి ఉన్నారని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేసి, ఎన్యూమరేషన్ పత్రాలను ఎన్నికల సంఘానికి సమర్పించేందుకు ఇంకా 9 రోజుల సమయం ఉందని చెప్పింది. బీహార్‌లోని మొత్తం 7.89 కోట్ల మంది ఓటర్లలో 6.99 కోట్లకు పైగా ఓటర్లు పత్రాలను సమర్పించినట్లు వెల్లడించింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ 9 రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో ఈ ప్రకటన విడుదలచేసింది. ఇప్పటి వరకు 88.65 శాతం ఓటర్ల వివరాలను సేకరించినట్లు చెప్పింది. వీరితోపాటు మొత్తం ఓటర్లలో 1.59 శాతం మంది ఓటర్లు మృతిచెందగా, 2.2 శాతం మంది రాష్ట్రం నుంచి శాశ్వతంగా వెళ్లిపోయినట్లుగాగుర్తించింది. మరో 0.73 శాతం మందికి ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉన్నట్లు ఇసి తెలిపింది. ముసాయిదా ఓటర్ జాబితాను 2025 ఆగస్టు 1న ప్రకటిస్తామని వెల్లడించింది. ఈ ప్రక్రియలో పాల్గొన్న ఓటర్లకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ధన్యావాదాలు తెలిపారు.




## భారత్ దౌత్యంవల్లనే నిమిష మరణశిక్ష వాయిదా

**న్యూఢిల్లీ,జూలై 17:** కేరళకు చెందిన నర్సు నిమిష ప్రియకు జులై 16న యెమన్‌లో విధించాల్సిన మరణశిక్ష వాయిదా పడిందని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. తాము నిరంతరం జరుపుతున్న దౌత్యం వల్లే ఇది సాధ్యమైందని ఎంఇఎ తెలిపింది. నిమిష ప్రియ కుటుంబానికి, యెమన్‌కు చెందిన బాధిత కుటుంబానికి మధ్య పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు జరుపుతున్న చర్చల వల్లే మరణశిక్షను వాయిదా వేశారని పేర్కొంది. ఇది సున్నితమైన అంశమని, నిమిష ప్రియ కుటుంబానికి భారత ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉందని, చేయూతను అందిస్తోందని విదేశాంగశాఖ వెల్లడించింది. న్యాయవాదిద్వారా న్యాయ సహాయాన్ని అందించడంతో పాటు అక్కడి అధికార యంత్రాంగంతో, నిమిష ప్రియ కుటుంబీకులతో భారత రాయబార కార్యాలయ సిబ్బంది నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు తెలిపింది. ఈఅంశంపై యెమన్‌కు సన్నిహితంగా ఉండే కొన్ని మిత్రదేశాలతోనూ సమన్వయం చేసుకుంటున్నట్లు భారత విదేశాంగ శాఖ పేర్కొంది.

# అమెరికా పౌరసత్వం ఉన్న చిన్నారికి భారత్‌లో దత్తత హక్కులు ఇవ్వలేం



## పిటిషన్ తిరస్కరించిన బాంబే హైకోర్టు

**ముంబయి,జూలై 17:** అమెరికా జాతీయులైన చిన్నారిని దత్తత తీసుకునే ప్రాథమిక హక్కు భారతీయులకు లేదని బొంబాయి హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. సంరక్షణ, భద్రత అంశాలు లేదా చట్టపరమైన వివాదం లేని సమయంలో బంధువులైనా సరే దత్తతకు అవకాశం లేదని తెలిపింది. జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, భద్రత) చట్టం, దత్తత నిబంధనల ప్రకారం ప్రస్తుత కేసులోని చిన్నారి వీటి పరిధిలోకి రాదని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ రేవతి మొహితే దేరే, జస్టిస్ నీలా గోఖలేతో కూడిన ద్విసభ్య ధర్మాసనం తీర్పును ఇచ్చింది. జన్మతః అమెరికా పౌరుడైన తమ బంధువుల చిన్నారిని దత్తత తీసుకునేందుకు అనుమతించాలంటూ భారతీయ జంట దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. విదేశీ పౌరసత్వం కలిగిన చిన్నారిని బంధువులైనా సరే దత్తత తీసుకోవడానికి జువెనైల్ జస్టిస్ చట్టంలో లేదా దత్తత విధానంలో ఎలాంటి నిబంధన లేదు. ఆ చిన్నారికి సంరక్షణ అవసరమని భావించినప్పుడు తప్పితే దత్తతకు అవకాశం ఉండదు అని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే దత్తతకు అనుమతి ఇచ్చేందుకు తన అసాధారణ అధికార పరిధిని వాడేందుకు కూడా ధర్మాసనం నిరాకరించింది. అమెరికన్ జాతీయులైన చిన్నారిని దత్తత తీసుకోవడానికి పిటిషనర్లకు ప్రాథమిక హక్కు లేదని తేల్చి చెప్పింది.

**అక్కడ దత్తత తీసుకున్నాకే ఇక్కడికి**

ఈ కేసుకు సంబంధించిన చిన్నారి 2019లో అమెరికాలో జన్మించింది. పిటిషన్ దాఖలు చేసిన జంట నెలల సమయంలోనే చిన్నారిని భారత్‌కు తీసుకువచ్చారు. అప్పటి నుంచి చిన్నారి వారితోనే నివసిస్తుండగా, తాజాగా అతడిని దత్తత తీసుకునేందుకు ప్రయత్నాలు చేపట్టింది. అయితే, అమెరికన్ చట్టాలు, నిబంధనల ప్రకారం అక్కడి జాతీయులైన చిన్నారిని దత్తత తీసుకోవడానికి అవసరమైన ప్రక్రియను పిటిషనర్ జంట పూర్తి చేయాల్సి ఉంటుందని ధర్మాసనం తెలిపింది. అక్కడ దత్తత పూర్తయ్యాకే ఆ విదేశీ బిడ్డను దేశానికి తీసుకురావడానికి కావాల్సిన ప్రక్రియను చేపట్టాలని హైకోర్టు పేర్కొంది. అమెరికా జాతీయుడైన చిన్నారిని దత్తత తీసుకునేందుకు సరైన నిబంధనలు లేని కారణంతో పిటిషనర్ జంట పేరును చేర్చేందుకు సెంట్రల్ అడాప్షన్ రీసోర్స్ ఏజెన్సీ నిరాకరించింది. చిన్నారికి సంరక్షణ, భద్రత లేదా చట్టంతో వివాదం నడుస్తున్న సమయంలోనే దత్తత తీసుకునేందుకు జువైనల్ చట్టం అనుమతి ఇస్తుందని తెలిపింది. ఈ క్రమంలోనే అమెరికా చట్టాల ప్రకారం చిన్నారిని అక్కడ దత్తత తీసుకోకుండా భారత్‌లో దత్తత తీసుకునేందుకు అనుమతి ఇవ్వలేమని హైకోర్టుకు చెప్పింది. దీంతో దత్తతకు అనుమతించడానికి తాము సుముఖంగా లేమని పేర్కొంటూ బొంబాయి హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది.

# షాపింగ్‌మాల్‌లో అగ్నిప్రమాదం

## 61 మంది మృతి

**బాగ్దాద్, జూలై 17:** ఇరాక్‌లోని షాపింగ్‌మాల్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. దీంతో ఆ దుర్ఘటనలో 61మంది ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన వారిలో మహిళలు, చిన్నారులే ఎక్కువమంది ఉన్నారు. కుట్ నగరంలో బుధవారం రాత్రి ఈ ఘటన జరిగింది. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, కట్ నగరంలో బుధవారం రాత్రి నూతనంగా ప్రారంభమైన ఐదంతస్థులు భవనంలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో చాలా మంది ఊపిరాడక మరణించారు. వారిలో 14మంది మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయి. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. భవనంలో చిక్కుకున్న 45 మందిని అధికారులు కాపాడగలిగారు. మరికొందరి ఆచూకీ లభించడం లేదు. 48 గంటల్లో ప్రాథమిక దర్యాప్తు వివరాలు వెల్లడిస్తామని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. ఈ ఘటన నేపథ్యంలో ఆభవనం, షాపింగ్ మాల్ యజమానులపై పలు కేసులు నమోదయ్యాయి. భవనం నిర్మాణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ఇరాక్‌లో తరచూ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి. మరోవైపు అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశానికివెళ్లి దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఇరాక్ ప్రధానమంత్రి మహ్మద్ షియా అల్‌సుడానీ తెలిపారు. ఇదిలా ఉండగా, దేశవ్యాప్తంగా మూడు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించినట్లు ప్రావిన్ గవర్నర్ వెల్లడించారు. అగ్నిప్రమాదానికి గల కారణం గురించి విచారణ జరుగుతోందని తెలిపారు. ఈ దుర్ఘటనకు బాధ్యులైనవారిపై కఠినంగాచర్యలు తీసుకుంటామని గవర్నర్ స్పష్టం చేశారు. అయితే ఈ షాపింగ్ మాల్‌ను కేవలం ఒక వారం క్రితమే ప్రారంభించారు. దీనిలో రెస్టారెంట్, సూపర్ మార్కెట్‌లు కూడా ఉన్నాయి. సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చిన దృశ్యాల్లో మాల్‌లో చాలాభాగం మంటల్లో చిక్కుకుపోయినట్లుకనిపించింది. భవననిర్మాణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసు కోకపోవడం వల్ల ఇరాక్‌లో తరచూ అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని పలువురు అంటున్నారు. 2021 జులైలో ఇరాక్ నగరం సిరియాలోని ఆస్పత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో 60 నుంచి 92 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు.

# అలస్కాలో 7.3 తీవ్రతతో భూకంపం సునామీ హెచ్చరికలు

**వాషింగ్టన్, జూలై 17:** అమెరికాలోని అలస్కా తీరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.3 తీవ్రతగా దీన్నిగుర్తించారు. దీంతో యుఎస్ జియోలాజికల్ సర్వే సునామీ హెచ్చరికలు చేసింది. అయితే ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టానికి సంబంధించిన వివరాలు వెల్లడి కాలేదు. ముందస్తు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని అధికారులు సూచనలు జారీ చేశారు. అక్కడి కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.37 గంటలకు ఇది చోటుచేసుకుంది. 20 కి.మీ. దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. స్యాండ్ పాయింట్ సిటీకి 87 కి.మీ. దూరంలో దీని ఎపిసెంటర్ ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. దక్షిణ అలస్కా, అలస్కా పెనిన్సులా ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. గంట తర్వాత హెచ్చరికలు విరమించుకున్నారు. భూకంపాలు తరుచుగా వచ్చే పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ ప్రాంతంలో అలస్కా ఉంది. 1964లో ఈ ప్రాంతంలో 9.2 తీవ్రతతో భూకంపం వచ్చింది. దీంతో 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

# 125 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్



## బీహార్ సిఎం నితీష్‌కుమార్ ఎన్నికల వరాలు

**పాట్నా,జూలై 17:** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ గురువారం రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులకు 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ప్రకటించారు. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున నితీష్‌కుమార్ ఒక్కొక్కటిగా ఎన్నికల వరాలు ప్రకటిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ లేదా నవంబర్‌లో ఎన్నికలు జరగవచ్చుని సమాచారం. ఈ నేపథ్యంలోనే సిఎం రాష్ట్ర ప్రజలపై వరాలజల్లు కురిపించారు. మేము ప్రారంభం నుంచి చౌకధరకే విద్యుత్తును అందిస్తున్నాము. 2025 ఆగస్టు 1 నుంచి, అంటే జులై బిల్లు నుండే, రాష్ట్రంలోని అన్ని గృహ వినియోగదారులు 125 యూనిట్ల వరకు విద్యుత్ కోసం ఎటువంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని బీహార్ ముఖ్యమంత్రి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్‌చేశారు.

రాష్ట్రంలోని మొత్తం 1 కోటి 67 లక్షల కుటుంబాలకు ఈపథకం ప్రయోజనం చేకూరుస్తుంది. అలాగే గృహ వినియోగ దారుల సమ్మతితో ఇంటి పైకప్పులపై లేదా సమీపంలోని బహిరంగ ప్రదేశాలలో సౌర ఫలకాలను ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం గురించి కూడా ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈనిర్ణయం రాబోయే మూడు సంవత్సరాలలో అమలు చేయడం జరుగుతుందని సిఎం నితీశ్ కుమార్ చెప్పారు. కుటిర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటుంబాలకు సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి అయ్యే మొత్తం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది, మిగిలిన వాటికి తగిన సహాయాన్ని అందిస్తుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను గుర్తించి, ఉపాధ్యాయ నియామక పరీక్షను వీలైనంత త్వరగా నిర్వహించే ప్రక్రియను ప్రారంభించాలని నితీశ్ కుమార్ బుధవారం విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యా యుల ఖాళీలను గుర్తించి, అర్హత పరీక్షను త్వరగా నిర్వహించే ప్రక్రియను ప్రారంభించాలని విద్యా శాఖకు ఆదేశాలు జారీ చేశాం. ఈ నియామకాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్ల ప్రయోజనం బీహార్ నివాసితులకు ఇవ్వబడుతుం దని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసిందని సీఎం బుధవారం తన సోషల్‌మీడియా ఖాతాలో వివరించారు.



# సంక్షిప్తంగా


## బిఎల్ఏ దాడిలో 27 మంది పాక్ సైనికులు హతం

**ఇస్లామాబాద్, జూలై 17:** బలోచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ సైన్యానికి ఊపిరి ఆడనివ్వడం లేదు. గత రెండురోజుల్లో 27 మంది పాక్ సైనికులను మట్టుపెట్టినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ సంస్థ ఓ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. బిఎల్ఏకు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్‌లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న ఓ బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఇందులో 27 మంది సైనికులు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు దళాలను తరలిస్తుండగా ఈ దాడి చోటుచేసుకొంది. మరో ఘటనలో క్వెట్టాలోని హాజార్‌గంజ్‌లో ఐఇడి పేల్చి మరో ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బిఎల్ఏ వెల్లడించింది. మంగళవారం కలాత్‌లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఇడి పేల్చి నలుగురు సైనికులను, బుధవారం గుజ్రోకొర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హత్య చేసినట్లు బిఎల్ఏ ప్రకటించింది. వీరిలో మేజర్ సయిద్ రబ్ నవాజ్ తరీక్ కూడా ఉన్నట్లు చెప్పింది.

## దుబాయ్‌లో పెళ్లికోసం ప్రత్యేక సెలవులు

**దుబాయ్, జూలై 17:** సాధారణంగా చాలా కంపెనీలు మాతృత్వపు సెలవులు, పితృత్వపు సెలవులు ఇస్తుంటాయి. ఇప్పుడు పెళ్లికోసం కూడా ప్రత్యేకంగా సెలవులు ఇస్తోంది దుబాయ్ ఉద్యోగుల సంక్షేమం, కుటుంబ విలువలను ప్రోత్సహించే దిశగా ఈ వినూత్న నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ విభాగాల్లో పనిచేసే ఉద్యోగుల పెళ్లికి 10 రోజుల వేతనంతో కూడిన సెలవులు ప్రకటించింది. ఈ మేరకు దుబాయ్ పాలకుడు, యుఎఇ ప్రధానమంత్రి షేక్ మహ్మద్ బిన్ రషీద్ అల్ మక్తుమ్ దీనిపై డిక్రీ జారి చేశారు. అయితే ఈ కొత్త పాలసీ ఈ యేడాది జనవరి నుంచే అమల్లోకి వచ్చినట్లు అందులో పేర్కొన్నారు. వర్క్,లైఫ్ బ్యాలెన్స్, సమాజ ఐక్యతను పెంపొందించడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. దుబాయ్ అన్ని ప్రభుత్వ విభాగాలు, న్యాయసంస్థలు, మిలిటరీ సిబ్బంది, దుబాయ్ ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సెంటర్ తదితర డిపార్ట్‌మెంట్‌లలో పనిచేసే ఉద్యోగులందరికీ ఈ సెలవులు వర్తించనున్నట్లు ఆ డిక్రీలో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇతర విభాగాలకు కూడా దీన్ని విస్తరించాలని నిర్ణయించారు.

## కన్నడ నటి రన్యారావుకు యేడాది జైలు శిక్ష!



**బెంగళూరు, జూలై 17:** అక్రమంగా బంగారం తీసుకొస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన కన్నడనటి రాన్యరావు కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. రన్యారావుకు ఏడాది జైలు శిక్ష పడింది. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ బోర్డు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో రన్యారావుతో పాటు మరో ఇద్దరు నిందితులైన తరుణ్ కొండారు రాజు, సాహిల్‌లకు కూడా ఇదే శిక్ష విధించినట్లు బోర్డు తెలిపింది. అక్రమ రవాణాకు సంబంధించి బలమైన ఆధారాలు ఉన్న నేపథ్యంలో శిక్షాకాలంలో వారు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని తెలిపింది. దీంతో ముగ్గురు నిందితులు ఏడాది పాటు జైల్లోనే ఉండాల్సి ఉంది. ఈ కేసులో ప్రతి మూడు నెలలకు ఒకసారి విచారణలు జరుగుతాయని పేర్కొంది. ఇలా ఏడాది వరకు కొనసాగుతాయని వెల్లడించింది.

## ఎరువుల కోసం డిమాండ్, రైతుపై లాఠీచార్జి!

**లక్నో, జూలై 17:** ఎరువుల కోసం డిమాండ్ చేసిన రైతుపై పోలీసులు తమ ప్రతాపం చూపారు. కర్రలతో అతడ్ని కొట్టారు. ఆ రైతు తల్లిపై కూడా పోలీసులు దాడి చేశారు. ఈ విడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. బిజెపి పాలిత ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఈ జిల్లాకు చెందిన చిన్నకారు రైతులు ప్రభుత్వ ఎరువుల షాపుల వద్ద బారులు తీరారు. తమకు యూరియా అందలేదని వాపోయారు. ధనిక రైతులకు ఎరువులతో నిండిన లారీలు పంపుతున్నారని ఆరోపించారు. రోడ్డును దిగ్బంధించి నిరసన తెలిపారు. అక్కడకు చేరుకున్న పోలీసులు నిరసనకారులపై లాఠీచార్జి చేశారు.

## ఉత్తరాఖండ్ ప్రభుత్వ స్కూళ్లలో విధిగా గీతాపఠనం!

**డెహ్రాడూన్,జూలై 17:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో భగవద్గీతపఠనం చేయాలని ఉత్తరాఖండ్‌ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఉదయం పూట పాఠశాలకు వచ్చినవెంటనే ముందు భగవద్గీత శ్లోకాలను పఠించాలని వివరించారు. స్వీయక్రమశిక్షణ; నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడంతోపాటు విద్యార్థినీ విద్యార్థుల్లో ఉద్వేగభరిత లక్షణాలను నియంత్రించుకునేందుకు భగవద్గీత పఠనం తప్పనిసరి అని వెల్లడించింది. మాధ్యమిక విద్యాశాఖ డైరెక్టర్ డా.ముకుల్‌కుమార్ సతి ఈమేరకు ఈనెల 14వ తేదీనే ఆదేశాలు జారీచేసారు. ప్రతిరోజు ఒక గీతాశ్లోకం చదవాలని ఆయన ఆలేఖలో వివరించారు. ఆశ్లోకం శాస్త్రీయ వివరణను కూడా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలన్నారు. అలాగే ఈ వారం శ్లోకం అని టీచర్లు ఎంపికచేసి పాంశాల నోటీసు బోర్డులో వాటిని ప్రదర్శించాలని దీనివల్ల విద్యార్థులు గీతాపఠనంపై దృష్టిసారించే అవకాశం ఉందన్నారు. ఆతర్వాత ఫీడ్‌బ్యాక్ కూడా ప్రభుత్వానికి నివేదించాలనిసూచించారు.

# ఉత్తరాదిలో భారీ ఎత్తున మిల్క్ మిక్సింగ్

## ఎఫ్ఎస్ఎస్ఎఐ భారీ దాడులు, పలు ఉత్పత్తులు స్వాధీనం

**అహ్మదాబాద్,జూలై 17:** గుజరాత్‌లో పాల కల్తీ పెచ్చుమీరిపోతోంది. తరచూ పాలల్లో 20శాతం నీళ్లుకలపడంవల్ల ఆహార ఉత్పత్తుల తయారీలో కొంతమేర వ్యయభారం తగ్గుతుందని వ్యాపారులు, అధిక మోతాదులో విక్రయించుకునేందుకు పాలడీలర్లు కూడా ఈ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అంచనా. కొంతమంది తినుబండారాల తయారీదారులు కూడా వ్యయం తగ్గించుకోడంతోపాటు ఇలా పాలల్లో మిక్సింగ్ వల్ల మరింత ఆకర్షణీయంగా చేయవచ్చని వీటికి పాల్పడుతున్నారు. నీళ్లుకలిపితే పర్వాలేదు కానీ ఇతరత్రా కల్తీలు జోడిస్తుండటంతో అధికారులు మాటువేసి వీరిని కట్టడిచేసారు. ఫుడ్‌సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) కూడా ఇటీవలే దేశవ్యాప్తంగా తనిఖీలు ముమ్మరంచేసింది. ప్యాకేజింగ్, ఉత్పత్తి, విక్రయాల్లోకూడా భద్రతా ప్రమాణాలు తగ్గితే చర్యలు తప్పవని హెచ్చరించింది. ఇటీవలే ఉత్తరప్రదేశ్ ఎఫ్ఎస్డిఎ అధికారులు అక్రమ పాలమిక్సింగ్ ఆపరేషన్ కొనసాగుతుంటే ఆగ్రాపరిసరాల్లో దాడులుచేసి పట్టుకున్నారు. ట్యాంకర్‌నుంచి నేరుగాపట్టుకున్న పాలను పారబోయిస్తున్న ట్యాంకర్ల చిత్రాలను కూడా ఎఫ్ఎస్ఎస్ఎఐ అధికారులు విడియోలు వైరల్‌చేసారు. దర్యాప్తు పూర్తిఅయ్యాక వారిపై చర్యలు తీసుకుంటామని ఎఫ్ఎస్డిఎ వెల్లడించింది.

# దొంగతనాలు, దోపిడీలు చేస్తే శాశ్వత ఆంక్షలు తప్పవు



## అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరిక

**వాషింగ్టన్, జూలై 17:** యుఎస్ వీసాలకు దరఖాస్తు చేసుకునే వారిని ఉద్దేశిస్తూ భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం తాజా హెచ్చరికలు జారీ చేసింది. చోరీలు, దోపిడీలు వంటి నేరాలకు పాల్పడేవారు అగ్రరాజ్యానికి వచ్చే అవకాశం లేకుండా శాశ్వత ఆంక్షలకు గురవుతారని హెచ్చరించింది. అమెరికాలో ఓ భారత టూరిస్ట్..దుకాణంలో చేస్తూ దొరికిపోయిన నేపథ్యంలో ఎంబసీ ఈ పోస్టు చేసింది. 'అమెరికాలో దాడులు, చోరీలు, దోపిడీలు వంటి నేరాలకు పాల్పడితే న్యాయపరమైన సమస్యలే కాదు.. దానివల్ల మీ వీసా రద్దయ్యే ప్రమాదం ఉంది. అంతేకాదు.. భవిష్యత్తులో అగ్రరాజ్య వీసాలకు దరఖాస్తు చేసుకునే అర్హతను కోల్పోతారు. శాంతి భద్రతలకు అమెరికా అత్యంత విలువనిస్తుంది. విదేశీయులు కూడా అమెరికా చట్టాలను తప్పనిసరిగా పాటించాలని ఆశిస్తుంది' అని యుఎస్ ఎంబసీ తమ పోస్టులో రాసుకొచ్చింది.

భారత్‌కు చెందిన ఓ పర్యాటకురాలు ఇల్లినాయిస్ స్టోర్‌లో చోరీ చేస్తూ దొరికిపోయింది. స్థానికంగా ఉన్న 'టార్గెట్' రిటైల్ స్టోర్‌కు వెళ్లిన ఆమె.. దాదాపు 7 గంటలపాటు అక్కడే తిరుగుతూ కన్పించింది.

అనుమానం వచ్చిన సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చేలోపు ఆమె వెనకవైపు ఉన్న గేటు నుంచి వెళ్లేందుకు ప్రయత్నించింది. కానీ, పోలీసులు అప్పటికే అక్కడికి చేరుకుని ఆమెను పట్టుకున్నారు. దాదాపు 1300 డాలర్ల విలువైన (రూ. 1.11 లక్షలు) వస్తువులను ఆమెను స్టోర్ నుంచి చోరీ చేసేందుకుయత్నించింది. ఆమెను అరెస్టు చేసిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఆ పర్యాటకురాలిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



## కార్యకర్తే అధినేత చింతలపూడి ఎమ్మెల్యే సంచలనాత్మకమైన నిర్ణయం

**జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త:** కార్యకర్తే అధినేత అని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ గురువారం సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలి అలాగే ఆయనను కలవడానికి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి వారి సమస్య వినాలి అనేటువంటి ఆలోచనతో ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఈరోజు మంచి నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నుంచి ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యకర్తలు ఎవరైనా ఆయనను కలవటానికి రావచ్చునని శాసనసభ్యుల వారి కార్యాలయం వారు ప్రకటించారు. అలాగే శాసనసభ్యులు వారిని కలవడానికి నాయకులు సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటలలోపు కలవాలని సూచించారు ఒకవేళ అత్యవసరంగా శాసనసభ్యులతో మాట్లాడాలి అనుకుంటే కనుక ఫోన్ కాల్ ద్వారా సంపాదించవచ్చున ని వారు తెలిపారు. ఈ సదవకాశాన్ని అందరూ సమయానుకూలంగా వినియోగించుకోవాలని వారు తెలిపారు.

# ఎం ఎస్ ఎం ఇ పార్కులు ఏర్పాటుకు కృషి



**ఏలూరు, జూలై , 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం ఎంఎస్ఎస్ఈ పార్కులు, స్వర్ణ ఆంధ్ర, పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్లోని విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె. విజయానంద్ మాట్లాడుతూ ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేసేందుకు భూములను గుర్తించాలని, రోడ్లు, పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నూరుశాతం అమలు చేసి ప్రజలనుండి సానుకూల అభిప్రాయాలు కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పట్టణాలు, గ్రామాలూ పరిశుభ్రం ఉండేలా చూడాలని, నిత్యా జీవితంలో ప్లాస్టిక్ వినియోగం ముఖ్యంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం కారణంగా ఆరోగ్యంపై కలిగించే దుష్ప్రభాలపై ప్రజలకు అవగాహన కలిగించి, ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదించాలన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన కార్యక్రమం కింద గుర్తించబడిన గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సీఎస్ విజయానంద్ కు తెలియజేస్తూ జిల్లాలోని ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకంలో జిల్లాలోని కొన్ని గ్రామాల పనులలో స్థానిక అవసరాల ననుసరించి కొన్ని పనులు మార్పులు చేసి ప్రతిపాదనలు రూపొందించామని, వాటిని త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ పి .ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, జిల్లాపరిషత్ సీఈఓ శ్రీహరి, డిఆర్డిఏ పీడీ విజయరాజు, సిపి ఓ వాసుదేవరావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్ బాబ్జి, డిపిఓ కె. అనురాధ, ఆర్ డబ్ల్యూ ఎస్ , ట్రాన్స్కో ఎస్ఈ లు త్రినాథ్ బాబు, సాల్మన్ రాజు, పరిశ్రమల అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## వారణాసిలో పర్యటించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

**భీమవరం జూలై 17 ప్రభాతవార్త :** కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వారణాసిలో పర్యటించారు. వారణాసికి చేరుకున్న కేంద్రమంత్రి శ్రీనివాస వర్మకు ఆలయ అధికారులు, స్థానిక బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. మొదట వారణాసికి క్షేత్రపాలకుడిగా ప్రసిద్ధ చెందిన కాలభైరవ స్వామి ఆలయాన్ని సందర్శించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కాలభైరవ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన కాశీ విశ్వనాథ స్వామి ఆలయానికి చేరుకొని శ్రీ విశ్వనాథుడిని దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు ఆయన నిర్వహించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం హిందువులు ఎంతో పవిత్రంగా భావించే వారణాసిలో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, కాశీ విశ్వనాథుడి దర్శనం తనకు ఎంతో ఆనందాన్ని, ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని పేర్కొన్నారు. దేశ ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని, దేశం మరింత పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కేంద్రమంత్రి వర్మ వెంట ఆయన కుటుంబసభ్యులు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ, వేగేశ్న రంగరాజు, వేగేశ్న పవన్ వర్మ, సీనియర్ బిజెపి



నాయకులు వేలూరి వేంకట రామయ్య శర్మ (జమిందార్) తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రధాన రహదారులు మరమ్మతులకు రూ.20.20 కోట్లు

## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



**భీమవరం జులై 17 ప్రభాతవార్త :** జిల్లాలోని రెండు ప్రధాన రహదారుల మరమ్మత్తులకు సంబంధించి రూ. 6.15 కోట్లు, ఐదు రాష్ట్ర రహదారుల మరమ్మత్తులకు సంబంధించి రూ. 14.50 కోట్లు నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. వీటిలో జిల్లా ప్రధాన రహదాలకు సంబంధించి భీమవరం నియోజకవర్గంలో వాంద్రం - సీసలి రోడ్డు జీరో కిలోమీటర్ నుండి 7.4 కిలోమీటర్ వరకు రెండు కిలోమీటర్ల పరిధికి రూ. 2.65 కోట్లు, ఉరదల్లపాలెం టు దువ్వ రోడ్డు జీరో కిలోమీటర్ నుండి 1.3 కిలోమీటర్ వరకు మరియు దువ్వ టు ఆరుళ్ల జీరో కిలోమీటర్ నుండి 7.5 కిలోమీటర్ల వరకు మొత్తం 8.8 కిలోమీటర్ల పరిధికి రూ. 3.50 కోట్లు మరమత్తులు నిమిత్తం మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర రహదారులకు సంబంధించి తణుకు నియోజకవర్గంలో మార్టేరు - ప్రక్కిలంక రోడ్డు నాలుగో కిలోమీటర్ నుండి ఆరో కిలోమీటర్ వరకు మరియు 7.4 కిలోమీటర్ నుండి 11.5 కిలోమీటర్ వరకు మొత్తం 5.90 కిలోమీటర్ల పరిధికి రూ. 3 కోట్లు, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో నరసాపురం టు అశ్వరావుపేట రోడ్డు 59.1 కిలోమీటర్ నుండి 62వ కిలోమీటర్ల వరకు 2.90 కిలోమీటర్ల పరిధికి రూ. 2.50 కోట్లు, పాలకొల్లు నియోజకవర్గంలో పాలకొల్లు టు దొడ్డిపట్ల రోడ్డు జీరో కిలోమీటర్ నుండి 11.6 కిలోమీటర్ వరకు మొత్తం11.60 కిలోమీటర్ల పరిధికి రూ. 5 కోట్లు, ఆచంట నియోజకవర్గంలో పెనుమంట్ర టు వీరవాసరం రోడ్డు జీరో కిలోమీటర్ నుండి 4.3 కిలోమీటర్ పరిధిలో మొత్తం 4.30 కిలోమీటర్లకు రూ. 2.50 కోట్లు, పాలకొల్లు టు ఆచంట రోడ్డు 0.3 కిలోమీటర్ నుండి 5.6 కిలోమీటర్ వరకు మొత్తం 1.50 కిలోమీటర్ల పరిధికి రూ. 1.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలో టెండర్లు పిలిచి రోడ్డు మరమ్మత్తులను చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## వార్త శీర్షికకు స్పందించని 216 నేషనల్ హైవే అధికారులు

**మొగల్తూరు జూలై 17 (ప్రభాతవార్త)** ముత్యాలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో 216 నేషనల్ హైవేపై యదేచ్ఛగా సీ ఫుడ్ అమ్మకాలు చేస్తున్నారు అని , వేస్ట్ వాటర్ హైవేపై వదలడంతో స్థానికులు మరియు ప్రయాణికులు దుర్వాసనలు వస్తున్నాయని తెలియజేయగా, సి ఫుడ్ అమ్మకాలు నిర్వహిస్తున్న అడ్డాల పండు ను ఆదివారం విలేకరులు అడుగగా, మేము టాక్సు కడుతున్నాం, టోల్ గేట్స్ కడుతున్న, హైవే అధికారులకు మరియు దీనికి సంబంధించిన అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నామని ఆయన దురుసుగా తెలియజేశారు వార్త శీర్షికకు అధికారులు స్పందించకపోవడంతో, అది వాస్తవం అనుకుంటున్నారు

## యదేచ్చగా ఇసుక రవాణా పట్టించుకోని అధికారులు

**మొగల్తూర జులై 17 (ప్రభాతవార్త)** కాళీపట్నం పడమర పంచాయతీ పరిధిలో బొండు ఇసుక రవాణా చేస్తూ ట్రాక్టర్లు రహదారిపై విచ్చలవిడిగా తిరుగుతున్నాయని, ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ పై బరకాలు కప్పకుండా తిరుగుతున్నాయని, దీనివలన ప్రయాణికులకు, బాటసారులకు, గ్రామంలోని ప్రజలకు, ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ నుండి ఇసుక గాలికి ఎగరడంతో ప్రజలు కళ్ళల్లో పడి, రహదారిపై ప్రయాణించాలంటే భయభ్రాంతులకు గురవుతున్నామని,



గురువారం దీనిని వెంటనే ఉన్నతాధికారులు స్పందించి, ఇసుక ట్రాక్టర్లు వారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు స్థానికులు గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు

## 54మంది విద్యార్దులకు బస్ పాస్ లను అందించిన దాతలు రాజేష్ వర్మ, రవికుమార్

**ఉండి, జూలై 17, ప్రభాతవార్త** :మండలంలోని కోలమూరు గ్రామానికి చెందిన జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్దులు 54 మందికి లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో గ్రామానికి చెందిన దాత పాము రవికుమార్ గురువారం అందజేసారు. ఈ సందర్బంగా క్లబ్ అధ్యక్షులు గాదిరాజు రంగరాజు మాట్లాడారు. సమాజంలో విద్య, వైద్యం రెండు అతి కీలక మైనవని ఉండి లయన అన్నారు. గురువారం ఉండిమండలం కోలమూరు గ్రామంలో హైస్కూల్ విద్యార్థులకు దాతలు గంద్రాజు రాజేష్ వర్మ, పాము రవికుమార్ ఆర్థిక సౌజన్యంతో 54 మంది విద్యార్థులకు రూ 12 వేల విలువైన బస్ పాస్ లను ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ భాష్కర్ అధ్యక్ష వహించారు. దాత పాము రవికుమార్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ లా విద్య యొక్క ప్రాముఖ్యత విద్యార్థులు తెలుసు కోవాలి అన్నారు. క్లబ్ అడ్మినిస్ట్రేటర్ రుద్రరాజు నరసరాజు, కన్నెగంటి రూత్ కళ, ముదునూరి శివరామరాజు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కూనపరాజు రామచంద్రరాజు, సత్తి బ్రహ్మారెడ్డి, గొట్టుముక్కల రాము,భూపతి రాజుహరనాధ రాజు, గాదిరాజు సుబ్రహ్మణ్యం



రాజు,పూసపాటి వెంకటరమరాజు,విజయ్, సతీష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎమ్మెల్యే నాయకర్

**మొగల్తూరు జులై 17 (ప్రభాతవార్త)** పెనుమత్స రంగరాజు జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నందు గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు విద్యుత్ రోడ్లు వైద్య సేవలు ప్రభుత్వ పాఠశాలలు తదితర వాటిని అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పిస్తున్నారని, ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గం ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, బిజెపి జనసేన నాయకులు



స్థానికులు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు వీర మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## చంద్రబాబు మోసాన్ని ప్రజలకు తెలియజేయాలి - ముఖ్య నాయకులతో మాజీ మంత్రి కారుమూరి

**తణుకు, జులై 17(ప్రభాత వార్త):** అమాయక ప్రజలను చంద్రబాబు నిట్టనిలువునా నమ్మించి మోసంచేసిన వైనాన్ని ప్రజలందరికీ తెలియచెప్పేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకులో ఆయన నివాసంలో గురువారం పట్టణ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార దాహంతో అమలు చేయలేని హామీలన్నీ గుప్పించి ప్రజలకు వంచన, మోసం అంటే ఏంటో రుచిచూపించిన చంద్రబాబును ప్రజలు ఏ క్షణంలో కూడా మర్చిపోనివ్వకుండా పార్టీ శ్రేణులు ప్రతి గమ్మంలోకి వెళ్లి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఇచ్చిన పిలుపుతో గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో ప్రతి గడపకి మనం తిరిగిన అనుభవం ఉందని, ఎన్నికల సమయంలో కూడా మనం ప్రతి గుమ్మాన్ని తాకామని అదే ఒరవడితో నేడు బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో చంద్రబాబు మోసాలను ప్రజలకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. చంద్రబాబు ఏ హామీలు ఇచ్చారు ఇప్పటివరకు మీకు ఏ పథకాలు వచ్చాయనే విషయంతోపాటు కూటమి ప్రభుత్వ ఏర్పడి రెండో ఏడాది వచ్చిన సందర్భంగా రెండేళ్లలో ఆ కుటుంబానికి ఎంత డబ్బు సంక్షేమం రూపంలో



రావాల్సి ఉందో ప్రజలకు తెలియచెప్పాలని కోరారు. ఇందుకు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి జగన్మోహన్రెడ్డి ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఇంటి గుమ్మంలోకి బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేయాలని సూచించారు. గత ఐదేళ్లు ప్రజలకు ఏ పథకాలు అందాయి, ఇచ్చిన హామీ ప్రకారం నేటి కూటమి ప్రభుత్వం ఏం ఇవ్వాల్సిఉందో గుర్తుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వింగ్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి సీతారాం, జిల్లా సెక్రటేరియట్ ఆర్గనైజేషన్ యిండుగపల్లి బలరామకృష్ణ, ప్రచారకమిటీ జిల్లా అధ్యక్షుడు జల్లూరి జగదీష్, పట్టణ అధ్యక్షుడు మారిశెట్టి శేషగిరి, లీగల్సెల్ సభ్యులు వెలగల సాయిబాబారెడ్డి, నియోజకవర్గ మహిళాధ్యక్షురాలు మెహర్ అన్సారీ, షణీంద్ర కుమార్ వీరమల్లు, షేక్ ఫహీమా, నత్తా కృష్ణవేణి, జంగం ఆనంద్కుమార్, పైడి సాయిసూర్య, చింతాడ సంజీవరావు, షేక్ బాజీ, జిలానీ, వై.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ ఆఫీసర్ రాజేంద్రకు అభినందనలు

**నరసాపురం ప్రభాతవార్త:** పాలకొల్లులో లేబర్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన పి రాజేంద్ర పాల్ కు భవన నరసాపురం ప్రభాతవార్త: నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు పిండి ఆదినారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో భీమాల శ్రీనివాస్, బుడ్డిగ బుజ్జి, కొణిదెల రామారావు తదితరులు ఉన్నారు.



# ముంపు గ్రామాలను 41 కాంటూర్ లో కలపాలి

## - రిలే నిరాహార దీక్షలు చేపడుతాం, న్యాయం జరిగే వరకు పోరాడుతాం- అఖిలపక్షం

**వేలేరుపాడు, జులై 17, ప్రభాత వార్త :** మండలంలోని పలు గ్రామాలు గోదావరి వరదలకు ముందుగానే ముంపుకు గురవుతున్నాయని ఆయా గ్రామాలను 41 కాంటూర్ పరిధిలో కలిపి వెంటనే పునరావాసం కల్పించాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని ఎర్రబోరు గ్రామంలో అఖిలపక్షం నేతలు నిర్వాసితులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తాట్కూర్ గొమ్ము కాలనీ, నడిమిగొమ్ము,ఎర్రబోరు, పాత పూచిరాల తదితర గ్రామాలు 41 కాంటూరు పరిధిలో కలపాలన్నారు. 45 కాంటూరు పరిధిలో ఉండటం వలన పునరావాసం ఆలస్యం అవుతుందని అందువలన వాళ్ళు ప్రతి సంవత్సరం గోదావరి వరదలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిర్వాసితులకు అఖిలపక్షం అండగా ఉంటుందని ప్రతి నిర్వాసితునికి న్యాయం జరిగే వరకూ పోరాడుతామన్నారు. సోమవారం నుండి రిలే నిరాహార దీక్షల చేపడుతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు ఎండి మునీర్, బాడిస రాము, సిపిఎం నాయకులు మడివి దుర్గారావు, దర్మల రమేష్, కాంగ్రెస్ నాయకులు కొల్లూరు సత్యనారాయణ, సమ్మయ్య, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు సిరికొండ రామారావు, గడ్డల



ముత్యాలరావు, ప్రజా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించినందుకు అక్రమ కేసులు

## అక్రమ కేసులకు భయపడం : జిల్లా కార్యదర్శి అఖిల్

**చింతలపూడి.. ప్రభాత వార్త :** చింతలపూడి మండలం చింతలపూడి గ్రామంలో ఉన్నటువంటి హయగ్రీవ స్కూల్ ఆవరణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బుక్స్, ట్రై, బెల్ట్, యూనిఫామ్ అమ్ముతున్నారు అన్న సమాచారం తెలియడంతో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ సమాచారం తెలియజేశాము అయినప్పటికీ ఆయన చర్యలు తీసుకోకపోవడం వలన మరసటి రోజు ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) విద్యార్థి సంఘం నాయకులు బుక్స్ రూమ్ దగ్గర శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తుంటే స్కూల్ యాజమాన్యం వారి డ్రైవర్స్ మరియు క్లీనర్స్ ని విద్యార్థి సంఘం నాయకులపై కి పంపించి దుర్భాషలాడించారు అనంతరం విద్యార్థి సంఘ నాయకులకు యాజమాన్యానికి మధ్య వాగ్వాదం జరిగింది అనంతరం స్కూలు యాజమాన్యం విద్యార్థి సంఘం నాయకులపై డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అక్రమంగా అన్యాయమైన కేసులు బనాయించి విద్యార్థి సంఘం నాయకులను భయపెట్టాలని వీరు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రశ్నించకూడదు అని చేస్తున్నారని ఇటువంటి కేసులకు తాము



భయపడేది లేదు అని న్యాయపరంగా శాంతియుతంగా ఉన్నతాధికారులకు యాజమాన్యాలు చేస్తున్న అవినీతి అక్రమాలు తెలియజేసి వారిపై పోరాటం చేస్తామని జిల్లా కార్యదర్శి అఖిల్ అన్నారు విద్యార్థి సంఘం నాయకులకు కేసులు కొత్త ఏమీ కాదని కేసులకు భయపడి యాజమాన్యాలు చేస్తున్న అక్రమాలను ప్రశ్నించకుండా ఉండమని పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు జీవన్ అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏ, పిఎస్,ఎఫ్,ఐ నాయకులు పాల్గొన్నారు

# కక్షిదారులకు నాణ్యమైన న్యాయ సహాయం అందించాలి

**ఏలూరు,జూలై 17: ప్రభాత వార్త** :రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనం నందు ప్యానెల్ న్యాయవాదులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా వాదించే కేసులలోని న్యాయవాదులకు వారి యొక్క విధులు మరింత నైపుణ్యం పెంచుకునుట కోసం ఈ అవగాహన సదస్సు నిర్వహించామని తెలిపారు. మారుతున్న చట్టాలు ఏప్పటి కప్పుడు వివిధ కోర్టులు ఇచ్చే తీర్పులపైన వాటి ద్వారా అనుసరించాల్సిన విధి విధానాలు పైన న్యాయవాదులకు అవగాహన కలిగించడం జరిగిందని అన్నారు. ఉచితంగా వాదించే కేసులను త్వరితిగతిన పూర్తి చేయ్యాలని, ఏటువంటి అలసత్వాన్ని వహించకుండా కక్షిదారులకు న్యాయ సహాయం అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉద్దేశమని కావున ప్యానల్ న్యాయవాదులు చట్టాల పైన అవగాహన పొంది కక్షిదారులకు నాణ్యమైన న్యాయ సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.వి.యన్. మునీశ్వర రావు,మరియు ప్యానల్ లాయర్లు, తదితరులు పాల్గొన్నారు

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**చింతలపూడి.. ప్రభాత వార్త** :చింతలపూడి మండలం సమ్మిటివారిగూడెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఎన్నికల హామీలను అమలుచేసి నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకే దక్కుతుందని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి మండలం సమ్మిటివారిగూడెంలో'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్. ఈ కార్యక్రమంలో చింతలపూడి పట్టణ మండల కోటమి



నాయకులు కార్యకర్తలు, అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు

## మావుళ్ళమ్మ దేవస్థానం చైర్మన్ గా బొండాడకు ఎమ్మెల్యే గ్రీన్ సిగ్నల్



భీమవరం జులై 17 ప్రభాతవార్త : ప్రముఖ దేవాలయం మావుళ్ళమ్మ దేవస్థాన పాలకవర్గ చైర్మన్ గా ఆర్యవైశ్య ప్రముఖ కుటుంబాల్లో ఒకరైన బొండాడ నాగభూషణం కు ఎమ్మెల్యే పులపర్తి రామాజనేయులు గ్రీన్సిగ్నల్ ఇచ్చారు. దీనితో ఇక ఆయన ఎంపిక లాంచన ప్రాయమే. కొంతకాలంగా మావూళ్ళమ్మ చైర్మన్ గిరికి పలువురు పోటీ పడ్డారు. అయితే అందరినీ ఒక మాటపైకి తెచ్చి బొండాడ నాగభూషణంను తెరపైకి తెచ్చి అధిష్టానం అనుమతికి ఆయనపేరును పంపారు. ఎటువంటి వివాదాలకు అవకాశం లేకుండా బొండాడ మాణిక్యాలరావు పేరు ఖరారుచేయడం తో సర్వత్ర హర్షాతి రేఖాలు వ్యక్తువుతున్నాయి.

# సంత రోజు కరెంటు కోతలేందన్నా

వేలేరుపాడు, జులై 17,ప్రభాత వార్త : శుక్రవారం జులై 18వ తేదీన 33/11కేవీ సబ్ స్టేషన్ మరియు లైన్ మరమ్మతుల నిమిత్తం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కుక్కునూరు మండలం మరియు వేలేరుపాడు మండలం పరిదిలో గల అన్ని గ్రామములకు మరియు జీలుగుమిల్లి మండలం లో జీలుగుమిల్లి రాచన్నగూడెం పి నారాయణపురం సబ్ స్టేషన్ల పరిధిలో గల గ్రామములకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును సహకరించగలరు అంటూ పీర్.అహ్మద్ ఖాన్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, జంగారెడ్డిగూడెం నుండి సమాచారం అందడంతో, వెలేరుపాడు మండలానికి సంబంధించిన ప్రజలు, వ్యాపారులు ప్రతి వారంలో ఒక రోజైనటువంటి శుక్రవారం మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ నిలిపివేయడాన్ని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. వేరే మండలాలకు ఎలా ఉన్నప్పటికీ వేలేరుపాడు మండలంలో శుక్రవారం సంత కావడంతో



క్రవారం పద్యుత మరమ్మతులు సర్వహించకుండా శనివారం ఈ యొక్క కార్యక్రమాన్ని పెడితే ప్రజలకు, వ్యాపారస్తులకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని మండల ప్రజలు కోరుతున్నారు.

# బాలికలు చట్టాలు గురించి తెలుసుకోవాలి

## - చాట్రాయి ఎస్సై రామకృష్ణ

చాట్రాయి, జూలై 17, ప్రభాతవార్త : మైనర్ బాలికలు చట్టాల గురించి అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని చాట్రాయి ఎస్సై రామకృష్ణ చెప్పారు. గురువారం చాట్రాయి జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులతో సమావేశంలో నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫేస్ బుక్ ట్విట్టర్లు, సోషల్ మీడియాలో పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వ్యక్తిగత సమాచారాన్ని పోస్ట్ చేయవద్దని దీనివల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని ఆయన వివరించారు. అపరిచిత వ్యక్తులకు లింకులు పంపడం వల్ల ఎన్నో నేరాలు ఘోరాలు జరుగుతున్నాయని వాటికి దూరంగా ఉండాలని అని చెప్పారు. ఎవరికైనా ఎటువంటి అన్యాయం జరిగినా పోలీసులకు తక్షణమే సమాచారం అందజేయాలని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 112 టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసిందని చెప్పారు. ఏ సమాచారం



అయినా ఏ సమయంలో అయినా ఆ నెంబర్ కు కాల్ చేస్తే తక్షణమే పోలీసులు స్పందిస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సు బోల్తా నలుగురు విద్యార్థులకు గాయాలు.



అత్తిలి –జూలై 17 (ప్రభాతవార్త )ఇరగవరం మండలం రేలంగి శివారు గమళ్ళపాడు గ్రామం అత్తిలి మండలం పాలి గ్రామాల మధ్య ప్రైవేట్ స్కూల్ బస్సు పంట చేలోకి బోల్తా కొట్టింది. ఈ బస్సు పెనుమంట్ర నుండి విద్యార్థులను తీసుకుని పాలి మీదుగా తణుకు వెళ్ళుతుండగా ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలోబస్సులో ప్రయాణిస్తున్న సుమారు 25 మంది%జ%మంది విద్యార్థిని విద్యార్థులు ప్రయాణిస్తున్నారు. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. బస్సు బోల్తా కొట్టగానే స్థానికంగా పొలం పనులు చేసుకుంటున్న రైతులు బస్సు వెనుకఅద్దాలు పగులగొట్టి విద్యార్థులను రక్షించారు. గాయపడిన వారిని 108 అత్యవసర వాహనంలో తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ రాష్ డ్రైవింగ్ తో బస్సు బోల్తా పడిందంటూ స్థానిక రైతులు తెలిపారు. ప్రమాద వివరాలు తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి విద్యార్థినీ,విద్యార్థుల తల్లిదండ్రులు చేరుకున్నారు. విద్యార్థులకు ప్రాణాపాయం తప్పడంతో తల్లిదండ్రులుఊపిరి పీల్చుకున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ పై విస్తృత తనిఖీలు

చాట్రాయి,జులై 17, ప్రభాతవార్త : డ్రంక్ అండ్ డ్రైవ్ పై ఉన్నతాధికారులు ఆదేశాల ప్రకారం చాట్రాయి మండలంలో ఎస్సై డి రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ముఖ్యంగా ఆటోలు, స్కూల్ బస్సులు మరియు ఇతర విద్యార్థుల రవాణా వాహనాలపై నిర్వహించినారు. ఇటీవల డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని సమాచారం వస్తోందని ఎస్ఐ చెప్పారు. నేపథ్యంలో చిన్నారుల ప్రాణ భద్రతకు పెనుముప్పుగా మారే పరిస్థితులను నివారించేందుకు పోలీసు ఉన్నతాధికారులు సీరియస్గా స్పందించినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ మద్యం సేవించి వాహనాలను నడపడం అంటే నడిపే వారికే కాకుండా ఇతరుల జీవితాలతో చెలగాటం ఆడటమే అన్న సందేశాన్ని డ్రైవర్లకు బలంగా గుర్తు చేసినట్లు చెప్పారు. తనిఖీల్లో భాగంగా అనుమానితులకు బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించి మద్యం సేవించినట్లు తేలిన డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అయన తెలిపారు. విద్యార్థుల రవాణా చేసే ప్రతి వాహనం ఎదుట వారి యొక్క



ప్రాణానికి ప్రాణమైన వారి యొక్క పిల్లలు జీవితాలు ఉన్నట్లు గుర్తుంచుకోవాలని తెలియ చేసినారు. ఈ తనిఖీలు రహదారి ప్రమాదాల నివారణ కొరకు మరియు రహదారి నియమ నిబంధనలను పెంపొందించడంలో భాగంగా నిర్వహించబడ్డాయి. విద్యా సంస్థల యొక్క యాజమాన్యాలు వారు కూడా డ్రైవర్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని వివిధ వాహనాలను తనిఖీలు చేశారు.

# గోళ్ళ వెంకటేశ్వరరావు కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అడుకొంటుంది, మంత్రి కొలుసు పార్థసారధి

ఆగిరిపల్లి:జూలై : 17ప్రభాత వార్త :ఆగిరిపల్లి మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు గోళ్ళ రాజు తండ్రి గోళ్ళ వెంకటేశ్వరరావు ఇటీవల గుండెపోటుతో మరణించన సంగతి తెలుసుకొని,గురువారం రాత్రి రాష్ట్ర గృనిర్మాణ, మరియు, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి,కొలుసు పార్థసారధి ఈదర గ్రామం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి,కుటుంబ సభ్యులను పేరు పేరున పలకరించి ఓదార్చి ధైర్యంఇచ్చారు .సీనియర్ నాయకులు.కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ, కూటమి, ప్రభుత్వం అండదండగా, ఉంటుందన్నారు,కుటుంబానికి ప్రభుత్వం తరపున వచ్చే వివిధ అభివృద్ధి,సంక్షేమ ఫలాలు అందించడానికి నా వంతు సహాయ,



సహకారాలు అందిస్తానని మంత్రి భరోసా ఇచ్చారు,మంత్రితో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లిం పిల్లలు అంతా విద్యావంతులు కావాలి

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: ముస్లిం సమాజం అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని దీనికి కారణం విద్య లేక పోవడమే అని, జంగారెడ్డిగూడెం జేఏసీ సభ్యులు షేక్ ముస్తఫా ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని లక్కవరం మసీదులో గురువారం లక్కవరం, పంగిడిగూడెం, దేవులపల్లి, రావికంపాడు మసీదు పెద్దలతో జంగారెడ్డిగూడెం జేఏసీ సభ్యులు సమావేశమయ్యారు. సమావేశానికి లక్కవరం ఫరుఖి మసీద్ అధ్యక్షులు పఠాన్ అన్వర్ భాషా అధ్యక్షత వహించారు. సమావేశంలో షేర్ ముస్తాఫా మాట్లాడుతూ ముస్లింలు అన్ని రంగాల్లో రాణించాలని, రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యులుగా పోటీ చేయాలని కోరారు. సమావేశంలో షేక్ నజీర్, షేక్ మూల్తీక్ అహ్మద్, షేక్ ఆదిల్ మాట్లాడారు. సమావేశంలో షేక్ బాజీ (టిక్ టాప్), షేక్ పీరు, సలీం, భాషా, బాజీ తదితరులు పాల్గొన్నారు.

# నూకాలమ్మ అమ్మవారి ఆషాడ మాసం సారె సమర్పణ

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం లోని శ్రీ నూకాలమ్మ అమ్మవారికి గురువారం స్థానిక పద్మ థియేటర్ ఎదురుగా గల శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ శ్రీ షణ్ముఖ వారాహి భక్త బృందం ఆధ్వర్యంలో ఆషాడ మాస సారె సమర్పణ జరిగింది. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కురెళ్ళ రాంబాబు శర్మ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి గ్రామ దేవతలకు సారె సమర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మాటిచ్చారు..రోడ్డు వేశారు

## -కూటమి ప్రభుత్వ నిబద్ధతకు పాత పూచరాల గ్రామస్తుల కృతజ్ఞతలు

వేలేరుపాడు, జూలై 17,ప్రభాత వార్త : ఆ గ్రామానికి రహదారి పూర్తిగా పాడైపోయి అప్పుడే 15 సంవత్సరాలు గడిచిపోయింది. ఈ 15 ఏళ్లలో గ్రామస్తులు తిరగని అధికారి లేదు,స్పందించిన నాయకుడు లేకపోయారు. ఎంతమందికి మొరపెట్టుకున్నా వాళ్లకి మార్గమనేది సుగమనం కాకుండా పోయింది. 15 సంవత్సరాల నుంచి అదే బురదలో రోడ్డు మార్గం సరిగా లేక అనేక ఇబ్బందులు పడ్డ ఆ గ్రామానికి ఈరోజు కూటమి ప్రభుత్వ చొరవతో ఇచ్చిన మాట ప్రకారం గ్రామానికి రహదారి నిర్మాణం ప్రారంభమైంది. ఆరోజు కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత రేపాక గోమ్ము సర్పంచ్ వెంకమ్మను కలిసి సమస్యను



చెప్పిన వెంటనే వారు స్పందించి రెండు నెలల్లో మీకు రహదారి నిర్మాణం చేస్తానని సర్పంచ్ మరియు మాజీ జెడ్పిటిసి శాఖమూరి సంజీవులు హామీ ఇచ్చారు. మాట ప్రకారం రోడ్డు వేయడంతో

"మాట ఇచ్చారు.. రోడ్డు వేశారు" అంటూ ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు పూచిరాల కాలనీ నుండి పాత పూచిరాల వరకు రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందని గ్రామస్తులు అందరూ సర్పంచ్ వెంకమ్మకి మాజీ జెడ్పిటిసి శాఖమూరి సంజీవులకు,కూటమి ప్రభుత్వ నిబద్ధతకు ధన్యవాదాలు తెలియజేశారు,వారిలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కంగాల గంగరాజు, నాయకులు పిట్టా మల్లయ్య, సోడే రమేష్, బంధం రాంబాబు,పొట్ల మోహన్, సోడే బుచ్చయ్య, సోడే శంకర్, తదితరులు ఉన్నారు.

# వైద్యాధికారి కి సత్కారం.



అత్తిలి– జూలై 17 (ప్రభాత వార్త ):గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్ పి హెచ్ ఆర్ ఎస్ సంతోష్ కి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కె. ఓంకార్ నాథ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. డాక్టర్ సంతోష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాలుగు సంవత్సరములు వైద్యాధికారిగా పనిచేసి ఉన్నత చదువుకు ప్రభుత్వం ద్వారా ఎంపిక కాబడిన సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసిన నాలుగు సంవత్సరములు ఇక్కడ ప్రజలంతా ఎంతో మర్యాద ఇచ్చినారని సిబ్బంది అందరూ కష్టపడి పని చేసి గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లాలో మొదటి స్థానంలో ఉండేలా చేసారన్నారు. హెచ్ ఈ జే. విల్సన్ బాబు తదితరులు పాల్గొన్నారు.


# వై.యన్. బి.యిడి కళాశాలలో

## బోధనోపకరణాల కార్యశాల ప్రారంభం



నరసాపురం, జూలై–17, ప్రభాతవార్త: నరసాపురం వై.యన్. బి.యిడి కళాశాలలో రెండు రోజుల బోధనోపకరణాల కార్యశాల కళాశాల ప్రిన్సిపాల్ డా పిట్టా శాంతి అధ్యక్షతన గురువారం జరిగింది. ముఖ్య అతిధిగా శ్రీ వై.యన్ కళాశాలల సెక్రటరీ %ఒ% కరస్పాండెంట్ డా. అందే రామసతీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మనస్సును ఆకట్టుకొనే విధంగా పాఠం చెప్పడానికి ఈ బోధనోపకరణాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఛాత్రోపాధ్యాయులు తయారు చేసి ప్రదర్శించిన బోధనోపకరణాలు చాల తక్కువ ఖర్చుతో తయారు చేయటం వారిలో ఉన్న సృజనశీలతకు అద్దం పడుతుందన్నారు. ఇటువంటి క్రియాశీలత గల ఛాత్రోపాధ్యాయులు ఉన్నత స్థానంలో స్థిరపడతారన్నారు. ఆత్మీయ అతిధిగా విచ్చేసిన శ్రీ వై.యన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సి హెచ్ కనకారావు విద్యార్థులను అభినందించారు. బి.యిడి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముఖ్యాల కళ్యాణ్ మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక వికాసం పెంపొందించడానికి ఉపాధ్యాయ బోధనలో కావాల్సిన మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి రాధ, సి హెచ్ రుద్రమదేవి ,సి హెచ్ వరలక్ష్మి అధ్యాపకేతర సిబ్బంది ప్రసాద్, ధనుంజయ,శ్రీనివాస్, పార్వతి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరవల్లి వద్ద అదుపు తప్పిన స్కూల్ బస్సు




అత్తిలి –జులై 17( ప్రభాతవార్త): అత్తిలి మండలం,ఆరవల్లి రైల్వే గేటు సమీపంలో తణుకు పట్టణానికి చెందిన ఒక ప్రైవేటు స్కూల్ బస్సు అదుపు తప్పి పంట కాలవలోకి దూసుకెళ్లింది. స్కూల్ పిల్లలను ఎక్కించుకునేందుకు తణుకు నుండి ఆరవల్లి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం సమయంలో బస్సులో పిల్లలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



చింతలపూడి.. ప్రభాత వార్త : చింతలపూడి మండలం సమ్మిటివారిగూడెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఎన్నికల హామీలను అమలుచేసి నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకే దక్కుతుందని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి మండలం సమ్మిటివారిగూడెంలో'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్.ఈ కార్యక్రమంలో చింతలపూడి పట్టణ మండల కోటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు

# స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ -2025 కేంద్ర బృందం తనిఖీ

పెనుమంట్ర, జూలై–17, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలంలోని మార్టేరు గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్%–%2025 మేరకు కేంద్ర బృందం గురువారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించింది. గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, బసంతీ దేవి ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు, లూథరన్ చర్చ్, కమ్యూనిటీ టాయిలెట్, ఎస్డబ్ల్యూపిసి షెడ్, గుణ్ణం చెరువు, డ్రెయిన్ అవుట్లెట్లు తదితర ప్రాంతాల్లో పరిశీలనలు నిర్వహించారు. తర్వాత ఈ బృందం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పలు కీలకమైన దస్త్రాలను పరిశీలించి, కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చింది. ఈ బృందంలో ఎం. మధుమతి (రిసెర్చ్ ఇన్వెస్టిగేటర్%–%ఫీల్డ్), ఎం. సంతోష్ కుమార్ (డిస్ట్రిక్ట్ కన్సల్టెంట్, పశ్చిమ గోదావరి) పాల్గొన్నారు.



# జంగారెడ్డిగూడెంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పై పోలీసుల తనిఖీలు

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జిల్లాలో ఉన్న పాఠశాలలు, కాలేజీల బస్సులు డ్రైవింగ్ లో సురక్షితంగా ఉండేందుకు జంగారెడ్డిగూడెం పట్టణంలో గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు డీఎస్పీ యు రవిచంద్ర ఆధ్వర్యంలో సిఐ ఎ. వి.సుభాష్, ఎస్సై షేక్ జబీర్,ట్రాఫిక్ ఎస్ఐ ఇ. కుటుంబరావు నిర్వహించారు. ఎస్పీ కే పి ఎస్ కిషోర్ ఆదేశాలపై జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ లోను, జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ తనిఖీలు ముఖ్యంగా ఆటోలు,స్కూల్ బస్సులు మరియు ఇతర రవాణా వాహనాలపై నిర్వహించారు. ఇటీవల డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారన్న సమాచారం నేపథ్యంలో చిన్నారుల భద్రతకు పెనుముప్పు గా మారే పరిస్థితులను నివారించేందుకు పోలీసులు సీరియస్ గా స్పందించారు. ఈ సందర్భంగా సిఐ సుభాష్ మాట్లాడుతూ పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం పోలీసు శాఖ ప్రధాన కర్తవ్యం అని, డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.



విద్యార్థులను తీసుకువెళ్లే ప్రతి వాహనం ఎదుటివారి పిల్లల జీవితాలను మోస్తున్నారు అని గుర్తించుకోవాలని తెలిపారు. విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా డ్రైవర్లను క్షుణ్ణంగా పరిశీలించాలని, వారి ఆరోగ్య పరిస్థితి అలవాట్లపై పర్యవేక్షించాలని ఆదేశించారు.

## క్రిస్టియన్ జేఏసీ కమిటీ అధ్యక్షులుగా పాస్టర్.బి పాస్టర్ ఎజ్రా శాస్త్రి ఏకగ్రీవ ఎన్నిక

జీలుగుమిల్లి, జూలై–17, ప్రభాతవార్త: పోలవరం నియోజకవర్గ క్రిస్టియన్ జేఏసీ కమిటీ అధ్యక్షులుగా మండల కేంద్రం జీలుగుమిల్లి గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు బరగటి యజ్రా శాస్త్రి, కార్యదర్శిగా నిరీక్షణ రావు కె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం పోలవరం నియోజకవర్గం ఏడు మండలాల ఐక్య పాస్టర్ల సమావేశం గ్రేస్ మందిర్ లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నియోజకవర్గస్థాయి కార్యవర్గ ఎంపిక జరిగింది. ఈ కార్యవర్గంలో గౌ. అధ్యక్షులుగా డా.ఎం దేవ సహాయం, రెవ.ఏ డానియల్, రెవ కే భరత్, చైర్మన్లు గా రెవ.సిహెచ్ స్టీఫెన్, డా.ఏ దేవిడ్ రాజు, కోశాధికారిగా రెవ.టి పాల్, జాయింట్ ట్రెజరర్ రెవ.బి జయరాజు, జాయింట్ సెక్రెటరీ రెవ.టి జాన్ విల్సన్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు యజ్రాశాస్త్రి నిరీక్షణ రావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో క్రిష్టియన్ల పై దాడులు దేశవ్యాప్తంగా జరగడం విచారకరమన్నారు. భిన్నత్వంలో



ఏకత్వం కలిగిన భారతదేశంలో మతసామరస్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అన్నీ మతాలకు ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగంలో పొందుపరిచిన మైనారిటీల హక్కుల సాధన కోసం సమిష్టిగా కాపాడుకొని, బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. నియోజకవర్గ పాస్టర్లు, విశ్వాసులు జీసస్ చూపిన ప్రేమ మార్గంలో మార్గంలో ప్రయాణిస్తూ ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పడిన ఈ సంఘాన్ని జిల్లాస్థాయిలో ఒక బలమైన సంఘంగా రూపు దిద్దే అందుకు కృషి చేస్తామన్నారు.

# చనుబండ సహకార సంఘ అధ్యక్షుడుగా మోరంపూడి

చాట్రాయి, జులై 17, ప్రభాతవార్త: చాట్రాయి మండలం చనుబండ సహకార సంఘ అధ్యక్షులుగా మోరంపూడి శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో కీలకపాత్ర వహిస్తూ ప్రస్తుతం ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శిగానిర్వహిచారు. మంత్రి పార్థసారథి సహకార సంఘాల్లో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయడంతో చనుబండ సహకార సంఘానికి మోరంపూడి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిలో భాగంగా గురువారం మోరంపూడి బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. మంత్రి పార్థసారథి తనపై ఎంతో నమ్మకంతో సహకార సంఘ అధ్యక్షుడు పదవి బాధ్యతలను అప్పగించారని ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్టు ఆయన చెప్పారు. నమ్మకాన్ని వమ్ము చేయకుండాతన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని అని చెప్పారు. అదేవిధంగా తుమ్మగూడెం సహకార సంఘ అధ్యక్షుడుగా దామెర సత్య రామ్ కుమార్ ( చిట్టిబాబు), పోలవరం సహకార సంఘం అధ్యక్షుడిగా యర్రా



ప్రసాద్ రావు, నరసింహారావు పాలెం సహకార సంఘ అధ్యక్షుడుగా కట్టా నాగ దుర్గారావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా రైతులకు రుణాలు అందించి కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా పాలన సాగించడమే లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమాలలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఇజ్జి గాని వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తేళ్లూరి శేఖర్, గార్లపాటి మారేష్ తదితరులు పాల్గొన్నారు.

## పురాతన దేవాలయాలు మన సంస్కృతీ సాంప్రదాయాల ప్రతీకలుగా నిలుస్తాయి

కాళ్ళ జూలై 17 ,(ప్రభాతవార్త):పురాతన దేవాలయాలు మన సంస్కృతీ సాంప్రదాయాల ప్రతీకలుగా నిలుస్తాయని, వాటి అభివృద్ధికి అవసరమైన సహాయం అందించేందుకు జిల్లా పరిషత్ తరపున కృషి చేస్తానని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ తెలిపారు. మండలంలోని కాళ్ళకూరు శ్రీ వెంకటేశ్వర స్వామిని చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ దర్శించుకున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి మోకా అరుణ్ కుమార్, సిబ్బంది, గ్రామస్తులు ఆలయ అర్చకులు, వేద పండితులు ఆమె ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ పరిసరాల అభివృద్ధి, రహదారి, తాగునీరు, శుభ్రత వంటి అంశాలను జిల్లా పంచాయితీ స్థాయిలో పరిశీలించి తగిన మద్దతు ఇచ్చేలా చర్యలు తీసుకుంటానన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు



నిర్వహించి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో కాళ్ళ జడ్పీటీసీ సభ్యులు పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, గ్రామ సర్పంచ్ సాధు శ్రీదేవి శ్రీనివాస్, కొలుకులూరి ధర్మరాజు, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పాఠశాల సందర్శించిన జిల్లా పరిషత్ చైర్పర్సన్

కాళ్ళ జూలై 17(ప్రభాతవార్త) : పాఠశాల విద్యా బోధన ఎలా ఉంది.. డొక్కా సీతమ్మ భోజన పథకం ఏ విధంగా ఉంటుందని పుస్తకాలు, ఏకరూప దుస్తులు, ఇతర వస్తువులు అన్ని సరఫరా జరిగిందా అని ప్రశ్నించారు



# తెర

## పంచమి ... ఓ శక్తి



హరి హర వీరమల్లు అనేది ఒక భారీ చిత్రం. ఇందులో నటించే అవకాశం రావడమే గొప్ప విషయం. అలాంటిది నాకు పంచమి అనే శక్తివంతమైన పాత్ర లభించిందని హరి హర వీరమల్లు కథానాయిక నిధి అగర్వాల్ చెప్పుకొచ్చారు. జూలై 24న విడుదల కానున్న హరి హర వీరమల్లు సినిమా టీం ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచింది. అందులో భాగంగా తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన కథానాయిక నిధి అగర్వాల్.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. క్రిష్ నా పాత్ర గురించి, కథ గురించి వివరించారు. ఆయన చెప్తున్నప్పుడే ఈ సినిమా చేయాలనుకున్నాను. ఈ పాత్రలో ఎన్నో కోణాలున్నాయి. పవన్ కళ్యాణ్‌కి, నాకు మధ్య సన్నివేశాలు బాగుంటాయి. అలాగే నా పాత్ర కనిపించే పాటల్లో కూడా వైవిధ్యం ఉంటుంది. పంచమి పాత్రకు తగ్గట్టుగా స్టైలిస్ట్ ఐశ్వర్య దుస్తులను, ఆభరణాలను అద్భుతంగా రూపొందించారు. పవన్ కళ్యాణ్‌తో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. వేరే వంద సినిమాలు చేసినా ఒకటే.. పవన్ కళ్యాణ్‌తో ఒక్క సినిమా చేసినా ఒకటే. పవన్ కళ్యాణ్ నుంచి ఎంతో నేర్చుకున్నాను. క్రిష్ నన్ను పంచమి పాత్రకు ఎంపిక చేశారు. అలాగే జ్యోతి కృష్ణ సరైన సమయానికి దర్శకత్వ బాధ్యతలు తీసుకొని సినిమాని పూర్తి చేశారు. ఇద్దరూ నాకు స్పెషల్. జ్యోతి కృష్ణ సాంకేతికంగా గొప్పగా ఆలోచిస్తారు. సాంకేతికతను వేగంగా అందిపుచ్చుకొని.. ఈ తరానికి తగ్గట్టుగా పని చేస్తారు. ఎ.ఎం. రత్నం గొప్ప నిర్మాత. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వెనకడుగు వేయలేదు. సినిమాని నమ్మి ఇన్నేళ్లు బలంగా నిలబడ్డారు. చిత్రాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. రత్నంలా అందరూ ఉండలేరు. ఐదేళ్ల పాటు ఈ సినిమాని తన భుజాలపై మోశారు. ఆయనకు హ్యాట్సాఫ్.ట్రైలర్ రాకముందు కొందరు ఈ సినిమా ఎలా ఉంటుందనే అనుమానాలు వ్యక్తం చేశారు. అందరి అనుమానాలను ట్రైలర్ పటాపంచలు చేసింది. మేము ఊహించిన దానికంటే ట్రైలర్‌కి ఇంకా అద్భుతమైన స్పందన లభించింది. ఎంత పెద్ద స్టార్స్ అయితే అంత హంబుల్‌గా ఉంటారేమో అని పవన్ కళ్యాణ్, ప్రభాస్‌లను చూస్తే అనిపించింది. పవన్ కళ్యాణ్ పాత్రలో సులభంగా ఒదిగిపోతారు. ప్రభాస్ చాలా మంచి మనిషి. అందరూ చెప్పినట్టుగానే ఆయన నిజంగానే డార్లింగ్. హరి హర వీరమల్లులో భరతనాట్యం నేపథ్యంలో ఒక సన్నివేశం ఉంటుంది. ఆ సన్నివేశం చిత్రీకరణ సమయం ఛాలెంజింగ్‌గా అనిపించింది. పీరియడ్ సినిమాలకు కీరవాణి పెట్టింది పేరు. పైగా ఆస్కార్ విజేత. వీరమల్లుకి అద్భుతమైన సంగీతం అందించారు. ముఖ్యంగా నేపథ్య సంగీతం గురించి అందరూ మాట్లాడుకుంటారు. ఈ సినిమాలో తార తార, కొల్లగొట్టినాదిరో గీతాలు నాకు బాగా నచ్చాయి. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో ఓ కల్పిత పాత్రను తీసుకొని హరి హర వీరమల్లు కథ రాశారు. పవన్ కళ్యాణ్ రాబిన్ హుడ్ తరహా పాత్రలో కనిపిస్తారు. ఓ రకంగా ఇండియానా జోన్స్ సినిమాకి ఇండియన్ వెర్షన్ లాగా ఈ సినిమా ఉంటుందని చెప్పవచ్చు. పవన్ కళ్యాణ్‌తో సహా టీం అందరం ఎంతో కష్టపడి పనిచేశాం. అందరం కలిసి ఓ మంచి సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. ఈ చిత్రానికి ప్రేక్షకులు ఘన విజయాన్ని అందిస్తారని నమ్మకం ఉంది అని చెప్పుకొచ్చారు నిధి అగర్వాల్ .

## మానవజాతికి పురుడు పోసిన బ్రహ్మారా..
## ప్రణమిల్లరా...



అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం పరదా. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సంగీత, దర్శన రాజేంద్రన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా పరదా సినిమా నుంచి మొదటి లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. యత్ర నార్యస్తు పూజ్యంతే రామంతే తత్ర దేవతా అంటూ సాగిన ఈ సాంగ్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఆడది ఎవరు.. ? ఆమెకు ప్రపంచంలో ఉన్న స్థానం ఏంటి.. ? కానీ, సమాజం ఆమెను ఎలా చూస్తుంది.. ? అసలు ఆడదాన్ని సమాజం ఎలా చూడాలి.. ? అనే విషయాలను మొత్తం ఈ ఒక్క పాటలో పొందుపరిచారు. యత్ర నార్యస్తు పూజ్యంతే రామంతే తత్ర దేవతా అంటే.. ఎక్కడ స్త్రీలను గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు. కానీ, కొన్ని మూఢనమ్మకాల వలన చాలామంది అసలు ఆడదాన్ని మనిషిగా చూడడం లేదని ఈ సాంగ్‌లో చెప్పుకొచ్చారు. వనమాలీ అందించిన లిరిక్స్ ఒక్కో పదం ఒక్కో తూటాలా కనిపిస్తుంది. ఇక ఆ లిరిక్స్‌ను అంతే పవర్ ఫుల్ వాయిస్‌తో ఆలపించాడు సింగర్ అనురాగ్ కులకర్ణి. మానవజాతికి పురుడు పోసిన బ్రహ్మారా.. ప్రణమిల్లరా. అమృతమూర్తిగా అవతరించిన అమ్మరా.. అపరంజిరా అనే లైన్స్ ఎంతో అద్భుతంగా ఉన్నాయి. ఇక వీడియోలో అనుపమ భర్త చనిపోతే.. ఆమెను కూడా సతీసహగమనం చేయడానికి తీసుకెళ్తున్నట్లు చూపించారు. అనుపమను కాపాడడానికి సంగీత, రాగ్ మయూర్ ప్రయత్నిస్తున్నట్లు చూపించారు.

## లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు థియేటర్లు దొరకవా?

### అనుపమ ఎమోషనల్

లేడీ ఓరియెంటెడ్ సినిమాలు అంటే చాలు అందరూ వెనక్కి వెళ్ళిపోతారని, థియేటర్లు దొరకవని ప్రముఖ నటి అనుపమ ఆవేదన వ్యక్తం చేసారు. అప్పుడెప్పుడో షూటింగ్ కంప్లీట్ చేసుకున్న పరదా చిత్రం లేట్ అవుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ మూవీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయింది. ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఈవెంట్‌లో అనుపమ ఎమోషనల్‌గా మాట్లాడారు. లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు థియేటర్లు దొరకడం కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా ఒక ఏడాది ముందే పూర్తయినా, విడుదల కోసం చాలా కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు. ఇది చిన్న సినిమా కాదని, ఇందులో చెప్పే విషయం చాలా పెద్దదని ఆమె అన్నారు. ఈ సినిమా గురించి చివరగా జనవరిలో మాట్లాడుకున్నాం. ఆల్మోస్ట్ ఆరు నెలల తర్వాత ఇప్పుడు ఈవెంట్ చేస్తున్నాం. చాలా టైం పట్టింది. ఏం చేయగలం. ప్రతిసారి మేమేదో ఒక మంచి డేట్ అనుకుని రిలీజ్ చేయాలని భావిస్తాం. ప్రమోషన్‌కి అంతా రెడీ అయేటప్పటికి వేరే సినిమాలు వస్తాయి. పెద్ద సినిమాలు వస్తే మాకు థియేటర్లు దొరకట్లేదు. మేం నెక్స్ట్ వీక్ రిలీజ్ చేద్దాం అనుకుంటే, ఈ సినిమాలు పుష్ అవుతాయి. మళ్ళీ మా సినిమా డిలే అవుతుంది. చాలా రోజుల నుంచి ఇది ఒక లూప్ లో జరుగుతుంది అని ఆవేదన వ్యక్తం చేసారు. హీరో సత్యదేవ్, నిర్మాత సురేష్ బాబు హాజరయ్యారు.

## అంతా కలలాగే కరిగే
## చిన్నతనమే ఏమై పోయే..



విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ కింగ్డమ్. ఇదొక స్పై యాక్షన్ థ్రిల్లర్. టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ఈ పాన్ ఇండియా మూవీని డైరెక్ట్ చేస్తున్నారు. ఇందులో భాగ్యశ్రీ భోర్సే హీరోయిన్ గానటిస్తుండగా.. సత్యదేవ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ మెటీరియల్ ఆడియన్స్‌ను ఆకట్టుకోగా.. తాజాగా అన్నా అంటేనే అనే సాంగ్ రికల్ వీడియోని లాంచ్ చేశారు. చిన్నతనమే ఏమై పోయే.. నన్ను ఒదిలే నీదే చేయే.. అంతా కలలాగే కరిగే అంటూ సాగిన 'అన్నా అంటేన్నే పాట మ్యూజిక్ లవర్స్‌ను అలరిస్తోంది. అనిరుధ్ రవిచందర్ ఈ పాటకు బ్యూటిఫుల్ మెలోడియస్ ట్యూన్ కంపోజ్ చేయడమే కాదు, ఎంతో అద్భుతంగా ఆలపించారు. అన్నదమ్ముల మధ్య అనుబంధాన్ని చాటిచెప్పేలా లిరిసిస్ట్ కృష్ణ కాంత్ సాహిత్యం అందించారు.

ఉత్సాహవంతమైన గీతాలతో అందరినీ ఉర్రుతలూగిస్తున్న అనిరుధ్ రవిచందర్.. కింగ్‌డమ్‌కోసం ఈ భావోద్వేగ గీతాన్ని స్వరపరిచారు. ఈ అద్భుతమైన గీతం హృదయాలను హత్తుకునేలా ఉంది. సోదరభావానికి ఒక వేడుకలా అన్న అంటేనే గీతముంది. వినోదాన్ని అందించే పాటలు ఎన్నో ఉంటాయి. కానీ, బంధాలను గుర్తుచేసే పాటలు, మనసుని తాకే పాటలు అరుదుగా వస్తాయి. అలాంటి అరుదైన గీతమే అన్న అంటేనే.. సోదరులుగా విజయ్ దేవరకొండ, సత్యదేవ్ కొత్తగా కనిపిస్తున్నారు. నిజ జీవితంలో అన్నదమ్ముల్లాగా తెరపై కనిపిస్తున్నారు. ఇద్దరూ తమదైన నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో పాటలోని భావోద్వేగ లోతుని చక్కగా పండించారు. ఈ గీతం తోబుట్టువుల ప్రేమకు పరిపూర్ణమైన నివాళిలా ఉంది. ప్రతిభగల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి కింగ్‌డమ్ కోసం అద్భుతమైన కథను ఎంచుకొని, ఆ కథను అంతే అద్భుతంగా తెరపైకి తీసుకొచ్చి.. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు. ఈ సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ అంచనాలను పెంచుతూనే ఉంది.

తాజాగా విడుదలైన అన్న అంటేనే గీతం దర్శకుడి బలమైన భావోద్వేగ దృష్టిని ప్రతిబింబిస్తుంది.



### ఆయన వలనే
## వైరల్ వయ్యారి నయ్యా

నిజంగా ఈరోజు నాకు వైరల్ వయ్యారి ట్యాగ్ వచ్చిందంటే, అది మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ వల్లే. డీఎస్పీ వైరల్ అయితే.. నేను వయ్యారిని.. అని కథానాయికగా నటిస్తున్న శ్రీలీల అన్నారు. గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి హీరోగా పరిచయమవుతున్న జూనియర్ సినిమాలో ఆమె కథానాయికగా నటిస్తున్నారు. ఈ సినిమా జులై 18న ప్రపంచ వ్యాప్తంగా 1000కి పైగా స్క్రీన్స్‌లో ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడారు. మామూలుగా ఒక సాంగ్ ఇచ్చిన తర్వాత వాళ్ళ బాధ్యత అయిపోతుందని చాలామంది అనుకుంటారు. కానీ ఆయన పాట బయటికవచ్చిన తర్వాత కూడా ఆ ఫాంట్ ఎలా ఉండాలి.. ఆ స్టెప్ ఎలా ఉండాలి అని.. సాంగ్ షూట్ జరిగేటప్పుడు సెట్‌కి వచ్చి మా అందరికి ఒక గ్లూకోస్ ఇస్తారు. అందుకే ఆయనొక రాక్ స్టార్. ఇలాంటి పాటలు ఇచ్చినందుకు దేవికి థ్యాంక్స్. సెంథిల్ కుమార్ నా మెంటర్ నా కౌన్సిలర్. జీవితంలో ఎవరికైనా ఏ బాధ ఉన్నా ఆయనతో రెండు నిమిషాలు మాట్లాడితే వాళ్ళు చల్లగా అయిపోతారు. ఆయన చుట్టూ ఒక డివైన్ ఆరా ఉంది. షూటింగ్ అయిపోయిన తర్వాత నిజంగా ఆయన్ను నేను చాలా మిస్ అయ్యాను. ఎన్ని కష్టాలు ఉన్నా ఈ సినిమా కోసం ఆయన ఎంత స్ట్రాంగ్ గా ఉన్నారో నాకు తెలుసు. ఆ దేవుడు ఎల్లప్పుడు ఆయనతో ఉండాలని కోరుకుంటున్నా అని పేర్కొన్నారు.





## మై బేబి కంట తడిపెట్టిస్తుంది

నిమిషా సాజయాన్ హీరో హీరోయిన్లు గా నెల్సన్ వెంకటేశన్ దర్శకత్వంలో నటించిన తమిళ సూపర్ హిట్ మూవీ డీఎన్ఏను మై బేబి పేరుతో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ సురేష్ కొండేటి. ఆయన యష్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్ తో కలిసి తన ఎస్ కే పిక్చర్స్ పై మై బేబి చిత్రాన్ని ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమాకు సురేష్ కొండేటి నిర్మాతగా, దుప్పాడిగట్టు సారిక రెడ్డి, పి.సాయిచరణ్ తేజ కో ప్రొడ్యూసర్స్ గా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత సురేష్ కొండేటి మాట్లాడుతూ మై బేబి సినిమా తమిళ వెర్షన్ డీఎన్ఏ చూశాక ఈ సినిమాను ఎలాగైనా తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలి అనిపించింది. వాళ్లు చాలా ఎక్కువ రేట్ చెప్పారు. నేను గతంలో చేసిన సినిమాల గురించి వాటి సక్సెస్ గురించి చెప్పాను. అప్పుడు నా మీద నమ్మకంతో వాళ్లు ఈ సినిమా రైట్స్ మా సంస్థకు ఇచ్చారు. ఈ చిత్రానికి నాతో పాటు యష్ ఫిలిం ఫ్యాక్టరీ నుంచి సాయిచరణ్ గారు తోడయ్యారు. ప్రీమియర్ షో వేశాం. మురళీ మోహన్ లాంటి సీనియర్ నటులు చూసి కంటతడి పెట్టుకున్నారు. అప్పుడే ఈ మూవీ ఎంత పెద్ద సక్సెస్ అవుతుంది అనేది అర్థమైంది. ఈ చిత్రానికి అన్ని ఏరియాల నుంచి క్రేజీగా బిజినెస్ జరిగింది. నేను ప్రొడ్యూస్ చేసిన చిత్రాల్లో అన్నింటికన్నా ఎక్కువ థియేటర్స్‌లో మై బేబి రిలీజ్ కాబోతోంది. దాదాపు 350 స్క్రీన్స్‌లో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా విడుదలకు వస్తోంది. నైజాంలో 130కి పైగా స్క్రీన్స్ పడుతున్నాయి. ఇన్ని థియేటర్స్ లో నా సినిమా రావడం హ్యాపీగా ఉంది. ఈ నెంబర్స్ ఇంకా పెరుగుతాయి. మంచి మదర్ సెంటిమెంట్ ఉండి, అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న చిత్రమిది. ఐదు అద్భుతమైన ఫైట్స్ ఉంటాయి. డీఎన్ఏ అనే టైటిల్ మనకు రీచ్ కాదని, మై బేబి అనే టైటిల్ పెట్టాం. ఈ టైటిల్ గురించి చెబితే ఒరిజినల్ మూవీ ప్రొడ్యూసర్స్ కూడా ఈ టైటిల్ మేము పెడితే మా మూవీ ఇంకా పెద్ద సక్సెస్ అయ్యేది అన్నారు. మై బేబి సినిమా ట్రైలర్ లాంఛ్‌కు వచ్చిన భరద్వాజ గారికి థ్యాంక్స్. ఆయన ఎంతో బిజీగా ఉన్నా మా కోసం వచ్చారు. మై బేబి సినిమాను థియేటర్స్‌లో చూసి ఆదరించాలని కోరుతున్నా. అన్నారు. దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ సురేష్ కొండేటి ఎన్నో మంచి చిత్రాలను మనకు అందించాడు. అప్పట్లో ఓటీటీలు లేవు కాబట్టి మరో భాషలోని సినిమా మనం చూడాలంటే డబ్బింగ్ లోనే చూడాలి. అలా సురేష్ కొండేటి చేసిన చిత్రాలన్నీ మంచి సక్సెస్ అందుకున్నాయి. "మై బేబి" సినిమా కూడా ప్రీమియర్ షోస్ నుంచి అద్భుతమైన టాక్ తెచ్చుకుంటోంది. ట్రైలర్ చూస్తే స్ట్రాంగ్ కంటెంట్ ఉన్న చిత్రమిదని తెలుస్తోంది. ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణ పొందాలి, సురేష్ కు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా.. అన్నారు. కో ప్రొడ్యూసర్ సాయిచరణ్ తేజ మాట్లాడుతూ మంచి మూవీస్ ప్రొడ్యూస్ చేయాలని ప్రయత్నిస్తున్న క్రమంలో సురేష్ కొండేటి గారు పరిచయమయ్యారు. ఆయన జడ్జిమెంట్ ను మేము నమ్ముతున్నాం.'మై బేబి' సినిమా పెద్ద విజయం సాధిస్తుందనే ఆశిస్తున్నాం. ఇకపై కూడా సురేష్ గారితో కలిసి సినిమాలు చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఇది మా సంస్థకు తొలి సినిమా. ఈ ప్రయత్నంలో విజయం సాధించేలా మీరంతా సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నా.. అన్నారు.



## ఓజి ఆగేది లేదు..

టాలీవుడ్ బిగ్గెస్ట్ స్టార్స్‌లో ఒకరైన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి రాబోతున్న చిత్రాల్లో అత్యధిక అంచనాలు ఉన్న సినిమా ఓజి. యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ భారీ ప్రాజెక్ట్ విడుదల తేదీ ఆల్రెడీ సెట్ చేసుకొని సిద్ధంగా ఉంది. అయితే ఈ రిలీజ్ డేట్ పై వస్తున్న ఊహాగానాలపై నిర్మాత డీవీవీ దానయ్య లేటెస్ట్‌గా క్లారిటీ ఇచ్చేసారు. డీవీవీ దానయ్య ఇటీవల మాట్లాడుతూ ఓజి సినిమా చెప్పిన డేట్ సెప్టెంబర్ 25నే వస్తుంది అని కన్ఫర్మ్ చేసేసారు. అయితే ఇదే డేట్‌లో బాలయ్య భారీ చిత్రం అఖండ 2 ఉండేసరికి క్లాష్ ఉంటుంది ఏదొక సినిమా తప్పుకోవాలి అని అనుకున్నారు చాలా మంది. కానీ ఈ క్లాష్ అద్న వాయిదాల విషయంలో తమ ఓజి మాత్రం వెనక్కి వెళ్లడం లేదు అని క్లారిటీ ఇచ్చేసారు. సో అనుకున్న సమయానికే ఓజి బ్లాస్ట్ ఉంటుంది. ఇక ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే.

## నేనే కావాలని వచ్చేశావ్..

వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, వెరీ ట్యాలెంటెడ్ నిత్యా మేనన్ జంటగా నటిస్తున్న రోమ్ కామ్ ఫ్యామిలీ డ్రామా సార్ మేడమ్..ఎ రెగ్యులర్ లౌ స్టోరీ అనేది ట్యాగ్ లైన్. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెందిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విదిదలైన సార్ మేడమ్ టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ సార్ మేడమ్ ట్రైలర్ రిలీజ్ చేశారు. నాతో వస్తే లైఫ్ ఎలా ఉంటుందో ఆలోచించకుండా నేనే కావాలని వచ్చేశావు. మా అమ్మానాన్నే నన్ను ఇలా చూసుకోలేదని వాళ్ళే తిట్టుకునే విధంగా నిన్ను చూసుకుంటా అని విజయ్ సేతుపతి డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి, నిత్యామీనన్ మధ్య వచ్చే గొడవలు చాలా ఎంటర్టైనింగ్ గా ఉన్నాయి. పెళ్లి చూపులు, పెళ్లి లాంటి బ్యూటిఫుల్ ఎమోషన్‌తో మొదలైన ట్రైలర్ మమ్మల్నిద్దర్నీ విడదీసేయండి అని నిత్యామీనన్ చెప్పిన డైలాగ్‌తో ఊహించని మలుపు తీసుకోవడం ఇంట్రెస్టింగ్గా ఉంది. పరోటా మాస్టర్‌గా విజయ్ సేతుపతి కనిపించిన సీన్స్ నవ్వులు పూయించాయి. ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లో మాస్ యాక్షన్ కూడా ఉండడం మరింత క్యూరియాసిటీ పెంచింది.



### ప్రపంచవ్యాప్తంగా
## బకాసుర రెస్టారెంట్

ఈ ఆగస్టు 8న తెలుగు సినీ ప్రియులకు బకాసుర రెస్టారెంట్ పేరుతో ఓ విందుభోజనం రెడీ అవుతోంది. ఈ సినిమా చూసిన వాళ్లకు ఓ మంచి విందు భోజనం ఆరగించిన ఫీల్ కలగబోతుందని చెబుతోంది చిత్ర టీమ్. తన నటనతో, డైలాగ్ డెలివరితో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాందించుకున్న క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం బకాసుర రెస్టారెంట్, ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఆగస్టు 8న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమోతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రంలోని పాటలకు, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. దర్శకుడు మాట్లాడుతూ ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ హంగర్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌కు థ్రిల్లింగ్‌తో పాటు వినోదాన్ని కూడా పంచుతుంది. ఓ ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం తప్పకుండా అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉంది. సినిమా ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు మీ హృదయాలను హత్తుకునే ఎమోషన్‌ను ఇస్తుంది. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ మంచి సినిమా చూశామనే సంతృప్తిని పొందుతారు అన్నారు. ఆగస్టు 8న అత్యధిక థియేటర్స్‌తో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రవీణ్, వైవా హర్ష, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, కృష్ణభగవాన్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డీఓపీ: బాల సరస్వతి, ఎడిటర్: మార్తండ్.కె.వెంకటేష్, సంగీతం: వికాస్ బడిస, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వినయ్ కొట్టి, ఆర్ట్ డైరెక్టర్: శ్రీ రాజా సీఆర్ తంగాల, పీఆర్ఓ: ఏలూరు శ్రీను, మడూరి మధు, నిర్మాతలు: లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి, దర్శకత్వం: ఎస్‌జే శివ .



# ఆకాశంలో పుస్తక పఠనం !



సాహిత్యానికి ఆదరణ, పుస్తక పఠనానికి పునరుజ్జీవనం తీసుకురావడానికి రీడింగ్ క్లబ్‌ల ఏర్పాటు ఎప్పటి నుంచో ఉన్నదే. నలుగురు ఔత్సాహికులు కలిసి.. ఏ గదిలోనో మేడమీద, కెఫే దగ్గరో, ఏ చెట్టుకిందో కూర్చుని మరీ వీటిని కొనసాగిస్తుంటారు. కానీ ఆకాశంలో విహరిస్తూ రీడింగ్ సెషన్లు నిర్వహించడం ఎప్పుడైనా చూశారా.. ఒడిశాకు చెందిన వాకింగ్ బుక్ ఫెయిర్స్ సంస్థ. ఇండియా వన్ ఎయిర్ కలిపి ఒడిశాలో జరిగే రాజ పర్బా పండుగను పురస్కరించుకుని ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టాయి. 'లిటరరీ విమెన్ ఫ్లైయింగ్ బుక్ క్లబ్' పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఇందులో 11 మంది మహిళలు పాల్గొన్నారు. భువనేశ్వర్ నుంచి జయపుర్ వరకూ.. సెస్‌నా గ్రాండ్ కారావాన్ అనే తొమ్మిది సీట్ల సింగిల్ ఇంజిన్ విమానంలో ఈ జర్నీ మొదలైంది. దీన్ని ఇండియా వన్ యిర్‌కు చెందిన పైలట్లు హేమాంజలి భైరం, మౌల్య నారాయణ స్వామి అనీనా కురిర్‌లు నడిపారు. వివిధ నేపథ్యాల నుంచి వచ్చిన మహిళా పాఠకులు ఇందులో పయనించారు. అంతా కలిసి 'ఎ రీడింగ్ లిస్ట్ ఫర్ లిటరరీ విమెన్' నుంచి కొన్ని పుస్తకాలను ఎంచుకుని చదివారు. వాటి గురించి భిన్న కోణాలను స్పృశిస్తూ చర్చలు సాగించారు. సాహితనయం, విమానయానాల్లో మహిళల ప్రాధాన్యతను నొక్కి చెప్పడమే దీని లక్ష్యమని చెబుతున్నారు. వాకింగ్ బుక్ ఫెయిర్స్ సహ వ్యవస్థాపకురాలు శతాబ్ది మిశా. మంచి ఆలోచన కదూ.

# భారీ కొండలపై అద్భుత రూపాలు



**ఆమె కుంచె పడితే క్రూరమృగాలు సైతం ప్రేమమూర్తులుగా దర్శనమిస్తున్నాయి. నగిషీలు చెక్కకుండా. ఉల్లి పట్టకుండానే బండరాళ్లు... భారీ కొండలు జంతువుల రూపాలుగా మారిపోతున్నాయి. ఈ సృష్టి అంతా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన నామోజు లావణ్యది. ఆమె కథ ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.**

మాది యాదాద్రి భువనగిరి, నాన్న సురేందర్ సైన్స్ బోర్డు ఆర్టిస్టుగా పనిచేసేవారు. అమ్మ అన్నపూర్ణ గృహిణి నాకో తమ్ముడు శివ కోవిడ్ దశలోకి అడుగు పెట్టె వరకు ఉన్నంతలో హాయిగా గడిపేవాళ్లం అయితే మా జీవితాల్ని తలకిందులు చేసింది. ముఖ్యంగా నాన్న మరణంతో ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడ్డాం. దాంతో బతుకుతెరువు కోసం నేను చిత్రకళను ఎంచుకోవచ్చు. అలాగని వేనెక్కడా ప్రత్యేకంగా శిక్షణ తీసుకోలేదు. చిన్నప్పటి నుంచీ నాన్న బొమ్మలు గీస్తుంటే గమనించిన అనుభవంతోనే అయిదో ఏట నుంచే కుంచె పట్టుకున్నా అలాగని చదువుని నిరక్ష్యం చేయలేదు. కామెర్‌లో డిగ్రీ పూర్తిచేశా మార్షల్ ఆర్ట్స్‌లోనూ శిక్షలు తీసుకున్నా. 'అందరూ బీటెక్, ఎంటెక్‌లు చేస్తూ... లక్షల ప్యాకేజీలు తీసుకుంటుంటే... నువ్వు బొమ్మలు గీసుకుంటూ ఇలానే ఉండి పోతావా' అంటూ చాలామంది నిరుత్సాహపరిచారు. బండరాళ్లపై బొమ్మలు వేస్తే ఏ ప్రయోజనం? పెళ్లి చేసి పంపించేయండి అని ఇంట్లోవాళ్లనూ మాటలతో బాధపెట్టేవారు. కానీ, నేనవి పట్టించుకోలేదు. కుటుంబ సభ్యులూ అండగా నిలిచారు.

**ఒంటి చేత్తోనే అద్భుతాలు..**

సుద్దముక్కతో మార్కింగ్ కూడా లేకుండానే నేను బొమ్మలేయగలను. ఇటీవలే యాదగిరిగుట్టలో అరణ్య భవనాల్లో భారీ కొండలు, బండరాళ్లపై పులి, ఏనుగు, సింహం, ఎలుగుబంటి, ఖడ్గమృగం, రామచిలుక... వంటి పశు పక్ష్యాదుల్ని చిత్రీకరించారు. వీటిని భువనగిరి జిల్లా స్టేషన్‌శాఖ చూసిన అధికారిణి మెచ్చుకున్నారు. 'వైల్డ్ లైఫ్' అనే అంశంపై మరిన్ని జంతువుల పెయింటింగ్స్ వేసే అవకాశం ఇచ్చారు. అదయ్యాక స్వర్ణగిరి ఆలయంలోని పద్మనాభస్వామి మూర్తిని లైవ్ బోర్డుపై చిత్రీకరించారు. దాన్ని గుడికే కానుకగా ఇచ్చా. ఈ పెయిటింగ్స్ ఇన్‌స్టాలో వైరల్ అయ్యాయి. ఆపై ఖైరతాబాద్ గణేష్, వేయిస్తంభాల గుడి, భద్రాద్రి రామాలయం, చార్మినార్ వంటి వాటిని చిత్రీకరించారు. భవిష్యత్తులో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అక్కడికి వెళ్లే ప్రముఖ ఆలయాల్లోని దేవతామూర్తులు, స్థానిక వన్యప్రాణుల చిత్రాలు గీసి మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలనూ, సంపదనూ కాపాడాలనే సందేశాన్ని వ్యాప్తి చేయాలనుకుంటున్నారు. ఈ కళను. విస్తరించేందుకు చిన్నారులకు శిక్షణ తరగతులు చేస్తారు. నిజానికి ఈ రంగంలో మహిళలు తక్కువ కానీ, ప్రస్తుతం నా పనికి వస్తున్న ఆదరణతో ఈ రంగంలో మరింత ముందుకి వెళ్లాలనే ఉత్సాహాన్నిస్తోంది.



# చర్మానికీ కావాలి బ్రష్ !

**చర్మం మెరవాలంటే కేర్ తీసుకోవాల్సిందే అందుకు ఖరీదైన క్రీములు, లోషన్లు, స్క్రాబ్లు వాడాల్సిందే కదా? ఓసారి డ్రై బ్రషింగ్ ప్రయత్నించమంటున్నారు నిపుణులు..**



ముఖం అందంగా ఉంటే చాలా? శరీరమంతా ఆరోగ్యంగా కనిపించాలనుకునే రోజులివి. రసాయనాలున్న ఉత్పత్తులను వాడే బదులు సహజ మెరుపు తీసుకొచ్చే ప్రయత్నమే డ్రై బ్రషింగ్. దీనికి కేటాయించేదీ మూడు నిమిషాల్లో, యూరోపియన్ రాయల్స్ నుంచి వచ్చిన ఈ ప్రక్రియలో ఏం చేయాలంటే.. బ్రష్ తీసుకుని పాదాల నుంచి మెడ వరకు వృత్తాకారంలో రుద్దుకుంటూ రావడమే ఇందుకు ప్రత్యేకమైన బ్రష్లు మార్కెట్లో దొరుకుతాయి. వాటినే ఉపయోగించాలి. మరీ ఒత్తిడి పెట్టకూడదు. మృదువుగా రుద్దుకుంటూ రావాలి. ఈ డ్రై బ్రషింగ్ పూర్తయ్యాక స్నానం చేసి, శరీరానికి పోషకాలున్న నూనెల్ని కానీ, మాయిశ్చరైజర్ కానీ రాస్తే మేలు. ఈ విధంగా చేయడం వల్ల మృతకణాలు తొలగడమే కాదు, రక్తప్రసరణ మెరుగవుతుంది. కణితుల పునరుద్ధరణ జరిగి సహజ మెరుపు సాధ్యమవుతుంది ముఖానికీ ప్రత్యేకమైన బ్రష్లుంటాయి.. వీలుంటే వాటిని వాడండి. లేదంటే వదిలేయడమే మేలు. మరి.... ప్రయత్నించారా ఓసారి?

**చెలి చిట్కా**

వయసునుబట్టి పేస్‌ప్యాక్ ఉపయోగించడం అలవాటు చేసుకోండి. తలారా స్నానం చేయడానికి ముందుగ అయిల్‌బాగా మసాజ్ చేసుకోవాలి. లేదా నిమ్మరసం పెరుగు శనగపిండి కలిపి శరీరానికి మర్ధన చేసి స్నానం చేయండి.

# బరువు తగ్గించే మూంగ్‌దాల్ చీలా !

**అధిక బరువును తగ్గించుకోవడం కోసం అమ్మాయిలు పడేపాట్లు అన్నీ ఇన్నీ కావు కదా!** అయితే, ఈసారి మీ బ్రేక్‌ఫాస్ట్‌లో ఈ మూంగ్‌దాల్ చీలానూ చేర్చుకుని చూడండి. బరువు ఇట్టే తగ్గుతారు. ఇదేంటో కొత్తరకం వంటకం అనుకుంటున్నారా? అదేనండీ సింపుల్‌గా



చెప్పాలంటే పెసరట్టు. అందు కోసం పెసర పప్పును నానబెట్టి అందులో మిరపకాయ, జీలకర్ర, రుచికి తగినంత ఉప్పు, పసుపు, కొత్తిమీర, అన్నింటినీ వేసి మిక్సీ పట్టండి. దాన్లో కొంచెం నీళ్లను కలిపి అట్టులా వేసు కుంటే సరి ఇందులోని ప్రొటీన్ మెటబాలిజాన్ని మెరుగుపరచడమే కాకుండా ఆకలినీ అదుపులో ఉంచు తుంది. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ కావడం వల్ల బ్లడ్ షుగర్ స్థాయులూ అదుపులో ఉంటాయి. పెసర్లలోని ఫైబర్ పొట్టనిండిన భావనను కలిగించి ఎక్కువ ఆహారం తీసు కోకుండానూ సాయపడు తుంది. తద్వారా బరువు వేగంగా తగ్గుతాం! మరి మీకూ కావాలా? ఈ మూంగ్‌దాల్ చీలా!

# పిల్లలు మిమ్మల్ని సీక్రెట్‌గా గమనిస్తారు జాగ్రత్త..

**చెవులలో విన్న దానికంటే కళ్లతో చూసిందే ఎక్కువగా నమ్ముతారు పిల్లలు. ఏ విషయాన్నైనా త్వరగా గ్రహించగలుగుతారు కూడా! ఇక వాళ్లు నేర్చుకునే ప్రతి విషయానికీ ఆద్యులు తల్లిదండ్రులే. అది ప్రవర్తనైనా.. పేరెంట్స్ ఎలా చేస్తే అలా సైలెంట్‌గా ఫాలో అయిపోతుంటారు. అందుకే చిన్నారుల్ని 'సీక్రెట్ అబ్జర్వర్స్' అంటారు. ఇలా పిల్లలు నేర్చుకున్న విషయాలు వాళ్ల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయి. కాబట్టే తల్లిదండ్రులు తమ అలవాట్లు, ప్రవర్తన, నడవడిక.. వంటివన్నీ చక్కగా ఉండేలా జాగ్రత్తపడాలంటున్నారు నిపుణులు. మరి, ఇంతకీ పిల్లలు తమ తల్లిదండ్రుల వద్ద నుంచి సిక్రెట్‌గా గ్రహించే ఆ విషయాలేంటి? అవి వారి భవిష్యత్తుకు ఎలా ఉపయోగపడతాయి తెలుసుకుందాం..**

**ఒత్తిడి మంత్రం...**



ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఒత్తిడితో జీవించాల్సిన రోజులొచ్చాయి. అలాగని ఈ ఒత్తిడికి కారణమైన అంశాల్నే తలచుకుంటూ కూర్చుంటే మాసిక ప్రశాంతత కోల్పోవడం తప్ప మరే ప్రయోజనం ఉండదు. అందుకే ఒత్తిడిని జయించే మార్గాల్ని అన్వేషిస్తున్నారు చాలామంది. వీరు పాటించే రొటీన్‌ని పిల్లలు గమనిస్తుంటారు. దాంతో మానసిక సమస్యల్ని ఎలా అధిగమించాలో వాళ్లకు అర్థమవుతుంది. తద్వారా పెద్దయ్యాక వాళ్లలో సమస్యల్ని సొంతంగా పరిష్కరించుకునే నేర్పు అలవడుతుంది.

**బ్యాలన్స్ చేస్తున్నారా?** ఇటు ఇంటిని, అటు కెరీర్‌ని బ్యాలన్స్ చేసుకోలేక సతమతమవుతుంటారు చాలామంది మహిళలు. ఈ ఒత్తిడిలో కుటుంబ సభ్యులు, పిల్లలకూ తగిన సమయం కేటాయించలేకపోతారు. దీని వల్ల మీరు పిల్లల్ని, మిమ్మల్ని మిస్సయిన భావన కలుగుతుంది. ఇది వారి చిన్న మనసులపై ప్రతికూలప్రభావం చూపుతుంది. పిల్లలకు సెలవులొచ్చినప్పుడు వెకేషన్‌కి ప్లాన్ చేసుకోవడం. పిల్లలు రిలాక్స్ అవడంతో పాటు అటు పిల్లలూ సంతోషపడతారని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు తమ వాళ్లకోసం తగిన సమయం కేటాయించడం ఎంత ముఖ్యమో కూడా పిల్లలు తెలుసుకోగలుగుతారు.

**మీ కోసం.. కాసేపు !**



ఇంట్లో అన్ని పనుల్నీ చక్కగా పూర్తిచేస్తాం.. ఆఫీస్‌లోనూ 'గుడ్ జాబ్' అంటూ మన్ననలందుకుంటాం. కానీ మన కోసం కాస్త సమయం కేటాయించుకోలేకపోతాం. దీనివల్ల ఒకానొక సమయంలో జీవితంపై అసహనం ఏర్పడుతుంది. ఇలా మీ హడావిడిని దగ్గర్నుంచి గమనించిన పిల్లల మనసు పైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. అందుకే తల్లిదండ్రులు ఎంత బిజీగా ఉన్నా తమ కోసం ప్రత్యేకంగా కాస్త సమయం కేటాయించుకోవాలంటున్నారు నిపుణులు.

**మాటల్లో గౌరవం ..** ఇంట్లో దంపతులిద్దరూ మెలిగే విధానం కూడా పిల్లలపై ప్రభావం చూపుతుంది. ఒకవేళ ఇద్దరూ కోపంగా మాట్లాడుకోవడం, తరచూ గొడవలు పడడం.. వంటివి చేస్తే వాళ్లూ మానసికంగా ఒత్తిడికి గురవుతారు. అదే ప్రేమగా మాట్లాడుకోవడం, గౌరవం ఇచ్చిపుచ్చుకోవడం, ఒకరు చెప్పేది మరొకరు శ్రద్ధగా వినడం, సమస్యల్ని సామరస్యంగా పరిష్కరించుకోవడం వంటివన్నీ దంపతులు మరింత ప్రేమగా దగ్గరయ్యేలా చేస్తాయంటున్నారు నిపుణులు. ఇలా వాళ్లు హ్యాపీగా ఉంటే పిల్లలూ సంతోషంగా ఉండగలుగుతారు. తల్లిదండ్రుల్ని చూసి గౌరవ మర్యాదలు, ఎవరితో ఎలా మట్లాడాలి వంటి విషయాలు నేర్చుకోగలుగుతారు. ఇవి వారి భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతాయి. అలాగే తమ జీవితంలోకొచ్చే భాగస్వామికీ ఎంత విలువివ్వాలో కూడా వారికి అవగతమవుతుంది, ఇదే వారి అనుబంధాన్నీ దృఢం చేస్తుంది.

**కలుపుగోలుగా !** ఈ రోజుల్లో కెరీర్‌లో రాణించాలన్నా, వ్యక్తిగతంగా తమను తాము నిరూపించుకోవాలన్నా అందరితో కలుపుగోలుగా ఉండడం అవసరం. ఇదే వాళ్ల స్నేహ పరిధిని పెంచుతుంది. అయితే ఈ విషయాన్నీ పిల్లలు తమ తల్లిదండ్రుల నుంచే నేర్చుకోగలరంటున్నారు నిపుణులు. అందుకే పేరెంట్స్ తమ స్నేహితులు, బంధువులతో కలుపుగోలుగా మెలగడం ముఖ్యమంటున్నారు. ఈ క్రమంలో ప్రత్యేక సందర్భాల్లో ఒకరి ఇంటికి మరొకరు లంచ్/డిన్నర్‌కి వెళ్లడం, అప్పుడప్పుడూ గెట్ టు-గెదర్ ఏర్పాటు చేసుకోవడం, అవసరాల్లో ఒకరినొకరు ఆదుకోవడం.. వంటివన్నీ పిల్లలపై సానుకూల ప్రభావం చూపుతాయి. ఇవే వారి సామాజిక పరిధిని విస్తరించడంతో పాటు అనుబంధాల విలువనూ తెలిసేలా చేస్తాయి.

# పోషకాల అవిసెలు..

**చాక్లెట్లు నుంచి ఓట్‌మీల్ వరకు అన్ని రకాల ఆహారపదార్థాల్లో అవిసెలు కనిపిస్తున్నాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లూ, లిగ్నన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉండే వీటిని, మహిళలు రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల, హృదయ సంబంధిత, రుతుక్రమ, క్యాన్సర్‌లకు సంబంధించిన వ్యాధులనుతగ్గిస్తాయని టొరంటో విశ్వవిద్యాలయం చేసిన అధ్యయనాల్లో వెల్లడైంది.**




- అవిసెలు మహిళల్లో వచ్చే రొమ్ముక్యాన్సర్, పెద్దపేగు క్యాన్సర్లు రాకుండా నివారిస్తాయని కెనడా న్యూట్రిషన్ కౌన్సిల్ పేర్కొంది. వీటిల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు క్యాన్సర్ కణతుల్ని పెరగకుండా నియంత్రిస్తాయి. యుక్తవయసు వారిలో క్యాన్సర్ వచ్చిన వారుంటే రోజూ ఆహారంలో అవిసెలను తీసుకోవడంవల్ల వీటిలో ఉండే లిగ్నన్లు క్యాన్సర్ కణాలతో పోరాడి, వృద్ధి చెందకుండా కాపాడతాయి.
- రుతుక్రమం ఆగిన మహిళలల్లోనే హృద్రోగాలు వచ్చే అవకాశాలు ఎక్కువున్నాయని తెలిసింది. ఇందుకోసం కొంతమంది మహిళలకు సంవత్సర కాలంపాటు రోజూ నాలుగు చెంచాల అవిసెగింజలు ఇచ్చారు. వీటిలో ఉండే లిగ్నన్లు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించడమే కాకుండి, రక్తనాళాల్లో కొవ్వు పేరుకోకుండా కాపాడాయి. అంతేకాదు రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయని తేలింది. టైప్-2 డయాబెటిస్ మెరుగుపడింది.
- ప్రసవానంతరం లేదా నెలసరి ఆగిన మహిళల్లో అరికాళ్లూ, చేతులూ మంట పెడుతుంటాయి. పరిశోధనలో భాగంగా కొంతమంది మహిళలకు రోజూ రెండు చెంచాల అవిసెలు, తృణధాన్యాలను పెరుగు, సలాడ్లు, జ్యూస్‌ల్లో కలిపి ఇచ్చారట. వారం రోజుల్లోనే 57 శాతానికి అరికాళ్ల మంటలు తగ్గినట్లు వారు గమనించారు.

# ఆఫీసులో మీ కోసం

స్వీయ ప్రేమ, సెల్ఫ్ కేర్.. పేరేదైతేనేం.. మహిళల మానసిక ఆర్యోగ్యానికి ఇది తప్పని సరి అంటున్నారు నిపుణు లు. దీన్ని అనుసరించి. 'మీ టైమ్'పై దృష్టి పెడుతున్న వారూ పెరుగుతున్నారు. అయితే ఇది ఇంటికే పరిమితమా? ఆఫీసులోనూ పాటించండి.

- ఓవైపు ఒత్తిడి పెరిగిపోతుంది. ఏది ముందు చేయాలన్నది త్వరగా తోచదు. తెల్చుకునేలోగా సమయం వృథా. ఇలాంటప్పుడు పనిని పక్కనపెట్టి 12 నిమిషాల సర్దేయండి. కళ్లముందు గజిబిజి తగ్గితే మనసూ నెమ్మదిస్తుంది. ఆలోచనలూ వస్తాయి.
- చాలామంది డెస్క్ దగ్గరే తినడానికి ఇష్టపడతారు. సమయం కలిసివస్తుంది. నలుగురిలో తినడం ఇబ్బంది అని కారణాలు చెబుతారు. ఒంటరిగానైనా తినండి పర్లేదు. కానీ డెస్క్. వదలండి ఈ ఒత్తిడి వాతావరణం నుంచి కాస్త పక్కకు వెళితేనే మనసుకు విశ్రాంతి. ఒక్కోసారి తినడానికీ సమయం ఉండదు కదా! అందుకే డెస్క్‌లో నట్స్, డ్రైఫ్రూట్స్‌కి చోటివ్వండి. అవసరమైనప్పుడు ఆకలినీ తీరుస్తాయి. డీహైడ్రేషన్ కూడా కొన్నిసార్లు ఇందుకు కారణమే. కాబట్టి, నీళ్లు, ఇన్‌ఫ్యూజ్‌డ్ వాటర్ వంటివి గుర్తుంచుకుని తాగండి.



- గంటలకొద్దీ కూర్చొని చేస్తే శరీరానికే కాదు, మనసుకీ అనారోగ్యమే. ఫోన్‌కాల్స్, చిన్న మీటింగ్స్ ఉంటే పక్కకి వెళ్లండి. మనసుకు విశ్రాంతి దొరకడమే కాదు, సృజనాత్మక ఆలోచనలూ వస్తాయి. రెండు గంటలకోసారి లేచి, అలా అలా నాలుగు అడుగులు వేయడం, కొద్దిపాటి స్ట్రెచింగ్ వంటివి ఒత్తిడిని దూరం చేసి, పనితీరును మెరుగు పరుస్తాయి. అదేపనిగా స్క్రీన్‌నీ చూడొద్దు. అడపాదడపా కళ్ల వ్యాయామాలు చేయాలి.
- ఆఫీసన్నాక కలిసి పని చేయక తప్పదు. చిన్న చిన్న సాయాలూ చేయాలి. కానీ కొందరు అదేపనిగా కదిలిస్తుంటారు. లేదా ఏదీ సొంతంగా చేయకుండా మన సాయం కోరుతుంటారు. పోన్లే అని చేస్తే మన పని వెనకపడుతుంది.
- ఎవరైనా కదిలిస్తారనిపిస్తే హెడ్‌సెట్ పెట్టేసుకోండి. ఎవరి పిలుపూ వినిపించదు. లేదా మొహమాటానికి పోకుండా కాస్త ముఖ్యమైన పనిలో ఉన్నా. ఇది పూర్తవగానే మాట్లాడుకుందాం అని చెప్పేయండి. వాళ్లనీ నొప్పించరు. ఈ పనికీ అడ్డుకాదు. అనవసర కంగారు అసలే ఉండదు.
- చివరగా మీకంటూ సమయం ఇచ్చుకోండి. ప్రతి గంట రెండు గంటలకో అయిదు నిమిషాల బ్రేక్. ధ్యానమే చేస్తారో.. నచ్చిందే చదువుతారో.. నింపాదిగా కాఫీనే తాగుతారో కేటాయించుకోవడం మాత్రం తప్పనిసరి. ఇది రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తుంది.

**ఆధ్యాత్మికం**

# మనసాదేవి



మనసాదేవి హిందూ ధర్మంలో ఒక ప్రత్యేక స్థానం కలిగిన దేవత. ఆమెను ప్రధానంగా బంగాళాఖాత తీర ప్రాంతాలలో, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, అసోం, ఒడిశా మరియు బంగ్లాదేశ్ ప్రాంతాలలో విశేషంగా పూజిస్తారు. ఆమెను సాధారణంగా "సర్ప దేవత"గా భావిస్తారు. సర్ప భయాన్ని నివారించేందుకు, విష జంతువుల నుండి రక్షణ కోసం, మరియు శాంతి, సంపద కోసం భక్తులు ఆమెను భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు. మనసాదేవి పుట్టుకకు సంబంధించి పౌరాణిక కథనాలు వివిధ రూపాల్లో లభిస్తాయి. కొన్ని పురాణాలలో ఆమె మహర్షి కశ్యపుని కుమార్తెగా చూపబడింది. మరికొన్ని శైవ సంప్రదాయాలలో ఆమె శివుని మనస్సులోంచి ఉద్భవించిన శక్తిరూపిణిగా పేర్కొనబడింది. ఆమె భర్త జ్రుతు కాగా, కుమారుడు అస్టికుడు. అస్టికుడు జనమేజయుడు నిర్వహించిన సర్పయాగాన్ని ఆపిన ప్రాచీన ఘట్టంలో కీలక పాత్రధారి. మనసాదేవిని కొలిచే ప్రధాన ఉత్సవం నాగపంచమి సందర్భంగా జరుగుతుంది. ఆ రోజున భక్తులు పాలు, పట్టు వస్త్రాలు, పుష్పాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో చెట్ల కింద లేదా తాత్కలిక మండపాలలో ఆమెను భక్తులు విశ్వాసపూర్వకంగా పూజిస్తుంటారు.

**ప్రసిద్ధ ఆలయాలు:** హరియాణాలోని మనసాదేవి ఆలయం (పంచకుల) అత్యంత ప్రాచుర్యం పొందిన తీర్థక్షేత్రంగా ఉంది. అలాగే పశ్చిమ బెంగాల్‌లోని బెహులా బిషహారా ఆలయం, తారాపీఠం వద్ద ఉన్న మనసా పీఠం ప్రాచీన విశ్వాసాలకు కేంద్రంగా నిలుస్తున్నాయి. అసోంలోని గ్రామీణ దేవాలయాలూ ప్రత్యేక భక్తిపూర్వకంగా గుర్తించబడుతున్నాయి. మనసాదేవి ఆరాధన భక్తికి, భయ నివారణకు, శాంతికి ప్రతీకగా విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. ఆమెపై నమ్మకంతో ప్రార్థించేవారికి రక్షణ కలిగిస్తారని విశ్వసించబడుతుంది.

**సి. హెచ్.ప్రతాప్**

# ఆటలు బాలలకు బలం !



**మీ పిల్లలను ఒడిలో చేర్పిస్తున్నారా?** అయితే చదువులతో పాటు ఆరుబయట ఎక్కువగా ఆడుకునేలా.. అలాగే వేర్వేరు ఆటాడేలా ప్రోత్సహించండి. చిన్నప్పుడే ఇలా ఆడుకునే పిల్లలకు పై తరగతులకు చేరుకునే సరికి మరిన్ని చలన నైపుణ్యాలు అబ్బుతున్నట్టు ఫిన్‌లాండ్ అధ్యయనం పేర్కొంటోంది. రోజుకు కనీసం అరగంట సేపు స్వతంత్రంగా ఆడినా నైపుణ్యాలు మెరుగవుతుండటం విశేషం. రెండు, అంతకన్నా ఎక్కువ ఆటలాడిన పిల్లల్లో మరింత మెరుగైన ఫలితలూ కనిపిస్తున్నట్టూ తేలింది. సుమారు 600 మంది పిల్లలను పరిశీలించి ఈ విషయాలను గుర్తించారు. ఒకటి కన్నా ఎక్కువ ఆటలాడిన పిల్లలు బాగా నడుస్తుట్టు, పరుగెడుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. చేయి చూపు మధ్య సమన్వయం, చేతులతో వస్తువులను పట్టుకోవటం, విసిరేయటం కూడా బాగా అబ్బుతున్నట్టు బయటపడింది. తరచూ ఆరుబయట ఆడుకునే పిల్లల్లో ప్రాథమిక చలన నైపుణ్యాలు మెరుగ్గా ఉండటంతో పాటు పక్కలకు గెంతే పరీక్షలోనూ మంచి సామర్థ్యం కనబరుస్తుండటం గమనార్హం. కూర్చోవటం, నిల్చోవటం, నడవటం, పరుగెత్తటం, గెంతటం వంటి వాటిని ప్రాథమిక చలన నైపుణ్యాలుగా పరిగణిస్తారు. చురుగ్గా కదలటానికి, లక్ష్యాలను సునాయాసంగా పూర్తి చేయటానికివి తోడ్పడతాయి. విషయ గ్రహణ సామర్థ్యం, మాట జ్ఞానేంద్రియాల అభివృద్ధికీ దోహదం చేస్తాయి.

## ఉమెన్స్ ప్రో గోల్ఫ్‌లో ఆధిక్యంలో అమన్‌దీప్



**న్యూఢిల్లీ:** ఉమెన్స్ ప్రో గోల్ఫ్ టూర్‌లో తనకు వరుస విజయాలను అందించిన ఫామ్‌లోకి నెమ్మదిగా తిరిగి వస్తున్న అమన్‌దీప్ డ్రాల్ మొదటి రౌండ్‌ల రెండు షాట్‌ల ఆధిక్యాన్ని సాధించింది. క్లోవర్ గ్రీన్స్‌లో జరిగిన హీరో డబ్ల్యూపిజిటి తొమ్మిదవ లెగ్‌లో 16వ మరియు 17వ హోల్స్‌లో అమన్‌దీప్ రెండు చివరి బోగీలను పడగొట్టింది. అయినప్పటికీ ఆమె అనుభవజ్ఞులైన నేహా త్రిపాఠి, సెహెర్ అత్వాల్ కంటే మంచి ఆధిక్యాన్ని కలిగి ఉంది. వారు ఒక్కొక్కరు 71కి 1-అండర్ కార్డ్ చేశారు. మరో ఐదుగురు క్రీడాకారులు విధాత్రి ఉర్స్, అనఘా వెంకటేష్, జాస్మిన్ శేఖర్, స్నేహా సింగ్ మరియు జహాన్వీ వాలియా తలా 72 స్కోరుతో టైడ్ -4వ స్థానంలో నిలిచారు. ఈ సీజన్‌లో ఎనిమిది ప్రారంభాల్లో ఒక విజయం సాధించిన అమన్‌దీప్ 2వదానిలో ఒక బర్డీతో ఏడు రంధ్రాల తర్వాత సమానంగా రాగా, ఆ తర్వాత ఆరోదానిలో బోగీ ద్వారా నిష్క్రమించింది. అయితే ఆ తర్వాత ఆమె ఎనిమిదో నుండి 12వ వరకు నాలుగు బర్డీలతో గొప్ప పరుగును సాధించి వాటిలో ఎనితేదీన ఒక బర్డీని జోడించింది. ఆ సమయంలో ఆమె 5-అండర్‌లో ఉంది. రెండు బోగీలు ఆమె 3-అండర్‌కు జారవిడిచినా ఆధిక్యాన్ని కొనసాగించింది. తొమ్మిది నుండి 12వ రౌండ్ వరకు నేహా నాలుగు బర్డీలతో పాటు, ఒక బర్డీ నాలుగు బోగీలను బాగా ఆడింది. సెహెర్ అత్వాల్ మూడు బోగీలకు వ్యతిరేకంగా నాలుగు బర్డీలు చేసింది. ఆ మూడు బోగీలు 9వ మరియు 12వ హోల్స్ మధ్య వచ్చాయి. నాలుగుసార్లు రన్నరప్‌గా నిలిచిన అమెచ్యూర్ సాన్వి సోము మూడు ఈగల్స్‌లో ఒకటితో సహా 73 రౌండ్లతో టాప్ అమెచ్యూర్‌గా నిలిచింది. ఆమెకు ఒక ఈగిల్, ఒక బర్డీ, రెండు బోగీలు, డబుల్ బోగీ ఉన్నాయి. మరో ఇద్దరు క్రీడాకారిణులు, కరిష్మా గోవింద్, అమెచ్యూర్ ఆయుషి దత్తా కూడా అదే రంధ్రంలో ఈగల్స్ నమోదు చేశారు.

కృతి చౌహాన్ మరియు లావణ్య జాడోన్ 73 పరుగులు సాధించడంతో సాన్వి తొమ్మిదో స్థానంలో నిలిచింది. రిధిమా దిలావరి, గౌరీ కర్హాడే, దుర్గా నిట్టూర్ మరియు అన్వీ దహియా సహా నలుగురు క్రీడాకారిణులు 74 పరుగులు సాధించి 12వ స్థానంలో నిలిచారు.

## జపాన్ ఓపెన్‌లో చిరాగ్, లక్ష్య జోడీ ఔట్

**న్యూఢిల్లీ:** జపాన్ ఓపెన్-2025లో సాత్విక్, లక్ష్య జోడీ రెండో రౌండ్‌లోనే నిష్క్రమించింది. గురువారం టోక్యోలో జరిగిన జపాన్ ఓపెన్‌లో అగ్రశ్రేణి భారత షట్లర్లు రెండో రౌండ్‌లో ఎదురుదెబ్బలు ఎదుర్కొన్నారు,లక్ష్యసేన్, సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి జంట మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. పురు షుల డబుల్స్ ద్వయం సాత్విక్ మరియు చిరాగ్ ఐదవ సీడ్ చైనా ద్వయం చేతిలో ఓటమిపాలయ్యారు. లక్ష్య సేన్ స్వదేశీ ఫేవరెట్ కోడై నరోకా చేతిలో వరుస గేమ్‌లలో (19-21, 11-21) ఓడిపోయారు. మాజీ ప్రపంచ నంబర్ 1 భారత ద్వయం సాత్విక్ చిరాగ్ 44 నిమిషాల్లో చైనా ద్వయం లియాంగ్ కెంగ్ వీ మరియు వాంగ్ చాంగ్ ద్వయంపై వరుస గేమ్‌లలో (22-24, 14-21) పరాజయం చెందారు.

## బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్: 19 మంది సభ్యుల భారత్ జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** ఇండోనేషియాలోని సోలోలో ఈ నెల 18 నడుండి ప్రారంభం కానున్న 2025 బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌కు యువ క్రీడాకారిణి తన్వి శర్మ 19 మంది సభ్యుల భారత బృందానికి నాయకత్వం వహించనుంది. ఈ మేరకు భారత్ జట్టును భారత్ బాడ్మింటన్ అసోసియేషన్ ఖరారు చేసింది. గత నెలలో జరిగిన యుఎస్ ఓపెన్ సూపర్ 300 ఫైనల్‌కు అద్భుతమైన పరుగుతో ఖ్యాతిని సంపాదించిన తన్వి శర్మ, 2025 బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశానికి అతిపెద్ద పతక ఆశాకిరణ మవుతుంది. 16 ఏళ్ల శర్మ బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నంబర్ 1 స్థానంలో ఉంది. ఈ టోర్నమెంట్ ఖండాంతర ఛాంపియన్‌షిప్‌లు రెండు విభాగాలలో జరుగుతాయి. టీమ్ ఈవెంట్ ఈనెల 18నుండి 22 వరకు, వ్యక్తిగత



పోటీ ఈ నెల 23 నుండి 27 వరకు జరగనుంది. కాగా 1997లో తొలిసారి జరిగిన బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్ నుండి ఇప్పటివరకు మొత్తం తొమ్మిది పతకాలను గెలుచుకుంది. 2012లో పివి సింధు, 2018లో లక్ష్య సేన్ చరిత్రలో ఆసియా జూనియర్ ఛాంపియన్లుగా నిలిచిన ఏకైక ఇద్దరు షట్లర్లుగా ఉన్నారు. భారత్ తరపున పతకాలు సాధించిన ఇతర మహిళల జట్టు 2002లో కాంస్య పతకాన్ని మాత్రమే కాకుండా ఖండాంతర టోర్నమెంట్‌లో దేశానికి తొలి పతకాన్ని కూడా అందించింది, మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ప్రణవ్ చోప్రా-ప్రజక్తా సావంత్ (2009లో కాంస్య), సమీర్ వర్మ (2011లో రజతం), సింధు (2011లో కాంస్య), భారత మిశ్రమ జట్టు (2011లో కాంస్య), సమీర్ వర్మ (2012లో కాంస్య), మరియు లక్ష్య సేన్ (2016లో కాంస్య). సేన్ మరియు సింధు ఒక్కొక్కరు స్వర్ణం మరియు కాంస్య పతకాలతో బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్‌లలో భారతదేశం యొక్క అత్యంత విజయవంతమైన క్రీడాకారిణులుగా కొనసాగుతున్నారు.



## భారత్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ అర్హత

### ఉజ్బెకిస్థాన్‌పై 3-2 తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** భారత బాలుర అండర్ 17 వాలీబాల్ జట్టు ప్రపంచ ఛాంపియన్‌షిప్ అర్హత సాధించింది. థాయ్‌లాండ్‌లోని రాట్చబురిలో జరిగిన ఆసియా వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో సెమీఫైనల్‌కు చేరుకోవడం ద్వారా భారత బాలుర వాలీబాల్ జట్టు తొలిసారిగా ప్రపంచ అండర్ 17, ఛాంపియన్‌షిప్‌కు తన స్థానాన్ని బుక్ చేసుకుంది. వర్గీకరణ రౌండ్ ఓపెనర్‌లో రజత పతక విజేత ఉజ్బెకిస్తాన్‌పై 3-2 తేడాతో (25-21, 25-16, 19-25, 1825, 15 -13) ఉత్కంఠభరితమైన విజయంతో ఆ జట్టు టోర్నమెంట్‌లో తన అజేయ పరంపరను కొనసాగించింది. మొదటి రెండు సెట్లను గెలిచిన తర్వాత, భారత జట్టు నెమ్మదించడంతో ఉజ్బెకిస్తాన్ జట్టు అ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే ప్రయత్న చేసింది. వారు అద్భుతమైన రీతిలో తిరిగి పోరాడి స్కోరును సమం చేసి వత్తిడి తెచ్చింది. అయితే, భారత జట్టు తిరిగి నిర్ణయాత్మక సెట్‌ను గెలుచుకోవడం ద్వారా నిర్ణయాత్మక విజయాన్ని సాధించి ఉజ్బెకిస్తాన్‌ను సెమీఫైనల్‌కు దూరం చేసింది. దీంతో భారత్ ఇప్పుడు తన గ్రూప్‌లో 6 పాయింట్లతో రెండవ స్థానంలో ఉంది, జపాన్ తర్వాత. గ్రూప్ విజేతను నిర్ణయించడానికి సెమీఫైనల్ మ్యాచ్ కోసం రెండు జట్లు తలపడతాయి.

అంతకుముందు, భారత జట్టు థాయిలాండ్, చైనా మరియు ఆస్ట్రేలియాపై వరుసగా మూడు వరుస సెట్ల విజయాలను నమోదు చేసి పూల్ తిలో అగ్రస్థానంలో నిలిచింది మరియు టోర్నమెంట్‌లో టాప్8లో తన స్థానాన్ని నిర్ధారించడానికి సహాయపడింది.

## టీమిండియా హెడ్ కోచ్‌కు టెండర్

### గంభీర్ వైఫల్యాల టెస్ట్ రిపోర్ట్.. ప్రశ్నార్ధకంగా టీమిండియా ప్రదర్శన




**న్యూఢిల్లీ:** శుభ్మన్ గిల్ నేతృత్వంలోని యువ జట్టు చారిత్రాత్మక మైదానం లార్డ్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్ను సమర్థవంతంగా ఎదుర్కొంది. కానీ ఓటమిపాలైంది. ఈ ఓటమి తర్వాత, భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నాయకత్వంలోని టెస్ట్ క్రికెట్ జట్టు ప్రదర్శన ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో మూడో టెస్ట్‌లో ఓటమితో, ఇంగ్లాండ్ 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. సిరీస్‌ను కోల్పోయే ప్రమాదం భారత జట్టుపై పొంచి ఉంది. గౌతమ్ గంభీర్ నాయకత్వంలో పరిమిత ఓవర్ల ఫార్మాట్లో భారత్ కొన్ని కీలక విజయాలు సాధించినప్పటికీ, టెస్ట్ ఫార్మాట్లో నిరంతర వైఫల్యాలు అతని కోచింగ్ పదవీకాలంపై ప్రశ్నార్థకంగా మారాయి. ఇంగ్లాండ్‌తో ఈ సిరీస్‌ను భారత్ ఓడిపోతే, బిసిసిఐ గంభీర్ భవిష్యత్తును పునరాలోచించే అవకాశం ఉందనే చర్చ క్రికెట్ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు, గంభీర్ సారథ్యంలో భారత్ మొత్తం 13 టెస్టులు ఆడింది. వాటిలో ఎనిమిది ఓడిపోయింది, నాలుగు మాత్రమే గెలిచింది, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. గంభీర్ హెడ్ కోచ్ గా పగ్గాలు చేపట్టాకా టీమిండియా స్వదేశంలో న్యూజిలాడ్‌తో 0-3 తేడాతో ఓడిపోయింది. ఇది 12 సంవత్సరాల తర్వాత తొలి స్వదేశీ టెస్ట్ సిరీస్ ఓటమి. దీని తర్వాత, ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా భారత్ 1-3 తేడాతో ఓడిపోయింది. ఇంగ్లాండ్‌తో జరిగిన ప్రస్తుత సిరీస్‌లో టీమిండియా లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్టును కోల్పోయింది, తరువాత ఎడ్జ్‌బాస్టన్‌లో తిరిగి పుంజుకుని సిరీస్‌ను 1-1తో సమం చేసింది. కానీ మళ్ళీ మూడవ మ్యాచ్‌లో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. టీమిండియా ఈ ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌ను కాపాడుకోవడానికి అగ్ని పరీక్షగా మారింది. భారత్ ఇప్పుడు మాంచెస్టర్లోని ఓల్డ్ ట్రాఫోర్డ్లో నాల్గవ టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ జూలై 23న ప్రారంభమవుతుంది. దీని తర్వాత, సిరీస్‌లోని చివరి, ఐదవ మ్యాచ్ లండన్‌లోని ది ఓవల్ మైదానంలో జరుగుతుంది. భారత్ సిరీస్ గెలవాలంటే, ఈ రెండు మ్యాచ్‌లను గెలవాల్సి ఉంటుంది. ఇక సిరీస్‌ను డ్రా చేసుకోవాలంటే, భారత్ ఒక మ్యాచ్‌ను డ్రా చేసుకోవడంతో పాటు మరొక మ్యాచ్‌ను గెలవాల్సి ఉంటుంది. వీటి అధారంగా టీమిండియా హెడ్ కోచ్ పదవి అధారపడి ఉంటుందని క్రికెట్ బోర్డు వర్గాలు చెబుతున్నాయి.

## డాలర్ x రూపాయి 86.07

### 15 పైసలు క్షీణించిన భారత్ కరెన్సీ




**ముంబై, జూలై 17:** డాలరుతో రూపాయి మారకం విలువలు ఏకంగా 15 పైసలు క్షీణించాయి. గురువారం నాటి కరెన్సీ ట్రేడింగ్‌లో చివరి నిమిషంలో డాలరుకు రూపాయి 86.07 రూపాయలుగా చెలామణి అయింది. విదేశీ నిధులు ఎక్కువగా విత్‌డ్రాచేయడం, ప్రపంచస్థాయిలో ముడిచమురు ధరలు ఒక్కసారిగా అనిశ్చితి నెలకొనడంతో రూపాయి మరింతగా క్షీణిం చింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో అమ్మకాల జోరు కూడా కొంత రూపాయి క్షీణతకు తోడయింది. వీటితో పాటుగా ప్రస్తుతం కొనసాగుతూ వస్తున్న భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాపై చర్చలు కూడా రూపాయి మారకంపై ఒత్తిడిని పెంచాయని ఫోరెక్స్ ట్రేడర్లు చెపుతున్నారు. ఇంటర్‌బానయంక్ ఫారిన్ ఎక్చేంజీ వివరాల ప్రకారం చూస్తే డాలరుతో రూపాయి 85.93 వద్ద మారకం జరిగింది. ఒకదశలో అమెరికా డాలర్ 85.80 నుంచి 86.09 మధ్యలో కూడా ట్రేడ్ అయినట్లు తేలింది. చివరిగా 15 పైసలు క్షీణించి ముందురోజు ట్రేడింగ్‌తో పోలిస్తే 86.07వద్ద నిలిచింది. బుధవారం 85.92గా చెలామణి అయింది. ఆసియా కరెన్సీలు కూడా భారీగా క్షీణించాయి.అయితే ఇవేమీ రూపాయికి అంతగా మద్దతు ఇవ్వలేకపోయా యి. 86 స్థాయికి మించి కట్టడిని చేయలేకపోయాయి. ఆర్‌బిఐ త్వరలో వీఆర్‌ఆర్‌ఆర్ వేలంపైనా ఈ డాలర్ రూపాయి మారకం విలువల ప్రభావం ఉంటుందని ఫిన్‌రెక్స్ ట్రెజరీ అడ్వయిజర్స్ ఎల్ఎల్‌పీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ భన్సాలి పేర్కొన్నారు. ఇక శుక్రవారం అంటే వారాంతంలో డాలరుతో రూపాయి మారకం విలువలు 85.75నుంచి 86.25 మధ్యలో ఉండవచ్చని ఆయన అన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కోసం ఇప్పటికే భారత ప్రతినిధి బృందం అమెరికాలో మకాంవేసింది.

నాలుగురోజుల చర్చల పరంగా చూస్తే కొంతమేర ఈవారాంతానికే ముగిసి ఒప్పందం ఖరారు కావచ్చని అంచనా. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఇటీవల తాము ఇండోనేసియాతో చేసుకున్న ఒప్పందం తరహాలోనే ఉంటుందని వెల్లడించారు. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్‌ముడిచమురు 0.06శాతం క్షీణించి బ్యారెల్‌కు 68.48 డాలర్లుగా కొనసాగింది. డాలరు బలపడటంతో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు తమ ఈక్విటీ వాటాలు సుమారు 1858.15 కోట్ల విలువైనవాటిని విక్రయించినట్లు తేలింది.




## అమెరికాలో చైనా ఓఎల్‌ఇడి ఐఫోన్ల బ్యాన్



**చైనా, జూలై 17:** చైనాకు చెందిన బో (బిఒఇ) డిస్‌ప్లే వాడుతున్న ఐఫోన్లపై అమెరికా నిషేధం విధించనున్నట్లు జోరుగా ప్రచారం జరిగింది. ఇటీవల అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ ప్రాథమిక రూలింగ్‌తో ఈ ప్రచారానికి మరింత బలం పుంజుకొంది. దీంతో చివరికి ఐఫోన్ తయారీదారు ఆపిల్ స్వయంగా ఈ అంశంపై క్లారిటీ ఇవ్వాల్సి వచ్చింది. చైనాకు చెందిన డిస్‌ప్లే తయారీ సంస్థ బో (బిఒఇ) 2021 నుంచి ఐఫోన్‌కు ఓఎల్ఈడీ ప్యానెల్స్‌ను సరఫరా చేస్తోంది. ఈ సంస్థ డిస్‌ప్లే తయారీలో తమ వాణిజ్య రహస్యాలను వినియోగిస్తోందని దక్షి ణ కొరియా దిగ్గజం శామ్‌సంగ్ ఆరోపించింది. ఈ విషయాన్ని అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ (ఐటీసీ) ముందు ఉంచింది. ఈసందర్భంగా ఐటీసీ, శామ్‌సంగ్ వాదనకు మద్దతు ఇచ్చిం ది. ఆరోపణలు ఎదుర్కొంటున్న టెక్నాలజీని వాడకుండా బో సంస్థపై ఆదేశాలు జారీ చేసింది. శామ్‌సంగ్ రహస్య టెక్నాలజీని అక్రమంగా వినియోగించి తయారుచేసిన ఓఎల్ఈడీ స్క్రీన్‌లను బో, దాని అనుబంధ సంస్థలు వాణిజ్య నిబంధన లకు విరుద్ధంగా అమెరికాలో విక్రయించాలని చూశాయని పేర్కొంది.

ఈ నేపథ్యంలో ఈ ప్యానెల్స్‌ను అమెరికాకు షిప్పింగ్ చేయకుండా నిషేధం విధించింది. దీంతోపాటు.. ఇప్పటికే ఉండిపోయిన స్టాక్‌ను కూడా విక్రయించ కూడదని తేల్చి చెప్పింది. ఆపిల్‌కు ఎల్‌జీ, శామ్‌సంగ్‌తో పాటు బో కూడా ప్యానెల్స్‌ను సరఫరా చేస్తోంది. వీటిని ఐఫోన్ 15, 16లో వాడుతున్నారు. 17లో కూడా వినియోగించే అవకాశం ఉంది. దీంతో వీటిని వాడిన ఫోన్లపై నిషేధం ఉంటుందనే ప్రచారం జరిగింది. దీనిపై ఆపిల్ స్పందించింది. ఈ కేసులో ఆపిల్ భాగం కాదు. మా ఉత్పత్తులపై ఈ తీర్పు ప్రభావం ఏమీ ఉండదు.. అని 9టూ5మ్యాక్‌కు యాపిల్ కంపెనీ వెల్లడించింది.

## పతంజలి ఫుడ్స్ ఒక్కో షేరుకు 2 షేర్లు బంపర్ బోనస్

**ముంబై, జూలై 17:** పతంజలి గ్రూపునకు చెందిన పతంజలి ఫుడ్స్ బోనస్ షేర్లను ప్రకటించింది. 2:1 నిష్పత్తిలో బోనస్ షేర్లు జారీ చేయనుంది. అంటే ఒక పతంజలి ఫుడ్ షేరు ఉన్న వారికి రెండు షేర్లు ఉచితంగా లభిస్తాయన్న మాట. ఈ మేరకు జూలై 17న జరిగిన బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో తెలిపింది. బోనస్ షేర్లను ప్రకటిం చడం ఇదే తొలిసారి. రికార్డు తేదీని వెల్లడిం చాల్సి ఉంది.

బోనస్ షేర్లలో భాగంగా రూ.2 ముఖ విలువ కలిగిన 72,50,12,628 షేర్లను జారీ చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. రికార్డు తేదీ నాటికి ఎవరి దగ్గరైతే ఫుల్లీ పెయిడ్‌అప్ ఈక్విటీ షేర్లు ఉంటాయో వారికి ఈ బోనస్ షేర్లు లభిస్తాయి. రెండు నెలల్లోపు అంటే సెప్టెంబర్ 16లోపు బోనస్ షేర్ల జారీ ప్రక్రియను పూర్తి చేస్తారు. బోనస్ షేర్ల ప్రకటన నేపథ్యంలో కంపెనీ షేర్లు 1,861.40 వద్ద స్వల్ప లాభాల్లో ట్రేడవుతున్నాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.